నేడు వరంగల్‌కు డీజీపీ రాక

వివరాలు 6లో...

గ్రామాల్లో వసతుల కల్పనే ధ్యేయం

వివరాలు 7లో..

రాయితీపై టార్పాలిన్లు

వివరాలు 7లో..

ఈనాడు
వరంగల్
రూరల్
గురువారం 4 జనవరి 2018 16 పేజీలు

మిషన్-4కు రూ.7.95 కోట్లు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

నర్సంపేట, న్యూస్‌టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా నిధులు కేటాయించింది. బుధవారం 29 తటాకాలకు రూ.7.95 కోట్లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలో నాలుగో విడత మిషన్ కాకతీయలో 658 చెరువులను మరమ్మతు చేసేందుకు ఎంపిక చేశారు. వరంగల్ అర్బన్ జిల్లాలో 67 ఎంపిక చేయగా ఇప్పటి వరకు 18 చెరువులకు రూ.5.14 కోట్లు, మహబూబాబాద్ జిల్లాలో 134కు 62 తటాకాలకు రూ.38.54 కోట్లు, వరంగల్ రూరల్ జిల్లాలో 157 ఎంపిక చేయగా 56కు రూ.12.86 కోట్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 146 చెరువుల గానూ 14కు రూ.3.24 కోట్లు, జనగామ జిల్లాలో 154 ఎంపిక చేయగా 21 చెరువులకు రూ.9.25 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు నీటిపారుదల శాఖ ఎస్ఈ ప్రసాద్ తెలిపారు. నాలుగో విడత కింద 171 కసారాలకు రూ. 69.05 కోట్లు కేటాయించినట్లు వివరించారు. పనులు చేపట్టడానికి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు.

లక్ష్యం 2022

కేంద్రం గుర్తించిన 115 జిల్లాలలో వివిధ అంశాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానం


ఆరోగ్యం 115


విద్య 105


పేదరికం 49


మౌలిక వసతుల కల్పన 40



పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు.. విద్యా, వైద్యం తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉంటేనే ప్రజాజీవనం సాఫీగా సాగుతుంది. ప్రత్యేక పథకాల రూపకల్పనతోనే అభివృద్ధి సాధ్యమని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. వెనుకబడిన ప్రాంతాల్లో ప్రగతి కాంతులు వెదజల్లేలా 'న్యూ ఇండియా'కు అంకురార్పణ చేసింది. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు స్థానం కల్పించింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా ముందడుగు వేస్తే గ్రామీణంలో ప్రగతి పల్లెవించనుంది.

- ప్రగతిపై చిగురిస్తున్న ఆశలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు 'న్యూ ఇండియా'దన్ను
- ప్రత్యేకాధికారిగా సంజయ్‌కుమార్ నియామకం

న్యూస్‌టుడే, శాయంపేట

వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ప్రగతి పథంలో పయనింపజేయాలని భావించింది. ఇందులో భాగంగా 'న్యూ ఇండియా'కు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా వెనుకంజలో ఉన్న 115 జిల్లాలను ఇప్పటికే గుర్తించింది. వీటిని 2022 నాటికి

మిగతా 2లో...

వివిధ రంగాల్లో రాష్ట్రం అయిదు జిల్లాలకు ఇచ్చిన ర్యాంకులు

జిల్లా	స్థూల జాతీయోత్పత్తి (జీడీపీపీ) నిధులు (రూ.కోట్లలో)	ర్యాంకు	తలసరి ఆదాయం తలసరి ఆదాయం(రూ.)	ర్యాంకు	జిల్లా అభివృద్ధి సూచిక(డీడీఐ) అభివృద్ధి సూచిక పాయింట్లు	ర్యాంకు	జనసాంద్రత జనసాంద్రత సంఖ్య	ర్యాంకు
వరంగల్ అర్బన్	10,012	15	79,753	29	0.52	04	482	4
వరంగల్ రూరల్	7,963	24	96,076	17	0.34	26	330	10
జయశంకర్ భూపాలపల్లి	7,992	23	96,305	16	0.33	27	115	30
మహబూబాబాద్	7,594	25	84,464	25	0.30	29	269	18
జనగామ	5,756	28	88,269	21	0.43	13	259	21



అమ్మల సన్నిధిలో..

వివరాలు 11లో..

మేడారం మహాజాతరకు సమయం ఆసన్నమవుతోంది.. దీంతో అమ్మల దర్శనానికి భక్తజనం తరలొస్తున్నారు. బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో మేడారం సందడిగా మారింది.

విద్యలో రాణిస్తేనే గుర్తింపు

ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి


మాట్లాడుతున్న కడియ శ్రీహరి

పర్వతగిరి, న్యూస్‌టుడే: విద్యలో రాణించినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలకేంద్రంలోని కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల విద్యార్థినులకు బుధవారం పరిశుభ్రత కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భోజనశాల, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. పాఠశాల సమస్యలను ప్రత్యేకాధికారిణి శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన, నాణ్యమైన విద్యనందజేసేందుకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని భావించి ముఖ్యమంత్రి కేసీఆర్.. విద్యాలయాల ఏర్పాటుపై దృష్టిసారించారన్నారు. నాణ్యమైన భోజన సౌకర్యంతో పాటు మెరుగైన విద్యను అందజేస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆడపిల్లలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండేందుకు ఒక్కో విద్యార్థికి రూ.300 వెచ్చించి పరిశుభ్రత కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని, ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. జేసీ సబిత, ఆర్జేడీ రాజీవ్, డీఈవో నారాయణరెడ్డి, ఆర్డీవో మహేందర్‌జీ, ఎంపీపీ రజిత, మార్నేని రవీందర్ రావు, జడ్పీటీసీ సభ్యుడు మాదాసి శైలజ, సర్పంచి విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ధరలు

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: మార్కెటో బుధవారం వివిధ సరకులకు లభించిన గరిష్ఠ, కనిష్ఠ ధరలు (క్వింటాల్‌కు) రూపాయల్లో ఇలా ఉన్నాయి. ధాన్యం విజయమసూరి: 1780-1650, 1001: 1550-1550, మక్కలు: 1236-1110, పల్లికాయ: 4510-3900, కందులు: 4019-2880, పెసర్లు: 4552-2021, మినుములు: 4950-4950, అలుచందలు తెల్లవి: 4625-4112, నల్లవి: 4960-4821, ఎర్రవి: 4545-4515, పత్తి: 5060-4750, మిర్చి తేజ: 8550-5600, తాలు: 4000-1300.

కేసముద్రం, న్యూస్‌టుడే: సాంబమసూరి(కొ) 2070-1650, ఆర్ఎన్ఆర్ 2184-1600, జైశ్రీరాం 2276-1759, హెచ్ఎంటీ 2148-2148, వెయ్యిపది 1465-1465, మొక్కజొన్నలు 1216-1209, పెసర్లు 1617-1617, పల్లికాయ 4451-1959, బొబ్బెర్లు 4878-4871, పత్తి 5100-3500.

రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా ప్రతాప్



స్టేషన్‌ఘన్‌పూర్, న్యూస్‌టుడే: రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా రాజారపు ప్రతాప్ నియమితులయ్యారు. ఆ మేరకు కమిషన్ కార్యదర్శి ఉమర్ జలీల్ చేతుల మీదుగా మంగళవారం ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. వరంగల్ అర్బన్ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల ఈయన స్వస్థలం. ప్రతాప్ 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా పని చేశారు. దళితులు, గిరిజనుల సంక్షేమానికి కృషిచేశారు. 2012 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. 2016లో వరంగల్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం ప్రయత్నించారు. టికెట్ దక్కకపోవడంతో కాంగ్రెస్‌కు దూరంగా ఉన్నారు. 2016 నవంబర్‌లో హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో తెరాసలో చేరారు. నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతాప్ న్యూస్‌టుడేతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి చేస్తానన్నారు.

సభ్యుడిగా బొమ్మల కట్టయ్య



కరీమాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడిగా కరీమాబాద్‌కు చెందిన దళితరత్న, జాతీయ బుద్ధిస్టు సొసైటీ కార్యదర్శి బొమ్మల కట్టయ్యను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. కట్టయ్య దాదాపు 50 ఏళ్లుగా దళిత ఉద్యమంలో, 40 ఏళ్లుగా బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియాలో కీలక పదవులను నిర్వహించారు. ప్రస్తుతం సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తూ బౌద్ధ ధర్మ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సభ్యునిగా నియమితులైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇంతటి అవకాశం కల్పించిన నేపథ్యంలో అల్పసంఖ్యాకుల సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు.

పలువురి అభినందన..: రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన కట్టయ్యను బుధవారం కరీమాబాద్‌లోని ఆయన నివాసంలో పలువురు కలసి అభినందించారు. అంబేడ్కర్ యువజన సంఘం బీటెక్ విద్యార్థులు, మహిళలు అభినందనలు తెలిపారు.

లక్ష్యం 2022

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధిలోకి తీసుకురావడానికి కృతనిశ్చయంతో కదులుతోంది. ప్రధానంగా పేదరికం, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులను పరిశీలించి జిల్లాల వారీగా ర్యాంకులు ప్రకటించింది. ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రం నుంచి పూర్వ వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వీటికి వచ్చే బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించనుంది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా సామాజిక ఆర్థిక సర్వే చేయించింది. ఇందులో వరంగల్ ఐదు జిల్లాలు తలసరి ఆదాయం, స్థూలజాతీయోత్పత్తి, అభివృద్ధి సూచికలో చాలా వెనుకంజలో ఉన్నాయి. జీవనోపాధి, ఆరోగ్యం, విద్య, నివాస సౌకర్యాలు, బాలల హక్కుల సంరక్షణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ జిల్లాల వారీగా జాబితా రూపొందించింది.

జిల్లాల్లో పర్యటించిన ప్రత్యేక అధికారి

జిల్లాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అదనపు, సహాయ కార్యదర్శులను జిల్లాల వారీగా ప్రత్యేకాధికారులుగా నియమించింది. ఇందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర ప్రభుత్వ సహాయ కార్యదర్శి సంజయ్‌కుమార్‌ను నియమించగా ఈయన ఇప్పటికే వరంగల్ అర్బన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో కలిసి అధికారులతో సమావేశమయ్యారు. 2022లోపు పల్లెలను అభివృద్ధి చేయాలంటే ఎలాంటి పనులు చేపట్టాలి? దీనికి కావాల్సిన వ్యయమెంత? అనే అంశాలపై శాఖల వారీగా నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ ప్రణాళిక తయారీలో అధికారులు నిమగ్నమయ్యారు.

వెనుకంజలో విద్య, వైద్యం

జిల్లాలను వివిధ రంగాలలో అభివృద్ధి పరిచేందుకు వీలుగా పేదరికం, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు వారీగా వివరాలు తీసుకొని ర్యాంకులు కేటాయించింది. పిల్లల్లో పౌష్టికాహార లోపం, ఆరోగ్య సమాచారం, ఏటా పాఠశాలల వారీగా సేకరించే యూడైస్ ఫారాల నుంచి ప్రాథమిక విద్య సమాచారం, రోడ్లు, మరుగుదొడ్లు, కనీస సౌకర్యాలు లేని గ్రామాలు తదితర అంశాల ఆధారంగా జిల్లాల జాబితాను సిద్ధం చేసింది. ఇలా దేశవ్యాప్తంగా గుర్తించిన 115 జిల్లాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా కూడా ఒకటి. ఆరోగ్యం విషయంలో 115 స్థానంలో నిలవగా, విద్య పేదరికం, మౌలిక వసతుల అంశాల్లో 105, 49, 40 స్థానాలలో నిలిచింది. కాన్పుల విషయానికొస్తే ఇప్పటికే సిజేరియన్ ద్వారా కాన్పులు ఎక్కువగా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇది 71.6 శాతంగా నమోదైంది. ఇది రాష్ట్ర సగటు కంటే కూడా 20 శాతం ఎక్కువ. బరువు తక్కువగా ఉండే పిల్లల సంఖ్య చాలా ఎక్కువే. ప్రతి వంద మంది పిల్లల్లో 29.1 శాతం మంది బరువు తక్కువగా ఉంటున్నారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 60.3% అక్షరాస్యత మాత్రమే ఉంది. అక్షరాస్యతలో దేశ సగటు 72.98 కాగా ఇంకా 12 శాతం వెనుకబడే ఉంది.

వివిధ రంగాల్లో రాష్ట్రం అయిదు జిల్లాలకు ఇచ్చిన ర్యాంకులు

స్థూల జాతీయోత్పత్తి(జీడీపీపీ)

ఒక జిల్లా ఆర్థిక అభివృద్ధిని కొలిచేందుకు స్థూల జాతీయోత్పత్తి(జీడీపీపీ) ప్రధాన సూచిక. ప్రతి జిల్లాలో నిర్దిష్ట రంగాల గణాంకాల ఆధారంగా జీడీపీపీ లెక్కిస్తారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలకు సంబంధించి నిర్ణీత సూచీ గణాంకాలు లేని కారణంగా సంకేతిక సూచీలను ఉపయోగించి జీడీపీపీ అంచనాలను రూపొందించారు.

తలసరి ఆదాయం

రాష్ట్రంలో తలసరి ఆదాయ సగటు 1,40,683 రూపాయలు ఉంది. రాష్ట్ర సగటుకు మించి హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మాత్రమే తలసరి ఆదాయం ఎక్కువగా ఉంది. వరంగల్ ఐదు జిల్లాలను పరిశీలిస్తే 16 నుంచి 29వ స్థానంలో నిలిచాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముందంజలో ఉండగా వరంగల్ అర్బన్ చివరి స్థానంలో ఉంది.

జిల్లా అభివృద్ధి సూచిక(డీడీఐ)

జీవనోపాధి అవకాశాల సూచిక, గృహ సదుపాయాల ఆస్తుల సూచిక, విజ్ఞాన సూచిక, జీవన ప్రమాణం, ఆరోగ్య ప్రద జీవన సూచిక, బాలల హక్కుల సూచిక.. ఈ ఐదు గణాంకాలతో జిల్లా అభివృద్ధి సూచిక(డీడీఐ) ఉంటుంది. ఈ అంచనా ప్రక్రియ అంతర్జాతీయ మానవాభివృద్ధి సూచికల నుంచి స్వీకరించబడుతోంది. జిల్లా అభివృద్ధి సూచిక రాష్ట్ర సగటు 0.52తో వరంగల్ అర్బన్ జిల్లా సమానస్థాయిలో నిలవగా మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది.

జనసాంద్రత

అధిక జనసాంద్రత అభవృద్ధికి సూచికవంటిది. ప్రజలు సాధారణంగా తక్కువ పని, తక్కువ ఆదాయ అవకాశాలు ఉన్న చోటు నుంచి మరింత గిట్టుబాటు అయ్యే పని, ఆదాయ అవకాశాలు ఉన్న చోటుకు వెళ్లి జీవిస్తుంటారు. జనసాంద్రత విషయంలో ప్రతి చదరపు కిలోమీటరుకు రాష్ట్ర సగటు 312 కాగా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల జనసాంద్రత సగటు ఇంత కంటే మించి ఉండగా ఇతర జిల్లాలు చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాష్ట్రంలో 30వ స్థానంలో నిలిచింది.

రేగొండ వ్యవసాయభాండాగారం

స్పీకర్ సిరికొండమధుసూదనాచారి

రేగొండ, న్యూస్‌టుడే: రేగొండ వ్యవసాయభాండాగార మండలం అని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మండల కేంద్రంలోని సహకార సొసైటీ కార్యాలయ, ఐకేపీ కార్యాలయ నూతన భవనాలను బుధవారం స్పీకర్ ప్రారంభించారు. డిసెంబర్ నెల 27న 'ఈనాడు'మినీలో ప్రారంభానికి నోచుకోని సహకార సొసైటీ కార్యాలయం అనే శీర్షికన కథనం వెలువడిన తెలిసిందే. దీనిపై స్పందించిన అధికారులు, సొసైటీ ఛైర్మన్ గోపు భిక్షపతి స్పీకర్‌చే కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఐకేపీ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ ఈర్ల సదానందం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడారు. మండలంలో చెరువులు, కుంటలు, వాగులు ఉన్నందున చాలా మంది రైతులు మంచి దిగుబడి వచ్చేలా పంటలు పండించటం జరుగుతుందన్నారు. సొసైటీ కార్యాలయం, గోదాం చుట్టు ప్రహారీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మహిళలు గతంలో వంట గదికే పరిమితమైయ్యే వారని ప్రస్తుతం చాలా మంది మహిళలు అన్ని రంగాలల్లో రాణిస్తున్నట్లు పేర్కొన్నారు. తెరాస ప్రభుత్వం కూడా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కార్యాలయానికి చల్లని నీటిని అందించే ఫ్రిజ్ కావాలని మండల సమైక్య అధ్యక్షురాలు రాధ కోరగా వెంటనే స్పందించిన స్పీకర్ తన వేతనం నుంచి రూ. 50 వేలతో ఫ్రిజ్ కొనుగోలు చేసి అందజేస్తానని చెప్పారు. మండలంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కును స్పీకర్ అందజేశారు. కొడవటంచలో ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్పీకర్ పరిశీలించారు. తహసీల్దార్ మల్లయ్య, ఎంపీడీవో రమేశ్, సర్పంచి ఆదిలక్ష్మి, సహకార సొసైటీ డైరెక్టర్లు విజేందర్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం ఝాన్సీ పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

భూపాలపల్లి క్రైం, న్యూస్‌టుడే: జిల్లాలోని మంగపేట పోలీసు స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన సారయ్య కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించారు. బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ రూ. 6.36 లక్షల చెక్కును అందజేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ రాజమహేంద్రనాయక్ హాజరై మృతుడి సారయ్య భార్య సమ్మక్కకు చెక్కును అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయ సూపరిండెంటెండ్ యుగేందర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత శోభన్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌లో క్రికెట్ అభివృద్ధికి కృషి

అనంతసాగర్(హసన్‌పర్తి), న్యూస్‌టుడే: వరంగల్‌లో క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తానని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ జి. వివేక్ అన్నారు. వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం అనంతసాగర్ శివారులోని ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో దక్షిణ భారత స్థాయి 16వ ఎస్సార్ ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణ భారత రాష్ట్రాలకు చెందిన 46 ఇంజినీరింగ్ కళాశాలల జట్లు పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. వరంగల్‌లో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం స్థల సేకరణ పనులను ప్రారంభమైనట్లు తెలిపారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నుంచి నిధులు విడుదలైతే వరంగల్ స్టేడియం నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. స్థానికంగా స్టేడియం నిర్మాణంతో జాతీయస్థాయి పోటీల నిర్వహణకు అవకాశం లభిస్తుందన్నారు. ఎస్సార్ విద్యాసంస్థల ఛైర్మన్ వరదారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రారంభించిన ఎస్సార్ ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రస్తుతం దక్షిణ భారత స్థాయికి చేరుకుందని అన్నారు. రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.మహేశ్, డైరెక్టర్ డాక్టర్ సీవీ గురురావు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి తదితర రాష్ట్రాలకు చెందిన ఇంజినీరింగ్ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

'రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వానిదే బాధ్యత'

కన్నరావుపేట(నల్లబెల్లి): రైతు ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐకాస రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. నల్లబెల్లి మండలంలోని కన్నరావుపేటలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న పల్నాటి నారాయణ(38) మృతదేహాన్ని ఆయన బుధవారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర అందించకపోవడంతో పాటు వాతావరణ ప్రతికూలతలతో రైతాంగం అప్పుల బారిన పడుతున్నారని వాపోయారు. మండలంలో ఒక్క వారంలోనే ఇద్దరు రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలకు పాల్పడినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.

సంక్షేమ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

భూపాలపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని స్వేరోస్ ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మందుల వెంకన్న కోరారు. బుధవారం భూపాలపల్లిలో స్వేరోస్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిభాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఈ రోజును మహిళ ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు భద్రయ్య మాట్లాడుతూ పూలే ఆశయాల సాధనకు స్వేరోస్ నెట్‌వర్క్ పనిచేసి, విజ్ఞాన కాంతులు నింపుతుందని ఆయన పేర్కొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వన్యప్రాణి అభయారణ్యాలు ప్రస్తుతం నిర్భయారణ్యాలుగా మారుతున్నాయి. 2009 వరకు ఒకటి... రెండు అన్నట్లు ఉన్న పెద్ద పులులు, 2013లో నిర్వహించిన గణాంకాల్లో వాటి ఆనవాళ్లు కూడా దొరక లేదు. ఈ ప్రాంతంలో ఉండాల్సిన ఒకటి.. రెండు పెద్ద పులులు ఇక్కడి పరిస్థితులకు ఇమడలేక పక్క రాష్ట్రాలు చత్తీస్‌గఢ్, మహా రాష్ట్ర ప్రాంతాలకు వలస వెళ్లి ఉండవచ్చని అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ భూపాల పల్లి జిల్లా అడవి ప్రాంతంలో టైగర్ జోన్ ఏర్పాటు చేసే యోచ నలో ఉన్నట్లు తెలిసింది. పులులు అంతరించి పోవడానికిగల కారణాలు వివరిస్తూ, తిరిగి వాటిని రప్పించేందుకు అటవీ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివ రిస్తూ 'న్యూస్‌టుడే' కథనం.



జోన్ ఏర్పాటుతోనైనా..

పెద్ద పులులు వచ్చేనా..!

- 2009 తర్వాత కనిపించని జాడలు
- రక్షణ లేక పక్క రాష్ట్రాలకు వెళ్లాయని నిర్ధారణ

జులైవాడ, న్యూస్‌టుడే

కొంతకాలంగా దట్టమైన అభయార ణ్యంలో అడవులు విస్తారంగా నరికివే తకు గురవుతున్నాయి. జంతువుల సంచారానికి ఆటంకం ఎదురవుతుంది. ముఖ్యంగా అడవుల్లో సమతుల్యం లోపిం చింది. సాధారణంగా ఒక ప్రాంతంలో పెద్ద పులి ఉండాలంటే ఆ ప్రాంతంలో ఇతర సాధు జంతువులు పెద్ద సంఖ్యలో సంచరిస్తూ ఉండాలి. దుప్పులు, జింకలు, కొండగోర్లు, అడవిదున్నలు వంటివి ఉండాలి. వాటిని వేటాడుతూ ఆ పరిసర ప్రాంతాలలో ఇతర పెద్ద జంతువులు సంచరిస్తాయని అటవీ అధికారులు లెక్కలు వేస్తున్నారు. ప్రస్తుతం మిగతా జంతువులు కూడా తగ్గుముఖం పట్టాయి. దీనితో అడవుల్లో పెద్ద జంతు వులకు సరైన ఆహారం దొరక్కపోవడంతో అవి ఇతర ప్రాంతాలకు, దట్టమైన అడవులు ఉన్న ప్రాంతాలకు వెళ్లే అవకాశాలు ఎక్కువ. ఇక మారుమూల అటవీ ప్రాంతాలకు రవాణా పెరిగిపోవడం, అడవుల నరికి వేతతో వాతావరణంలో మార్పులు రావడం, కాలుష్యం పెరిగిపోవడంవంటి కారణాలు కూడా పెద్ద జంతువులు వలస బాట పట్టేందుకు కారణాలుగా అధికారులు చెబుతు న్నారు.

2009లో మూడు చోట్ల..

అటవీ శాఖలో ఉమ్మడి వరంగల్ లోని అటవీ జంతువుల గణన ప్రతి వేసవికాలంలో చేపడతారు. పెద్ద పులుల గణన మాత్రం నాలుగేళ్లకోసారి చేపడతారు. 2017లో చేయాల్సి ఉన్నా కొన్ని కారణాలతో చేయలేకపోయారు. త్వరలో చేస్తామని అధికారులు చెప్పారు. 2009లో చేపట్టిన లెక్కల ప్రకారం కొత్తగూడ రేంజ్ పరిధిలో రాంపూర్ బీట్ ప్రాంతంలో ఒక మగ పులి సంచ రించినట్లు ఆనవాళ్లు గుర్తిం చారు. తాడ్వాయి రేంజ్ పరిధి లోని బాడిగూడ ప్రాంతంలో మగ పులి, చౌలేడు అటవీ ప్రాంతంలో ఆడ పులి ఉన్నట్లు ఆనవాళ్లు మాత్రమే గుర్తించారు.

2013లో చిరుత మాత్రమే...

అటవీశాఖ వారు తిరిగి 2013లో జరిగిన గణాంకాలలో అసలెక్కడా పెద్ద పులి ఆనవాళ్లు గుర్తించలేదు. దీంతో జిల్లాల్లో పెద్దపులి లేనట్లే నని అధికారులు నిర్ధారణకు వచ్చారు. తాడ్వాయి రేంజ్ పరిధిలో ఒక మగ చిరుత, కొత్తగూడ రేంజ్ పరిధిలోని సర్వాపూర్‌లో ఒక చిరుత ఉన్నట్లు అనవాళ్లు గుర్తించారు. ఇక జిల్లాల్లోని అడవుల్లో అది కూడా కొన్ని ప్రాంతాలలో అడవి దున్నలు, దుప్పులు, జింకలు, అడవిపందులు, అడ వికుక్కలు, మోకాళ్ల పిల్లుల వంటి అడవి జంతు వులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

జోన్ ఏర్పాటుకు క్షేత్రస్థాయిలో పరిశీలన..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒకప్పుడు దట్టమైన అభయారణ్యం ఉండేది. పెద్దపులులు, చిరుత పులులు ఉండేవని భావితరాలకు చరిత్ర పాఠంగా చెప్పుకోవాల్సిన పరిస్థితి ఇప్పుడు ఏర్పడుతుంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పెద్ద పులుల తిరిగి వచ్చేలా. ఉన్న చిరుతలు తరలిపోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. టైగర్ జోన్‌ను ఏర్పాటు చేస్తే పక్క రాష్ట్రాలు చత్తీస్‌గడ్, మహారాష్ట్ర అడవుల నుంచి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఏటూ రునాగరం అభయారణ్యంతోపాటు చుట్టుపక్కల అటవీ ప్రాంతంలో క్షేత్ర స్థాయి పరిస్థితులపై అటవీ శాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో చిన్న జంతువులను పెంచుతూ దట్టమైన అడవిగా మార్చితే తిరిగి పెద్ద పులులు వచ్చి, ఇక్కడ స్థిరపడే అవకాశముంది. ఆ దిశగా అటవీ అధికా రులు చర్యలు తీసుకుంటున్నారు.

జూపార్కులో సందర్శనకు చిరుతలు....

జిల్లాల్లోని అడవుల్లో ఇక పులులు ఉండే అవకాశాలు లేకపోవడంతో వన్యప్రాణి విభాగం అధికారులు గతేడాది మార్చిలో నగరంలోని వనవిజ్ఞాన కేంద్రానికి రెండు చిరుతలను తెచ్చారు. వనవిజ్ఞాన కేంద్రంలో ఉన్న పరిస్థితులు నిర్వహణ సామర్థ్యం లోపం తదితర కారణాలతో ఇక్కడికి పెద్దపులులను తెచ్చే అవకాశాలు లేవని స్పష్టమవుతుంది.

జంతువుల సంరక్షణకు చర్యలు

–పురుషోత్తం, రూరల్ జిల్లా అటవీశాఖ అధికారి

ఉమ్మడి జిల్లాల్లో పెద్దపులులు లేవని 2013 గణాంకాలు చెబుతున్నాయి. పులులు ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి అనేక కారణాలున్నాయి. వన్యప్రా ణులను కాపాడటానికి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడు తున్నాం. అడవులలో హరితహారం ద్వారా మొక్కలు నాటించడం, గస్తీ పెంచడం, కాలుష్యం నివారించడంలాంటి కార్యక్రమాలు చేస్తున్నాం.

సీఎస్ఐతో వరంగల్ నిట్ ఒప్పందం

ఈ-ఐసీటీలో ప్రయోగశాల ప్రారంభం



ఆధునిక తరగతి గదిని ప్రారంభించిన ఎన్.వీ.రమణారావు

నిట్‌క్యాంపస్, న్యూస్‌టుడే: ప్రతి ష్ఠాత్మక వరంగల్ జాతీయ సాంకేతిక విద్యాసంస్థ(ఎన్ ఐటీ) కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా(సీఎస్ఐ) సంస్థల మధ్య బుధవారం ఒప్పందం (ఎంవోయూ) కుది రింది. నిట్‌లోని ఈ-ఐసీటీ అకాడమీలో నూతనంగా నిర్మించిన పరస్పర సంభాషణ ఆధునిక తర గతి గది (ఇంటరాక్టివ్ క్లాస్‌రూం), ప్రయోగశాలను నిట్ సంచాలకులు ఆచార్య ఎన్. వీ. రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎస్ఐ కార్యదర్శి డాక్టర్ చంద్రదసక, నిట్ సంచాలకుడు ఆచార్య రమణారావులు పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కంప్యూటర్ రంగంలో బిగ్‌డాటా అనలిటెక్స్‌పై వస్తున్న మార్పులపై ఇరు సంస్థలు సర్టిఫికేషన్ కార్యక్రమాలు నిర్వహించి తద్వార అకాడమిక్‌గా నాణ్యతా ప్రమాణాలు పెంపొందించేందుకు అంగీకారప త్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నిట్ సంచాలకుడు ఆచార్య రమణారావు మాట్లాడుతూ.. ఈ-ఐసీటీ అకాడమీలో చేప డుతున్న శిక్షణ కార్యక్రమాలను భారత సమాచార మంత్రిత్వ శాఖ ప్రశంసించి నట్లు తెలిపారు. ఐసీటీ అకాడమీ ఇన్‌ఛార్జి ఆచార్య డీవీఎల్ఎన్. సోమయాజులు మాట్లాడుతూ.. అకాడమీ ద్వారా 170 ప్రాజెక్టులలో 6,838 మంది అధ్యాపకు లకు శిక్షణ అందించి బోధనలో ఐసీటీ వినియోగం గురించి వివరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిట్ రిజిస్ట్రార్ ఆచార్య కె. లక్ష్మారెడ్డి, అకాడమిక్ డీన్ ఎన్‌వీఎస్. శర్మ పాల్గొన్నారు.

వరంగల్ రెడ్‌క్రాస్ ఛైర్మన్‌గా విజయ్‌చందర్‌రెడ్డి


ప్రమాణ స్వీకారం చేస్తున్న డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి

సుబేదారి, న్యూస్‌టుడే: వరంగల్ రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్‌గా డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డిని మేనేజింగ్ కమిటీ బుధవారం జరిగిన ఎన్నికలలో ఎన్నుకు న్నారు. రెడ్‌క్రాస్‌లో జరిగిన ఎన్నికలలో ఎన్నికల అధికారి వరంగల్ ఆర్డీవో కె. వెంకారెడ్డి హన్మకొండ తహసీల్దార్ ఎస్. కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. మేనేజింగ్ కమిటీ సభ్యులు విజయ్‌చందర్‌రెడ్డికి అనుకూలంగా ఉండటంతో ఆయనను ఛైర్మన్‌గా ప్రకటించారు. ఆయనతో రెడ్‌క్రాస్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మర్యాదపూర్వకంగా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రావు, వైస్ ఛైర్మన్ డాక్టర్ కె. సుధాకర్‌రావు, కోశాధికారి ఎం. నాగయ్య, మేనేజింగ్ కమిటీ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, జిల్లా పురుషోత్తం, ఈవీ శ్రీనివాస్‌రావు, బొమ్మినేని పాపి రెడ్డి, డాక్టర్ టి. విజయలక్ష్మి, పెద్ది వెంకటనారాయణగౌడ్, చెన్నమనేని జయశ్రీ, బి. హరిప్రసాద్ సిబ్బంది శివకుమార్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక విధానాల్లో మార్పు రావాలి

327 యూనియన్ డైరీ ఆవిష్కరణ సభలో కార్మిక నేత సంజీవరెడ్డి


మాట్లాడుతున్న సంజీవరెడ్డి

వడ్డేపల్లి, న్యూస్‌టుడే: 'ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పని చేయడం తప్ప మరొకటి తెలియని కార్మికులకు బోనస్ ఇవ్వా లంటే లాభాలు రావాలి.. నష్టం వస్తే దానిని కార్మికుల మీద నెట్టే ప్రపంచ యజమానుల ఆలోచన సరళిలో మార్పు రావల సిన అవసరముందని' ప్రపంచ కార్మిక సంఘాల ఉపాధ్యక్షుడు, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డి అన్నారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ 327 యూనియన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ సమావేశం ఆ సంఘం రాష్ట్ర సెక్ర టరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ అధ్యక్షతన బుధవారం హన్మకొం డలోని విష్ణుప్రియగార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. డైరీ ఆవి ష్కరణ సభను తెలంగాణ దక్షిణ, ఉత్తర విద్యుత్తు పంపిణీ సంస్థల సీఎండీలు రఘుమారెడ్డి, ఏ. గోపాల్‌రావు, మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డిలు జ్యోతి వెలిగించి ప్రారంభిం చారు. ఈ సభనుద్దేశించి ఎన్‌టీయూసీ జాతీయ నేత డాక్టర్ జి. సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తును అందిం చడం అభినందనీయమన్నారు. కానీ ఇదే సంస్థలో పని చేస్తున్న ఆర్టిజాన్ కార్మికుల క్రమబద్ధీకరణలో న్యాయపరమైన ప్రతిబంధకాలున్నాయన్నారు. దేశంలో ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించవద్దని ప్రభుత్వాలే చట్టసభలో చట్టం చేశాయన్నారు. విద్యుత్తును ఉత్పత్తి చేసి, సరఫరా చేస్తున్న కార్మి కులకు సైతం కరెంటు కనెక్షన్ పెట్టుకునే స్తోమత లేక చీకటిలో ఉంటున్నారన్నారు. దేశంలో విద్యుత్‌బోర్డులతోపాటు, బీహెచ్ఈ ఎల్, రైల్వే, ఎన్‌టీపీసీ, కోల్‌ఇండియా వంటి సంస్థలను సైతం మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తామనడం సరికాదన్నారు. తెలం గాణ రాష్ట్రం సగటు తలసరి కరెంటు వినియోగంలో అగ్రభా గంలో ఉందని చెబుతున్నారు కాని భారతదేశం చైనా, అమెరికా తలసరి సగటు వినియోగంతో పోల్చితే 30 రెట్లు వెనుకబడి ఉందన్నారు.


హాజరైన విద్యుత్తు ఉన్నతాధికారులు, కార్మికులు

త్వరలో ఉద్యోగాల నోటిఫికేషన్..

ఎన్‌పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ.. డైరీ, కేలం డర్ రూపొందించిన 327 యూనియన్ నాయకులను అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే 1800 జేఎల్ఎం ఉద్యో గాలను భర్తీచేసేందుకు నోటిఫికేషన్ రానుందని చెప్పారు. ప్రత్యామ్నాయ విద్యుత్(అన్‌మ్యాన్డ్) కార్మికులకు న్యాయం చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ.. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కార్మికులకు ప్రమాద బీమా, పరిహారం రూ. పది లక్షలకు పెంచినట్లు చెప్పారు. 327 యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ మాట్లా డుతూ.. ఎన్పీడీసీఎల్‌లో అన్‌మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ కార్మికు లకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం నూతన సంవ త్సర డైరీ, కేలండర్‌ను ఆవిష్కరించారు. సభకు హాజరైన సీఎండీలు, జాతీయనేత జి. సంజీవరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డైరె క్టర్‌లు బి. వెంకటేశ్వర్‌రావు, బి. నర్సింగరావు, టీఎస్ సౌరవి ద్యుత్ ఉత్పాదక సంస్థ ఛైర్మన్ ఎన్. సుధాకర్‌రావు, 327 యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి బాలచందర్‌బాబు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ఎస్. రామకృష్ణారావు, ముత్తయ్య, ట్రాన్స్‌కో అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, జెన్కో రాష్ట్ర కార్యదర్శి కె. గోపాల్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి కె. గోపాల్‌రెడ్డి, ఎన్పీ డీసీఎల్ డిస్కం అధ్యక్షుడు పి. రాజిరెడ్డి, కార్యదర్శి ఎం. శ్రీనివా సరావు జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డిలతోపాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్మికులు భారీసంఖ్యలో హాజరయ్యారు.

పరకాల

నేడు వితంతువులకు ఆర్థికసాయం అందజేత

మనుగొండ(గీసుకొండ), న్యూస్‌టుడే: మనుగొండ గ్రామంలో బుధవారం సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ. 50 వేలు చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ చేయనున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి పి.దామోదర్ బుధవారం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వితంతువులకు ఆర్థిక సహాయం పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు.

6న చైతన్య సదస్సు

పరకాల, న్యూస్‌టుడే: వరంగల్‌లో ఈ నెల 6న మేదరి జాతి మహిళల చైతన్యం కోసం చైతన్య సదస్సు ఏర్పాటుచేసినట్లు తెలంగాణ రాష్ట్ర మేదరి మహిళా సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు ప్రతాపగిరి సరిత తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె పరకాలతోపాటు పలు గ్రామాల్లో పర్యటించి చైతన్య సదస్సుకు రావాలని మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానించారు.

నడికూడలో దొంగతనం



వేలిముద్రల ఆధారాలను సేకరిస్తున్న క్లూస్‌టీం సభ్యులు

నడికూడ(పరకాల), న్యూస్‌టుడే: నడికూడ గ్రామానికి చెందిన ఒకరింట్లో దొంగతనం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... పోలీసు పటేల్ వెంకటేశ్వర్‌రావు అనే వృద్ధుడు గత నెలలో మృతి చెందాడు. ఆయన దశ్దిన కర్మకాండలు చింతలపల్లి బాపురావు అంత్యక్రియలను, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. కొన్నాళ్లపాటు ఇల్లును విడిచిపెట్టి పోవాలని పూజారి చెప్పడంతో అదే గ్రామంలో మరో చోట ఉంటున్నారు. మంగళవారం తన పాలేరు కిన్నెర సారయ్యతో కలిసి తాళం వేసిఉన్న ఇంటికి వచ్చి చూసి వెళ్లారు. తిరిగి బుధవారం పాలేరు ఇంటికి చేరుకోగా ప్రధాన తలుపు గడియ ధ్వంసమై ఉంది. వెంటనే బాపురావుకు విషయం చేరవేయగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు గడ్డపారతో గడియను వంచి లోపలికి చొరబడ్డారు. బీరువాను తెరిచి అందులో ఉన్న తులంన్నర బంగారు రింగులు, ఐ ప్యాడ్(ఆపిల్)ను ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న పరకాల ఏసీపీ సుధీంద్ర, సీఐ నర్సింహులు, ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, రవీందర్ చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కేంద్రం నుంచి డాగ్ స్క్వాడ్, వేలి ముద్రల నిపుణులను రప్పించి ఆధారాల కోసం ప్రయత్నించారు. దొంగలు చొరబడి రూ. 48 వేల విలువైన బంగారు కమ్మలు, ఐ ప్యాడ్‌ను ఎత్తుకెళ్లినట్లు బాపురావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పల్లారుగూడ (సంగెం), న్యూస్‌టుడే: పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందిన సంఘటన పల్లారుగూడ గ్రామ శివారు వీఆర్‌ఎన్ తండాలో చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం పల్లారుగూడ గ్రామ శివారు వీఆర్‌ఎన్ తండాకు చెందిన గుగులోతు లచ్చుకి నలుగురు కుమారులు. చివరి వాడైన గుగులోతు రవి(19) గత నెల 21 వ తేదీన బయటకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్నాడు. సాయంత్రం 5 గంటలకు ఇంటికి వచ్చిన తల్లి భద్రమ్మ బావి వద్దకు ఎందుకు వెళ్లలేదని మందలించింది. కోపోద్రిక్తుడైన రవి తల్లిని కొట్టి ఇంటి నుంచి బయటకు వెళ్లి పురుగుల మందు తాగాడు. తాను పురుగుల మందు తాగానని తన చిన్నమ్మ బుజ్జమ్మకు తెలియజేయగా రవి అన్న బాలాజీ చికిత్స కోసం ద్విచక్ర వాహనంపై వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించాడు. రవి చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 11 గంటలకు మృతి చెందాడు. మృతుడి తండ్రి లచ్చు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై దీపక్ తెలిపారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

పోతరాజుపల్లి(గీసుకొండ), న్యూస్‌టుడే: గీసుకొండ మండలం రెండో డివిజన్ పరిధిలోని పోతరాజుపల్లి గ్రామంలో బుధవారం స్థానిక కార్పొరేటర్ ల్యాదెల్ల బాలయ్య పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాయంపేటహవేలీ గ్రామంలో స్థానిక ఎంపీపీ ముంత కళావతి పశువులకు టీకాలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు గ్రామాల్లో 689 పశువులకు పశువైద్య సిబ్బంది టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో శాయంపేట సర్పంచి కొంగర చంద్రమౌళి, మండల పశువైద్యాధికారి రమేష్, జేవీవోలు సతీష్, రమేష్, నాగరాణి, రవికుమార్ పాల్గొన్నారు.

సమస్యలకు నిలయం.. జాన్‌పాక



కేసీఆర్ కాలనీలో నిలిచిన మురుగు నీరు

జాన్‌పాక(గీసుకొండ), న్యూస్‌టుడే

గీసుకొండ మండలం వరంగల్ నగర పాలకసంస్థ మూడో డివిజన్ పరిధిలోని జాన్‌పాకలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. జాన్‌పాకలోని మెజారిటీ కాలనీ వాసులు మౌలిక సదుపాయాలు లేక చాలా ఏళ్లుగా అల్లాడుతున్నారు. ముఖ్యంగా తాగునీరు, అంతర్గత రహదారులు, మురుగుకాల్వలు, కరాణి, ప్లాస్టిక్ పైపుల పరిశ్రమలతో వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిలోని కట్టమల్లన్న క్రాస్‌రోడ్డు నుంచి ఎఫ్‌సీఐ గోదాముల వరకు ఈ గ్రామం విస్తరించి ఉంటుంది. ఇక్కడ సుమారుగా వెయ్యిపైచిలుకు జనాభా నివసిస్తున్నారు. ఆటోలు నడుపుకుంటూ కూలీ నాలీ చేసుకుని బతికేవారే ఎక్కువగా ఉన్నారు. గొర్రెకుంట గ్రామపంచాయతీ నుంచి ప్రత్యేక గ్రామపంచాయతీగా విడిపోయిన ఈ గ్రామం ఐదేళ్ల క్రితం కార్పొరేషన్‌లో విలీనమైంది. కార్పొరేషన్‌లో విలీనమైతే తమకు మౌలిక సదుపాయాలు అందుతాయని ఆశించిన స్థానికులకు నిరాశే మిగిలింది. కార్పొరేషన్ ఎన్నికలు జరిగి రెండేళ్లు అవుతున్నా ఇక్కడ అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైందని స్థానికులు అంటున్నారు. తమ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల కాలనీవాసులు వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిలో రాస్తారోకో చేసి తమ నిరసన వ్యక్తం చేశారు.

అధ్వానంగా అంతర్గత రహదారులు

ఇక్కడ పలు కాలనీల్లో అంతర్గత రహదారులు చాలా అధ్వానంగా ఉన్నాయి. మెజారిటీ కాలనీలకు ఇంకా మట్టి రోడ్లే ఉన్నాయి. వర్షాకాలంలో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. షరీబాబా కాలనీ, టెలిఫోన్ కాలనీ, కేసీఆర్ కాలనీ, గ్రామపంచాయతీ కాలనీ, ఫైర్‌స్టేషన్ కాలనీ, ఒడ్డెర వీధుల్లో సిమెంట్ రోడ్లే లేవు. వర్షాకాలం వచ్చిందంటే రహదారులపై నీరు నిల్చిపోవడంతో రాకపోకలకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కాలనీవాసులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

కాల్వలు లేక ఇబ్బందులు

జాన్‌పాకలో మురుగు కాల్వలు లేక స్థానికులు పలు రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. మురుగు కాల్వలు లేకపోవడంతో మురుగు నీరంతా రోడ్లమీదనే ప్రవహిస్తోంది. కాలనీల్లో నిరుపయోగంగా ఉన్న ప్లాట్లల్లో వర్షం నీటితోపాటు మురుగు నిల్వ ఉంటోంది. దీంతో ఈగలు, దోమలు, పశువులకు నిలయంగా తయారైంది. వీటి పక్కనే నివాసం ఉంటున్న వారు దుర్గంధాన్ని భరించలేకపోతున్నారు.

కరాణి, ప్లాస్టిక్ కంపెనీలతో అవస్థలు

ఇక్కడ చాలా ఏళ్ల నుంచి కరాణి, ప్లాస్టిక్ పైపుల పరిశ్రమలు ఉన్నాయి. నివాసాల మధ్యనే ఇవి ఉండడంతో కారంపొడితోపాటు ప్లాస్టిక్ పైపుల పరిశ్రమల నుంచి వచ్చే వాసనను స్థానికులు భరించలేకపోతున్నారు. ఈ రెండు పరిశ్రమలను ఇక్కడి నుంచి జనావాసం లేని ప్రాంతాలకు తరలించాలని స్థానికులు ఎన్నో రోజుల నుంచి కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కరాణి కారంపొడి పరిశ్రమను ఆనుకునే ప్రాథమిక పాఠశాలతోపాటు ఉర్దూ మీడియం పాఠశాలను కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. కారంపొడి ఘాటును చిన్నారులు తట్టుకోలేకపోతున్నారు. దీంతో ఆర్థిక స్తోమత లేకున్నా చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపిస్తున్నారు. కరాణి కంపెనీ నిర్వాహకులు వరంగల్ ఏనుమాముల మార్కెట్ సమీపంలో కొద్ది రోజుల క్రితం పరిశ్రమ కోసం కొత్తగా నిర్మాణాలు చేపట్టారని ఈ పరిశ్రమను అక్కడికి తరలిస్తే బాగుందని స్థానికులు అంటున్నారు.

తాగునీరు అందడం గగనమే

రెండు బావుల నుంచి నీటిని వాటర్‌ట్యాంక్‌కు ఎక్కించి గ్రామంలో తాగునీటిని సరఫరా చేస్తున్నారు. తాగునీరు సరఫరా బాగానే అవుతున్నప్పటికీ రెండు మూడు ఏళ్లుగా ఏర్పాటైన కొత్త కాలనీల్లోకి పైప్‌లైన్ లేక తాగునీరు సరఫరా కావడంలేదు. పలు కాలనీవాసులు తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొత్త కాలనీల్లో పైప్‌లైన్ వేసి తాగు నీరందించాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారులు, కాల్వలు నిర్మించాలి:

ఐత రాందేవ్, వార్డు మాజీ సభ్యుడు



మెజారిటీ కాలనీల్లో అంతర్గత రహదారులు, మురుగు కాల్వలు లేక చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. స్థానిక కార్పొరేటర్, కార్పొరేషన్ అధికారులతోపాటు ఎమ్మెల్యే దృష్టికి చాలా సార్లు తీసుకెళ్లినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. కరాణి, ప్లాస్టిక్ పరిశ్రమల వల్ల ఇక్కడి ప్రజలు నిత్యం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడి నుంచి వాటిని తరలించాలి. తమ సమస్యలు పరిష్కరించాలని ఇటీవల రాస్తారోకో చేశాం. త్వరలో కమిషనర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవిస్తాం.

పరిశ్రమలను తరలించండి

నాయబ్, జాన్‌పాక



తాము నివసిస్తున్న కాలనీల్లో అంతర్గత రహదారులు, మురుగు కాల్వలు, తాగునీరు సరఫరా కాకపోవడంతో చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మా ఇంటి పక్కనే ఖాళీగా ఉన్న ప్లాట్లల్లో వర్షంనీటితోపాటు మురుగు నిల్వ ఉండడంతో దుర్వాసను భరించలేకపోతున్నాం వెంటనే సీసీ రోడ్లు వేసి కాల్వలు నిర్మించాలి. కాలనీవాసులకు ఇబ్బందిగా మారిన కారంపొడి మిల్లుతోపాటు ప్లాస్టిక్ పైపుల పరిశ్రమలను ఇక్కడి నుంచి తరలిస్తే బాగుంటుంది.

రూ. 70 లక్షలతో అభివృద్ధి పనులు

లింగం మౌనిక, కార్పొరేటర్

జాన్‌పాకలో ఇప్పటి వరకు రూ.70 లక్షలు ఖర్చు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టా. రూ. 40 లక్షలతో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు మరో రూ. 30 లక్షలతో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశా. పెట్రోల్ బంక్ నుంచి కట్టమల్లన్న చెరువు వరకు రూ. 33 లక్షలతో కాల్వ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాం. మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిన తరువాత సీసీ రోడ్లకు నిధులు ఇస్తామని అధికారులు అంటున్నారు. కరాణి, ప్లాస్టిక్ పరిశ్రమలను జనావాసాల నుంచి తరలించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం.

విశ్రాంత ఉద్యోగుల దైనందిని ఆవిష్కరణ

సంగెం, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల సంఘం సంగెం శాఖ దైనందినిని తహసీల్దార్ కె. సత్యనారాయణ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. విశ్రాంత ఉద్యోగులు తమ విశ్రాంత సమయాన్ని సామాజిక చైతన్యానికి వినియోగించాలన్నారు. మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని సీనియర్ సిటిజన్స్ తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల యాకయ్య, మండల అధ్యక్షుడు ఇటుకాల వీరయ్య, ప్రధాన కార్యదర్శి మల్లయ్య, బుచ్చిరెడ్డి, కొమ్మాలు, రాజమొగిలి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ కాలమానిని...

గాడిపల్లి(సంగెం): పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘం ఖిలావరంగల్ మండల శాఖ క్యాలెండర్‌ను బుధవారం గాడిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి వీరభద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరై కాలమానిని ఆవిష్కరించారు. విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను స్వాగతిస్తూ విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షుడు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి ఎం. వేణుగోపాల్, చిర్ర ఉప్పలయ్య, రాష్ట్ర సంఘం సభ్యులు శ్రీనివాస్, శేషు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి ట్రస్ట్‌బోర్డు క్యాలెండర్ల...

పరకాల: పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్లను బుధవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. పద్మశాలి భవన్‌లో జరిగిన ఆ కార్యక్రమానికి సంఘం జిల్లా నాయకులు వీరస్వామి, మల్లయ్య హాజరయ్యారు. ట్రస్ట్‌బోర్డు అధ్యక్ష కార్యదర్శులు చెనుమల్ల ఉప్పలయ్య, చిదురాల దేవేందర్ మాట్లాడుతూ ఈ నెల 20న మార్కండేయ జయంతిని నిర్వహిస్తున్నామని, లోక కల్యాణార్థం మృత్యుంజయ హోమం ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. పద్మశాలీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోషా అధ్యక్షుడు డాక్టర్ పి.రాజేశ్వరప్రసాద్, కౌన్సిలర్ పి.సంతోష్, బోర్డు ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం.కాశయ్య, నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు, అశోక్, బి.దయాకర్, నిరంజన్, మురహరి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఎలుకుర్తిహవేలీ(గీసుకొండ), న్యూస్‌టుడే: ఎలుకుర్తిహవేలీ గ్రామానికి చెందిన సాక్షరభారత్ గ్రామ సమన్వయకర్త మంద చిరంజీవి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా ఈవోపీఆర్‌డీ బి.రవీంద్రారెడ్డి బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 4 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బీమగాని సౌజన్య, సాక్షరభారత్ మండల సమన్వయకర్త వేల్పుల సురేష్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూచన ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానానికి ముందుకు రావాలి

మాదారం(పరకాల), న్యూస్‌టుడే: అవయవ దానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నగర పంచాయతీ ఛైర్మన్ ఎం.రాజభద్రయ్య అన్నారు. పట్టణంలోని మాదారం కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి(గోదావరిఖని) సూదమల్ల సాంబయ్య గత నెల 12న మృతి చెందారు. ఆయన బతికున్న రోజుల్లోనే నేత్రదానం చేశారు. మృతిచెందిన అనంతరం పెద్దపల్లిలోని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. బుధవారం మాదారం కాలనీలో సాంబయ్య కుటుంబ సభ్యులు సంతాప సభ నిర్వహించగా ఛైర్మన్ రాజభద్రయ్య మాట్లాడారు. అన్ని దానాలకంటే అవయవదానం గొప్పదని కొనియాడారు. సాంబయ్యను స్ఫూర్తిగా తీసుకుని అవయవదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, స్థానికులు పసుల తిరుపతి, బొచ్చు కుమార్, సూదమల్ల తిరుపతి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పరకాల

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

పరకాల, న్యూస్‌టుడే: పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం సాయంత్రం గ్రామీణ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆమ్రపాలిని కలిశారు. నియోజకవర్గంలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల విషయమై కలెక్టర్‌తో మాట్లాడినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతమయ్యేలా చూడాలని కోరినట్లు చెప్పారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న భక్తులు



ప్రభ బండితో ఊరేగింపు నిర్వహిస్తున్న ఎంసీపీఐ కార్యకర్తలు

గీసుకొండ, న్యూస్‌టుడే: గీసుకొండలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి సహిత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం భక్తులు గుట్ట పైకి ఎక్కి దైవ దర్శనం చేసుకున్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఎడ్ల బండ్లు, ఆటోలు, ట్రాక్టర్లలో కుటుంబ సమేతంగా తరలివచ్చి వంట చేసుకున్నారు. అనంతరం స్వామిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. గీసుకొండకు చెందిన ఎంసీపీఐ జిల్లా నాయకుడు కందికొండ కుమారస్వామి ఆధ్వర్యంలో జాతరలో మొదటిసారి ప్రభ బండిని కట్టారు. ఈ ప్రభను గ్రామంలో ఊరేగించి జాతరకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ జిల్లా నాయకుడు కుమారస్వామి పాల్గొన్నారు. గుట్టపై ఆలయ పూజారులు వేదాంతం మురళీకృష్ణ, వెంకటకృష్ణాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పట్టణంలో కేంద్ర బృందం పర్యటన



పరకాలలో మరుగుదొడ్డి గురించి సభ్యులకు వివరిస్తున్న కమిషనర్ జోనా

పరకాల, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్, స్వచ్ఛ పరకాల కార్యక్రమం అమలును బుధవారం కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం సభ్యులు పర్యటించారు. దిల్లీ నుంచి వచ్చిన కేంద్ర ప్రభుత్వ అధికారి అవధ్ యాదవ్‌తోపాటు మరో ముగ్గురు తొలుత నగర పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. ఛైర్మన్ ఎం.రాజభద్రయ్య, కమిషనర్ జోనాతో మాట్లాడిన అనంతరం మాదారం కాలనీలో పర్యటించారు. అక్కడ నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లు, పారిశుద్ధ్యాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. తనకు గుడిసె ఉందని, మరుగుదొడ్డి మంజూరు కాలేదని ఒకరు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ సివిల్ కోర్టు, ఎస్ఆర్ పాఠశాల ఆవరణలో వేర్వేరుగా హరిత హారం కింద నాటిన మొక్కలను కూడా చూశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద తయారుచేసిన భోజనాన్ని పరిశీలించి మెనూ అమలవుతుందా? లేదా? చూశారు. మెనూ ప్రకారమే భోజనం తయారుచేయగా విద్యార్థుల హాజరు సంఖ్యను కూడా బృందం సభ్యులు తెలుసుకున్నారు. పిల్లల కోసం ఏర్పాటుచేసిన మూత్రశాలలను పరిశీలించారు. పూర్తి వివరాలతో బృందం సభ్యులు నివేదిక తయారు చేసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ అధికారులు ఎంకే.జోషి, సుబీర్‌కుమార్, మెప్మా డీఎంసీ రేణుక, ఏడీ ఎంసీ వహీదా, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, మెప్మా ఆర్‌పీలు రమాదేవి, ప్రేమలత, జవాన్లు రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు చేరువగా వైద్య సేవలు



ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న అనూరాధ

కాపులకనపర్తి (సంగెం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు 104 వాహనాల సేవలను పునరుద్ధరిస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో అనూరాధ అన్నారు. బుధవారం స్థానిక కాపులకనపర్తిలో 104 సేవలను ఆమె ప్రారంభించారు. కొంత కాలంగా 104 సంచార వైద్య సేవలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వైద్య సేవలను పునరుద్ధరించామని తెలిపారు. గతంలో 104 వాహనం వెళ్లని గ్రామాలకు సైతం వాహనం వెళ్లి వైద్య సేవలు అందిస్తుందన్నారు. హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి జిల్లాలో సంగెం మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేశారని వెల్లడించారు. త్వరలోనే మండలంలోని 8 గ్రామాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గంగదేవిపల్లిలో అనాథ పిల్లల సానుభూతి దినోత్సవం

గంగదేవిపల్లి(గీసుకొండ), న్యూస్‌టుడే: ఆదర్శగ్రామమైన గంగదేవిపల్లిలో గురువారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు సానుభూతి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఎన్ శ్రీదేవి బుధవారం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఆరు మండలాల నుంచి సుమారుగా 2 వేల మంది బాలవికాస మహిళా పొదుపు సంఘం సభ్యులు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్థ ప్రోగ్రాం అధికారి లత ముఖ్య అతిథిగా పాల్గొని 20 మంది అనాథ పిల్లలకు పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తారన్నారు.

సాంఘిక దురాచారాలపై పోరాటం



గీసుకొండలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

గీసుకొండ, న్యూస్‌టుడే: సాంఘిక దురాచారాలను రూపుమాపటానికి సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారని స్థానిక తహసీల్దార్ జి శ్రీనివాస్ తెలిపారు. కొనాయమాకులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను నిర్వహించారు. సావిత్రి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక సీఐ సంజీవరావు మాట్లాడుతూ విద్య ద్వారానే అసమానతలు తొలగిపోతాయని ప్రపంచానికి తెలిపిన ఆదర్శమూర్తి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం మండల బందెల అరుణ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ అశోక్‌రావు, సంఘం మండల నాయకులు కె శివరాజు, వంశీ, ఎస్ శరత్, కళాశాల అధ్యాపకులు సంధ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ధర్మారం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో బుధవారం స్వేరోస్ సంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు తహసీల్దార్ జి శ్రీనివాస్ బహుమతులను పంపిణీ చేశారు. సంస్థ జిల్లా సంయుక్త కార్యదర్శి వల్లెం శ్రీనివాస్, గ్రామీణ జిల్లా అధ్యక్షుడు పసుల శివ, జోనల్ అధ్యక్షుడు పుల్ల కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, స్వేరోస్ సంస్థ మండల నాయకులు కరుణాకర్, నరసింహ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గొర్రెకుంటలో స్వేరోస్ సంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వేరోస్ సంస్థ జిల్లా నాయకుడు ఇందల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో తరుణి ఛైల్డ్ కేర్ హెగ్డాగాన్ కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు.



పరకాల మండలం నడికూడలో..

స్వేరోస్ ఆధ్వర్యంలో

పరకాల, న్యూస్‌టుడే: పరకాల పట్టణంలో బుధవారం స్వేరోస్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మయూరి గార్డెన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయినులు, ఆయా ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఆ కార్యక్రమానికి ఏసీపీ సుధీంద్ర, సీఐ నర్సింహులు, స్వేరోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రవి, పట్టాభి, జిల్లా కో-ఆర్డినేటర్ జయశ్రీ, ఈస్ట్‌జోన్ అధ్యక్షుడు కిషన్, పరకాల పట్టణ బాధ్యులు డి.వినయ్, ఎస్.రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

నడికూడలో ..

పరకాల, న్యూస్‌టుడే: మండలంలోని నడికూడ జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్టాభి, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సంగాల సుమన్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జి.మహేందర్, సంఘం ఉపాధ్యక్షుడు కొమ్ము అఖిల్, ఉపాధ్యాయులు జయప్రద, పెద్దులు, నర్సయ్య, రాజు, నరేందర్, రాజ్‌మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల చదువుతోనే సమాజం అభివృద్ధి

సంగెం, న్యూస్‌టుడే: బాలికల చదువుతోనే కుటుంబం, తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని స్వేరోస్ జిల్లా ఈసీ సభ్యుడు గద్దల వినోద్ కుమార్ అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా స్వేరోస్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కేకును కోసి విద్యార్థులకు పంపిణీ చేశారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేశారు. మహిళల విద్య కోసం ప్రత్యేకంగా అనేక పాఠశాలలను ప్రారంభించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి నీలిమ, స్వేరోస్ మండల అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, అధికార ప్రతినిధి ఏలియా, సురేష్, రాజు, వంశీ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ సంతృప్తినిచ్చేది ఉపాధ్యాయ వృత్తి



ఉద్యోగ విరమణ పొందిన రాజకుమారితో ఉపాధ్యాయులు

గాడిపల్లి(సంగెం), న్యూస్‌టుడే: సమాజంలోని అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి ఆత్మ సంతృప్తితో కూడుకున్నదని ఖిలావరంగల్ ఎంఈవో వీరభద్రనాయక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన టి.రాజకుమారిని ఆయన శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శేషు, సహాధ్యక్షుడు ఉప్పలయ్య, మండల అధ్యక్షుడు కటకం రఘు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు శిఖం భూములకు హద్దులు కేటాయించాలి

దామెర (శాయంపేట), న్యూస్‌టుడే: మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలోని ఈరాయి చెరువు శిఖం భూములను గుర్తించి హద్దులను ఏర్పాటు చేయాలని సర్పంచి కె.శారద జీవన్‌రావు అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెరువు చుట్టూ ఉన్న రైతులు భూములను ఆక్రమించుకున్నారని, చెరువును ఆనుకుని ఉన్న 37 ఎకరాల అక్రమ లే అవుట్ వెంచర్లు వేశారన్నారు. అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జీవన్‌రావు, నాయకులు చింతం మల్లయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వసంతాపూర్ (శాయంపేట), న్యూస్‌టుడే: వసంతాపూర్‌లోని మొద్దుల చెరువు శిఖం భూములను పరిరక్షించాలని కోరుతూ రైతులు బుధవారం తహసీల్దార్ వెంకటభాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా చెరువు శిఖం భూములు అన్యాక్రాంతమయ్యాయని, కొంతమంది ఆక్రమించుకున్నట్లు తెలిపారు. చెరువు శిఖం భూములను గుర్తించి హద్దులను ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు పాపారావు, వీరస్వామి, వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహపూరిత వాతావరణం

డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్

రైల్వే ఇనిస్టిట్యూట్‌లో డీఆర్‌ఎం ట్రోఫీ ఆరంభం

కాజీపేట టౌన్,న్యూస్‌టుడే : మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు దోహదపడటంతోపాటు ఉద్యోగుల మధ్య స్నేహపూరిత వాతావరణం లభించడానికి ఆస్కారం ఉంటుందని డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ జె.ప్రదీప్‌కుమార్ అన్నారు. రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ వంద ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే ఇనిస్టిట్యూట్ స్థాయి డీఆర్‌ఎం ట్రోఫీ పోటీలను సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్ ఇతర అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇనిస్టిట్యూట్ సెక్రటరీ ఎం.సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి క్రీడల్లో రైల్వే క్రీడాకారుల భాగస్వామ్యం తగ్గిపోకుండా కృషి చేయాలని అందుకు ఇలాంటి పోటీలు తరచు నిర్వహించాలన్నారు. ఉద్యోగుల్లో మానసిక స్థైర్యాన్ని కలిగించేలా క్రీడలు ఏర్పాటు చేసి ఇనిస్టిట్యూట్ అభివృద్ధిలో కార్యవర్గం కీలక పాత్ర పోషిస్తుందని మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్ అన్నారు. ఇనిస్టిట్యూట్‌లో ఈతకొలనును ఏర్పాటు చేయడానికి డీఆర్‌ఎం హామీ ఇచ్చారని త్వరలోనే అమలు చేయడానికి రైల్వే ఇనిస్టిట్యూట్ చొరవ తీసుకుంటుందని యూనియన్ మరో నేత యాదవరెడ్డి తెలిపారు. అనంతరం ఇండోర్‌స్టేడియంలోని బిలియార్డు పోటీలను సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్ ప్రారంభించారు. పది రోజులపాటు నిర్వహించనున్న పోటీలకు క్యారమ్ నుంచి 140 మంది, స్నూకర్స్ 80 మంది, బిలియార్డ్స్ 60 మంది క్రీడాకారులు పాల్గొనడానికి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్టణం, ముంబయి తదితర ప్రాంతాల నుంచి క్రీడాకారులు వచ్చారు. కార్యక్రమంలో డీఎంఈ ఎం.రవికిరణ్, ఏరియా ఆఫీసర్ పూర్ణచందర్‌రావు, ఎస్ఎస్ సుధాకర్, సీసీసీ జోసెఫ్‌కుమార్, కాజీపేట పోలీస్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. అజయ్, ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు పాకా వేదప్రకాశ్, ఇనిస్టిట్యూట్ సంయుక్త కార్యదర్శి పోలేపాక రాజు, కోశాధికారి ఎం.రాజయ్యయాదవ్, అనిల్, ఎస్‌కే.జానీ పాల్గొన్నారు.



ఇండోర్ క్రీడలను ప్రారంభిస్తున్న సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్

నేడు వరంగల్‌కు డీజీపీ రాక

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తరువాత మహేందర్‌రెడ్డి మొదటిసారి వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు వస్తున్నారు. గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి వరంగల్‌కు చేరుకుంటారు. అక్కడ ఆధునిక హంగులతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ గదిని డీజీపీ ప్రారంభిస్తారు. కమిషనరేట్ పోలీసులు అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడి నుంచి డీజీపీ మేడారం వెళ్లే అవకాశముంది. మేడారం వెళ్లి ఇక్కడకు వస్తారా? లేదా ఇక్కడకి వచ్చి మేడారం వెళ్తారా? అనే విషయంపై స్పష్టత లేదు. ఉదయం పూర్తి స్థాయి షెడ్యూల్ తెలుస్తుందని పోలీసు అధికారులంటున్నారు.



డీజీపీ మహేందర్‌రెడ్డి

6న జడ్పీ సర్వసభ్య సమావేశం

జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: వరంగల్ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 6న ఉంటుందని వరంగల్ జడ్పీ సీఈవో విజయ్‌గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో సమావేశం ఉంటుందని చెప్పారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

దేవాదుల ప్రాజెక్టు ఎస్ఈ చిట్టిరావు

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే : ఉద్యోగుల భవిష్యత్తుకు ఇబ్బందికరంగా ఉన్న కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని పునరుద్ధరించి వారి బతుకులకు భరోసా ఇవ్వాలని దేవాదుల ప్రాజెక్టు ఎస్ఈ చిట్టిరావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హన్మకొండలోని చింతగట్టుక్యాంపులోని దేవాదుల ప్రాజెక్టు ప్రధాన కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సమావేశం కందుల జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎస్ఈ చిట్టిరావు ఈనెల 7న సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహిస్తున్న అయుత ధర్మదీక్ష కార్యక్రమ గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పింఛన్ అనేది ఉద్యోగి బతుకుకు భరోసా కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం ఇస్తున్న పాత పింఛన్ విధానం ఉద్యోగులకు మేలు చేసే విధంగా ఉందని తెలిపారు. దాని అమలుకు ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు. టీఎస్ సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల జీవన్‌కుమార్ మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ గత కొంతకాలంగా వివిధ రకాలుగా ఉద్యమాలు చేపట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇంతవరకు స్పష్టమైన నిర్ణయం తీసుకోనందున ఈనెల 7వ తేదీన గజ్వేల్‌లో శాంతియుత మార్గంలో పదివేల మంది ఉద్యోగులు అయుత ధర్మదీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ఈ దీక్షకు ఉమ్మడి జిల్లాలోని ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టుల ఉద్యోగులతోపాటు నీటిపారుదల శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, ఉపాధ్యాయ, ఉద్యోగులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని జీవన్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఉద్యోగ సంఘం నేతలు అన్వర్, రాంబాబు, జ్యోతి, హరికుమార్, మెరుగు శిషగిరి, రఘుపతి, సురేందర్‌రెడ్డి, ఎం.కృష్ణ, టీజీవో, టీఎన్‌జీవోస్ నేతలు కేవీ నరేందర్, రాజమౌళి, ఏ.శ్రీనివాస్, వంశీ, హమీద్, అశోక్, సుధాకర్, రామకృష్ణ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న దేవాదుల ఎస్ఈ చిట్టిరావు

గ్రామాల్లో వసతుల కల్పనే ధ్యేయం

బుధరావుపేట(ఖానాపురం), న్యూస్‌టుడే: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రతి పల్లె సంపూర్ణాభివృద్ధి చెందాలంటే ఆరోగ్యవంతమైన సమాజం రూపుదిద్దుకోవాలని, అందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మిషన్ భగీరథ పథకం పనులు చేస్తోందని పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. రెండో విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా బుధవారం మంగళవారిపేట, గ్రామ పరిధిలోని నాజీతండా, వేపచెట్టుతండా, రేవతండ, భద్రుతండా, కొడ్తిమాట్‌తండా, గొల్లగూడెంతండా, రామలింగయ్యపల్లె, బుధరావుపేట పర్యటించారు. తండాలు, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. గ్రామ కూడళ్లలో మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వారితోనే చెప్పించుకుంటూ పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఆవాసానికి మిషన్ భగీరథ పైపులు ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తామని చెప్పారు. మంగళవారిపేట, తండాలకు పైపులైన్లు వేస్తున్నారన్నారు. కృష్ణానది జలాలను మిషన్ భగీరథకు అనుసంధానం చేస్తూ పరిశుభ్రమైన నీరందించే కార్యక్రమం చురుగ్గా జరుగుతుందన్నారు. మే 31 లోగా అన్ని ఆవాసాలకు కార్యక్రమం చేరుతుందని తెలిపారు. పాకాలకు గోదావరి జలాలు వచ్చాక మంగళవారిపేటలకు ప్రత్యేకంగా పంట కాలువలను ఏర్పాటు చేసి మెట్టసాగుకు నీటిని సమకూర్చుతామని చెప్పారు. అనేక ఏళ్లుగా మంగళవారిపేట గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్న భూపట్టాలు ఇప్పించేందుకు దశలవారీగా కృషిచేస్తానని వివరించారు. రైతులకు ఎకరాకు రూ.4వేలు ఇచ్చే విధంగా న్యాయం చేస్తామన్నారు. మంగళవారిపేట అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. బుధరావుపేట గ్రామాభివృద్ధికి సమగ్ర నివేదికలతో వస్తే నిధులు కేటాయిస్తామన్నారు. మంగళవారిపేటలో అంతర్గత రహదారుల అభివృద్ధికి, బీటీ రోడ్ల నిర్మాణాలకు సీడీపీ నిధులను వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు. బుధరావుపేటలో యాదవ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మంజుల, సుభాన్‌బీ, ఎంపీటీసీ సభ్యులు పూలూనాయక్, తెరాస మండల అధ్యక్షుడు ప్రకాశ్‌రావు, నేతలు వెంకటరెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్‌గౌడ్, శ్రీను, బాలు, పుల్యదూడయ్య, లింగయ్య, మౌలానా, ప్రవీణ్, కేశవులు పాల్గొన్నారు.


మంగళవారిపేటలో బోనం ఎత్తిన పెద్ది సుదర్శన్‌రెడ్డి

మూడేళ్లలో పాకాల నీరందిస్తాం

పాకాల సరస్సు చెంతనే ఉన్నా మంగళవారిపేట గ్రామానికి పాకాల సరస్సు నీరు రావడంలేదని వచ్చే మూడేళ్లలో పాకాల నీటిని మంగళవారిపేట భూములకు అందిస్తానని, గ్రామ రైతులు చిరకాల కోరికను తీరుస్తానని పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం మంగళవారిపేట, బుధరావుపేట, గిరిజన తండాల్లో, మనుబోతుగడ్డల్లో పర్యటించారు. మంగళవారిపేట పరిధిలోని ఏ ఒక్క ఎకరాకు పట్టాలు లేక రుణాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, ఇవి ప్రభుత్వ భూములు కావని వక్ఫ్ భూములుగా ఉన్నా 11 ఏళ్లుగా సాగుచేస్తున్న వారికి ప్రత్యేకంగా పట్టాహక్కులు కల్పిస్తామని తెలిపారు. మంగళవారిపేట, బుధరావుపేట, పోచారం రైతుల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. తండాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి తప్పక నిర్మించుకోవాలని అప్పుడే బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. బుధరావుపేట నుంచి బొజిగెతండా రోడ్డుకు, అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిధులిస్తామన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

నెక్కొండ, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఎస్ఈ శివరాం సూచించారు. నెక్కొండ మండల కేంద్రంలోని సహాయ గణాంక అధికారి ఉప విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. నెక్కొండ, చెన్నారావుపేట, గూడూరు మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రైతులకు నూతన సంవత్సర కానుకగా ప్రవేశపెట్టిన 24గంటల విద్యుత్తు సరఫరాకు ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. వినియోగదారుల సమస్యలు పరిష్కరించుకోవడానికి కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ గణాంక అధికారి అనిల్‌రెడ్డి, నర్సంపేట డీఈ విజయ్, అధికారులు శ్రీధర్, నాగరాజు, రాజ్‌కుమార్, సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శివరాం

సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తిగా తీసుకోవాలి


మాట్లాడుతున్న జితేందర్ మను

దుగ్గొండి, న్యూస్‌టుడే: మహిళా విముక్తికి, మహిళల విద్యావ్యాప్తికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో ముందుకు సాగాలని భారతీయ దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ మను అన్నారు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దుగ్గొండి ఉన్నత పాఠశాల ఆవరణలో 8 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సంఘ సంస్కర్తల జీవిత చరిత్రపై బుధవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ మను ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు దేవేందర్ అధ్యక్షత వహించారు. బహుజనోద్ధరణకు కృషి చేసిన మహానుభావులు, సాంఘిక సంస్కర్తల జీవితాలను చిన్నవయసులో ఉన్న విద్యార్థులకు తెలియజేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, సభ్యులు రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అజీజ్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆమ్రపాలి, తదితరులు

వరంగల్ వ్యవసాయం,న్యూస్‌టుడే : హన్మకొండలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల తెలంగాణ వ్యవసాయాధికారుల అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ ప్రతినిధులు రూపొందించిన 2018 సంవత్సర డైరీ, క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి, వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల వ్యవసాయాధికారి ఉషలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ అధికారుల సంఘం రూపొందించిన డైరీ అధికారులకు, ఉద్యోగులకు మార్గదర్శిగా ఉంటుందన్నారు. వ్యవసాయానికి సంబంధించిన పూర్తి సమాచారంతో రూపొందించినందుకు సంఘం నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా తెలంగాణ వ్యవసాయాధికారుల సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రూరల్ జిల్లా అధ్యక్షుడు విజయచంద్ర, అసోసియేట్ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంఘం ప్రతినిధులు లక్ష్మారెడ్డి, రాజ్‌కుమార్, ఆఫీజ్‌పాషా, రవీందర్, సారంగం తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తిదారులకు పింఛన్ అందించాలి

రూరల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : మాదిగ కుల వృత్తిదారులకు రూ.2 వేల పింఛన్ అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (తెలంగాణ రాష్ట్రం) రూరల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి యాకయ్య డిమాండ్ చేశారు. బుధవారం బాలసముద్రంలోని ఏకశిల పార్కు నుంచి రూరల్ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు ప్రకటనలో తెలిపారు. డప్పు కళాకారులు, చెప్పులు కుట్టే వారికి పింఛన్ అందించాలన్నారు. అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. దళితులకు మూడెకరాల భూమి, రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు గ్రామ గ్రామానికి చెందాలన్నారు. కార్యక్రమంలో దూడల సాంబయ్య, పొలిశెట్టి ప్రతాప్, సుదర్శన్, మహాలక్ష్మి, చిన్నస్వామి, భిక్షపతి తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.



నేటి చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
	కిలో వెల రూపాయలలో	
ఫారం	90	88
హోల్‌సేల్	-	-
లైవ్ రిటైల్	112	108
డ్రెస్డ్ స్కిన్‌తో	162	157
స్కిన్‌లెస్	185	184

సుగుణ : 93479 48884, 93464 02116
వెన్‌కాబ్ : 98492 19870 న్యూస్‌టుడే, కాజీపేట

ప్రతి నెల 15వ తేదీ వరకు బియ్యం పంపిణీ

రూరల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఇక నుంచి ప్రతి నెలా 15వ తేదీ వరకు రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయనున్నట్లు గ్రామీణ జిల్లా పౌర సరఫరాల అధికారి పీటర్ పేర్కొన్నారు. కమిషనర్ పౌర సరఫరాల శాఖ హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు గడువు పొడిగించామన్నారు. ఈ మార్పు జనవరి నుంచి అమలులోకి వస్తుందన్నారు. కార్డుదారులు, డీలర్లు ఈ విషయాన్ని గమనించాలని ఆయన పేర్కొన్నారు.

బ్యాంకు ఖాతాల్లో రాయితీ జమ

రూరల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : వరంగల్ గ్రామీణ జిల్లాలో 2015-16 ఆర్థిక సంవత్సరానికిగాను మార్జిన్ మనీ, రాజీవ్ అభ్యుదయ యోజన పథకం ద్వారా రుణాలు మంజూరై, నాన్ ఆపరేటివ్ ఎస్‌బీ ఖాతా సమర్పించిన వారికి బీసీ కార్పొరేషన్ హైదరాబాద్ నుంచి లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా రాయితీ జమ చేశారు. ఈ విషయాన్ని గ్రామీణ జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నరసింహస్వామి ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు తమ బ్యాంకులను సంప్రదించి రాయితీ పొందగలరని ఆయన పేర్కొన్నారు.

ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలి

నల్లబెల్లి, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికత చింతన కలిగి ఉండాలని త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. రామానుజాచార్య వైభవ ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక రామాలయంలో బుధవారం భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని సూచించారు. పలు నైతిక, ఆధ్యాత్మిక విలువలను కథలు, పద్యాల రూపంలో వివరించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో ఏర్పాటు చేసే 216 అడుగుల పంచలోహ రామానుజ విగ్రహం ప్రతిష్ఠించనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో భక్తులు నీల శ్రీనివాస్, పడాల మురళీధర్‌రావు, నరహరి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా లోకానికి ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే

జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి

గీసుకొండ, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం ఎనలేని కృషి చేసి మహిళా లోకానికే ఆదర్శమూర్తిగా నిలిచారని జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణరెడ్డి తెలిపారు. సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవం సందర్భంగా పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులను బుధవారం డీఈవో ఘనంగా సన్మానించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్న అన్ని రుగ్మతలకు విద్యే పరిష్కారమన్నారు. ఈ విద్యా సంవత్సరంలో గ్రామీణ జిల్లా పదో తరగతిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం రావడానికి అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయినులను సన్మానించినందుకు మండల శాఖను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఉండ్రాతి సుజన్‌తేజ, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లె ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పెద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మంగ రాజన్న, రాష్ట్రబాధ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రకాశం, సుమాదేవి, ఉషారాణి, పల్లె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రైతులకు రాయితీపై టార్పాలిన్లు

13 వరకు దరఖాస్తులకు గడువు

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే : వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల పరిధిలోని ఉద్యాన శాఖ రైతులకు 50 శాతం రాయితీపై టార్పాలిన్లను సరఫరా చేస్తున్నట్లు ఈ జిల్లాల ఉద్యాన, పట్టు శాఖ అధికారి సునీత తెలిపారు. బుధవారం హన్మకొండలోని ఉద్యాన పట్టు శాఖ ప్రధాన కార్యాలయంలో సునీత రాయితీ వివరాలను వెల్లడించారు. పంట ఉత్పత్తులను కల్లాలు, ఇంటి ఆవరణం, పంట పొలాల్లో ఆరబెట్టుకునేందుకు టార్పాలిన్లు ఉపయోగపడతాయన్నారు. వీటిలో ఆరబెట్టిన పంట ఉత్పత్తులు చెత్తాచెదారం లేకుండా నాణ్యతతో ఉంటాయని ఆమె వివరించారు. ప్రధానంగా పండ్లు, కూరగాయలు, మిరప, పసుపు, పూలు తదితరాలు టార్పాలిన్లలోనే విధిగా ఆరబెట్టుకుంటేనే నాణ్యత దెబ్బతినకుండా ఉంటాయని మార్కెట్‌లో ధర పలుకుతుందని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం రాయితీపై సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ రూరల్ జిల్లాకు 1020 టార్పాలిన్లు, అర్బన్ జిల్లాకు 900 టార్పాలిన్లు ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. ఒక టార్పలిన్ పూర్తి ధర రూ.2500లు కాగా ఇందులో ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తుందన్నారు. ఇందుకు ప్రభుత్వం రూ.24 లక్షల నిధులను కేటాయించినట్లు సునీత వివరించారు. మిగతా సగమంటే రూ.1250లు రైతు తన వాటా కింద చెల్లించి టార్పాలిన్లు తీసుకుపోవాల్సి ఉంటుంది. టార్పాలిన్లు కావల్సిన రైతులు ఈనెల 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా టార్పాలిన్ కావాల్సిన రైతు పొలం పట్టాదారు పాసు పుస్తకం జిరాక్సు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసు పుస్తకం జిరాక్సు, కుల ధ్రువీకరణ పత్రంతోపాటు రూ.1250 డీడీ తీసి దరఖాస్తుతో అందించాలని సునీత సూచించారు. ముందుగా దరఖాస్తులు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు.

స్టీరింగ్ పట్టిన స్త్రీమూర్తులు..!



కారు నడపడంలో శిక్షణ

లైసెన్సులు తీసుకోవడంలో ఆసక్తి

గత అయిదేళ్లలో వరంగల్ రవాణా శాఖ కార్యాలయం నుంచి లైట్ మోటారు వెహికల్, ద్విచక్ర వాహనాల లైసెన్సులు పొందిన మహిళలు

2013	2014	2015	2016	2017
1093	2294	1971	2010	2580

మోటార్ సైకిల్ (గేర్‌తో), స్కూటర్, మోపెడ్ లైసెన్సుదారుల సంఖ్య గత మూడేళ్లలో **47,575**

ట్రాక్టర్ లైసెన్సులు **2396**

హెవీ మోటారు వెహికల్స్ (బస్సులు, లారీలు, బుల్‌డోజర్లు తదితర వాహనాలు) **503**

నగరంలో పెరుగుతున్న మహిళా చోదకులు

న్యూస్‌టుడే, చార్‌బౌళి (కాశీబుగ్గ)

రాత్రిపూట ఇళ్ల ముంగిట ముగ్గులు వేసిన చేతులతో రాత్రి బడికి వెళ్లిన మహిళలు అక్షరాలు దిద్దారు. వంటింటికే పరిమితమైన అమ్మలు అక్షరయజ్ఞంలో భాగమయ్యారు. ఇదంతా గతం. ఇప్పుడు ట్రెండ్ మారింది. అమ్మలు కారు స్టీరింగ్ పట్టి రయ్‌మని వరంగల్ రహదారులపై దూసుకుపోతున్నారు. ఇంటి నుంచి బయటికి వెళ్లే పనుంది.. ఇంట్లో కారుంది.. డ్రైవర్ విధులకు రాకపోతే పరిస్థితి ఏంటి? భర్తకు వ్యాపారం, ఉద్యోగంలో తీరిక లేకుండా ఉంటే ఏంటి? కొడుకు కోసం ఎదురుచూసినా కళాశాల నుంచి అనుకున్న సమయానికి ఇంటికి రాకపోతే ఎలా..? ఈ ప్రశ్నలన్నింటికి అమ్మలు తమకు తాముగా పరిష్కారం కోసం అన్వేషించారు. తామే స్టీరింగ్ పట్టాలని నిర్ణయించారు. ఈ ఐడియా బాగుందని కారు నడపడంలో మెలకువలు నేర్చుకున్నారు. ఎవరో వస్తారని, కారు నడుపుతారని ఎదురుచూడకుండా ఇంటి అవసరాలు తీర్చేందుకు ఖాళీ సమయాల్లో కారు నడపంలో నైపుణ్యం సాధించారు. స్వయంగా కారునడుపుతూ బజారుకెళ్లి ఇంటి పనులను పూర్తి చేసుకోవడానికే అమ్మలు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇదీ నయా వరంగల్‌లో మారుతున్న ట్రెండ్‌కు నిదర్శనం.

వయుసుతో సంబంధం లేకుండా..

వరంగల్ నగరంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అమ్మలు మారుతున్నారు. ఇంట్లో ఖాళీగా కూర్చోకుండా కాస్త సమయం దొరికినా ఏదో ఒక రంగంలో ప్రతిభను మెరుగుపర్చుకునేందుకు సమయాన్ని వెచ్చిస్తున్నారు. అలా కొందరు కారు నడపడంలో శిక్షణ పొందుతున్నారు. మూడు పదుల వయసు అమ్మ నుంచి ఆరుపదుల వయసున్న అమ్మమ్మ, బామ్మ వరకు పలువురు కారు నడపడంలో మెలకువలు నేర్చుకుంటున్నారు. గతంలో కాలినడకనో, ఆటోలోనో ప్రయాణిస్తూ పాట్లు పడే రోజులకు స్వస్తి చెబుతూ ఇంట్లో అందుబాటులో ఉన్న కారులోనే కొందరు మార్కెట్‌కు వెళ్తుండగా, పిల్లల అలసరాలు తీర్చేందుకు ఇంకొందరు స్టీరింగ్ పడుతున్నారు. తద్వారా ఇంటి అవసరాలకు ఇతరులపై ఆధారపడకుండా పరిస్థితిని చక్కబెడుతున్నారు.

పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లేందుకు..



– కొట్టూరి రజితాదేవి, ఎంఏ ఆంగ్లం, బీఈడీ

నాకు ఇద్దరు అమ్మాయిలు. పెద్దపాప ఎనిమిదో తరగతి, చిన్నపాప ఐదో తరగతి చదువుతున్నారు. మా పిల్లలను పాఠశాలకు తీసుకువెళ్లడానికి నేను కారు నేర్చుకుంటున్నా, వాళ్లు రోజు ఆటో, లేదా పాఠశాల బస్సులో వెళ్లడం వల్ల ఒక్కోసారి సమయానికి ఇంటికి రావడం ఆలస్యం అవుతోంది. ఇంట్లో వారు ఉండేది తక్కువ సమయమే.. అందుకే నేనే కారు నేర్చుకుంటే ఎలా ఉంటుందని అనుకుని మా వారితో చెబితే ఆయన అంగీకరించారు. నెల రోజులుగా కారు నడపడంలో శిక్షణ తీసుకుంటున్నా. శిక్షణ పూర్తికాగానే పిల్లలిద్దరినీ రోజూ పాఠశాలకు తీసుకెళ్లి సాయంత్రం తీసుకొస్తా. ప్రత్యేకంగా పిల్లల కోసమే నేను స్టీరింగ్ పట్టా.

మనవరాలిని కారులో తిప్పాలని..



– పాపని విజయ, గృహిణి

నేను చదువుకున్నది ఏడో తరగతి. మా ఆయన మార్కెట్లో పత్తి వ్యాపారం చేస్తారు. నాకు ముగ్గురు అబ్బాయిలు. గతంలో బైక్ నడపడం నేర్చుకున్నా, మా పెద్దబ్బాయి హైదరాబాద్ విమానాశ్రయంలో ఉద్యోగం చేస్తాడు, రెండోవాడు జర్మనీలో ఉంటాడు. చిన్నవాడు పుణేలో ఉంటాడు. మా పెద్దబ్బాయికి మూడేళ్ల వయసున్న కూతురు వైశాలి ఉంది. మనవరాలు వరంగల్‌కు వచ్చినప్పుడు నానమ్మ నీకు కారు నడపం రాదా అని ప్రశ్నించింది. ఆ ప్రశ్నే నాలో పట్టుదలను పెంచింది. మనవరాలిని కారులో తిప్పాలని అనుకుని మూడు వారాలుగా కారు నడపడంలో శిక్షణ పొందుతున్నా. చక్కగా వరంగల్ పుర వీధుల్లో మనవరాలిని సెలవు రోజుల్లో కారులో తిప్పేందుకు తర్ఫీదు పొందుతున్నా.

షాపింగ్, ఇంటి అవసరాల కోసం..



– వోడపల్లి స్రవంతి, గృహిణి

మాకు ఇద్దరు పిల్లలు, పాప రెండో తరగతి చదువుతోంది. బాబుకు రెండు సంవత్సరాలు. మా వారు ఉద్యోగం చేస్తారు. ఆరు నెలల క్రితం కారు కొన్నాం. ఆయన ఇంట్లో ఉంటే కారులో అందరినీ బయటికి తీసుకెళతారు. ఆయన బిజీగా ఉంటే కారు ఇంట్లో ఉన్నా, నడిపేవారు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే మా అత్తమ్మ, పిల్లలతో కలిసి షాపింగ్ చేయడం, ఇంటి అవసరాల కోసం కారు నడపాలని అనుకున్నా. ఈ విషయం మా వారికి చెబితే మంచి నిర్ణయమని డ్రైవింగ్ శిక్షణకు పంపించారు. 25 రోజులుగా శిక్షణ పొంది కారును నడపం నేర్చుకున్నా. పిల్లలను సైతం కారులో అలా తీసుకెళ్లాలన్న నా కోరిక నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉంది.

ఓపిగ్గా నేర్చుకుంటున్నారు..



– ఇమ్రాన్, శిక్షకుడు

నేను ఎనిమిదేళ్లుగా కారు డ్రైవింగ్‌లో శిక్షకుడిగా పనిచేస్తున్నాను. గతంలో ఓ కంపెనీలో శిక్షణ ఇచ్చేవాడిని, మూడేళ్లుగా సొంతంగా డ్రైవింగ్ స్కూలును నిర్వహిస్తున్నాను. గతంలో ప్రభుత్వ ఉద్యోగులు, మగవాళ్లు మాత్రమే కారు నేర్చుకునేవారు. ఆ తరువాత పరిస్థితులు మారాయి. యువకులు నేర్చుకున్నారు. ఇప్పుడు కారు సులభంగా, చౌకగా మారడంతో ఇంటింటా పాత, కొత్త కార్లు దర్శనమిస్తున్నాయి. దీంతో గృహిణిలు కారు నడపడంలో శిక్షణ కోసం వస్తున్నారు. యువకులు, యువకుల కంటే గృహిణిలు కారు నడపడంలో శిక్షణ తీసుకునే సమయంలో చాలా ఆసక్తిని చూపుతున్నారు. ఓపిగ్గా నేర్చుకుంటున్నారు. పట్టుదలతో నేర్చుకుని పద్ధతిగా నడుపుతున్నారు. తొందరగా కారు నడపడం నేర్చుకోవాలనే వారి ఉత్సాహాన్ని చూస్తుంటే నాకే ఆశ్చర్యం వేస్తోంది.

విద్యార్జనలో ధనార్జన





పాఠశాలలో వాజ్‌లైన్ తయారీలో విద్యార్థినులు

● పని విద్యలో రాణిస్తున్న విద్యార్థులు

● స్వయం ఉపాధికి అడుగులు

● కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలలో ప్రయోగాత్మక కార్యక్రమం

పాఠశాలలో నేర్పుతున్నవి ఇవే

- చాక్ పీస్ (సుద్దముక్క)ల తయారీ
- క్రాక్ క్రీమ్
- చాకోలెట్లు
- హెర్బల్ షాంపులు
- పుష్పగుచ్ఛాలు
- వేజిలైన్
- డిటర్జంట్ పౌడర్
- కాలుష్య రహిత పేపర్ బ్యాగులు
- ఫినాయిల్
- ఐస్‌క్రీమ్
- వైవిధ్యమైన గాజులు, కర్ణాభరణాలు
- పనికిరాని వస్తువులతో అందమైన అలంకరణ వస్తువుల తయారీ

చదువంటే పాఠ్య పుస్తకాలలోని విద్య మాత్రమే కాదు. ఒక మనిషి జీవించడానికి, వృద్ధిలోకి రావడానికి, సామాజిక సంస్కరణలకు వారధి. సాధారణ విద్యతో విజ్ఞానం వస్తుంది కాని, ఉపాధికి పూర్తిస్థాయిలో భరోసా ఉండదు. భవిష్యత్తుకు భద్రత, ఉపాధినిచ్చేవి కుటీర పరిశ్రమలేనని నమ్మిన వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల పని విద్య విభాగం ఉపాధ్యాయురాలు విద్యార్థులకు వివిధ అంశాల్లో వృత్తి నైపుణ్యాన్ని నేర్పుతున్నారు.

న్యూస్‌టుడే, కరీమాబాద్

విద్యార్థి దశలో చదువుతో పాటు సంపాదనపై వారికి అవగాహన కల్పిస్తున్నారు. వారితో ప్రత్యేకంగా సౌందర్య, అలంకరణ, వినియోగ వస్తుత్పత్తులను తయారుచేయించి వ్యాపారం చేసేలా ప్రోత్సహిస్తున్నారు. చదువుతో పాటు స్వయం ఉపాధి పొందేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. కరీమాబాద్ స్టూడెంట్స్ ప్రొడక్ట్ (కేఎస్‌పీ) బ్రాండ్ పేరుతో ఉత్పత్తులను తయారుచేస్తూ రాష్ట్రంలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.

పని విద్యలో రాణిస్తున్నారు: వరంగల్ నగరంలోని కరీమాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని విద్యా విభాగం ద్వారా ఉపాధ్యాయురాలు కలువల కరుణ విద్యార్థులకు వివిధ వస్తుసామగ్రి తయారీలో శిక్షణ ఇస్తున్నారు. వారితో పాఠశాలలో ఉత్పత్తులను తయారుచేయిస్తూ భవిష్యత్తుకు భరోసానిస్తున్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, క్రమశిక్షణ, విలువలతో కూడిన నైపుణ్యాలను పెంపొందిస్తున్నారు. పాఠశాలలోని 8, 9 తరగతుల విద్యార్థినులను ఎంపికచేసి వారికి వివిధ రకాల ఉత్పత్తులను ఎలా తయారుచేయాలో అవగాహన కల్పిస్తున్నారు. వారు తయారుచేసిన వస్తువులను విక్రయించడం ద్వారా ఉపాధి పొందేలా చూస్తున్నారు. సెలవు రోజుల్లో విద్యార్థులు ఇళ్లలో తయారుచేస్తూ తల్లిదండ్రులతో పాటు స్థానికులను ఆశ్చర్యపరుస్తున్నారు.

కేఎస్‌పీ పేరిట తయారీ.. : ఉపాధ్యాయురాలు కరుణ పాఠశాల విద్యార్థులతో తయారుచేయిస్తున్న వస్తువులకు పాఠశాల పేరునే బ్రాండ్‌గా చెబుతూ మార్కెటింగ్ చేస్తున్నారు. ప్రస్తుత శీతాకాలంలో అన్ని వయసుల వారికీ ఉపయోగపడే వేజిలైన్‌ను తయారు చేస్తున్నారు. అలాగే ఈ సీజన్‌లతో కాళ్ల పగుళ్లతో ఎక్కువ మంది బాధపడుతుంటారు. ఆయా పగుళ్లకు రాసుకునే లేపనం క్రాక్ కీమ్ తయారీపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ రెండు వస్తువులను చిన్న ప్లాస్టిక్ డబ్బాలలో ప్యాక్‌చేసి దానిపై కేఎస్‌పీ అనే స్టిక్కర్ అంటించి పేరొందిన కంపెనీల ఉత్పత్తుల్లా కొత్త రూపాన్ని తీసుకొచ్చారు.

తయారీ విధానం ఇలా

క్రాక్‌క్రీమ్: మార్కెట్‌లో లభించే ఆవనూనె, తేనేపట్టు మైనం, పచ్చకర్పూరంతో క్రాక్ క్రీమ్ తయారుచేశారు. 100 గ్రాముల ఆవనూనె, 50 గ్రాముల తేనేపట్టు మైనం, 50 గ్రాముల పచ్చకర్పూరం కొనుగోలు చేశారు. ముందుగా ఆవనూనెను వేడిచేసి అందులో మైనం చేర్చారు. పచ్చకర్పూరం అందులో వేసి ముద్దలా తయారుచేసి బాగా కలపడం ద్వారా క్రాక్ క్రీమ్ సిద్ధమైంది. దీనికి సహజసిద్ధమైన రంగులను అద్దారు.

వాజ్‌లైన్: 200 గ్రాముల పెట్రోలియం జెల్లీ, 50 గ్రాముల ప్యారాఫిన్ మైనం, 50 గ్రాముల ఫుడ్‌కలర్, సువాసనకు పెర్ఫ్యూమ్ కలిపి దీన్ని తయారుచేశారు. పెట్రోలియం జల్లీని వేడిచేసి పూర్తిగా కరిగాక అందులో ప్యారాఫిన్ మైనం వేసి, ఫుడ్ కలర్స్, పర్ఫ్యూమ్‌లను కలపడం ద్వారా వాజ్‌లైన్ తయారైంది.

పై మోతాదుల్లో ముడి సరకును తీసుకుని తయారుచేసిన క్రీమ్ 250 గ్రాములవుతుంది. దీన్ని పది గ్రాములకు ఒక డబ్బాలో వేసి మార్కెటింగ్ చేస్తున్నారు. మార్కెట్‌లో ఇది రూ.20 చొప్పున విక్రయమవుతోంది.

తయారు చేసినవన్నీ విక్రయం: పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన వాజ్‌లైన్, క్రాక్ క్రీమ్ ఉత్పత్తులను స్థానికంగా విక్రయిస్తున్నారు. వందల్లో పెట్టుబడితో వేలల్లో సంపాదించవచ్చని విద్యార్థులు నిరూపించారు. ఇటీవల పాఠశాలలో నిర్వహించిన క్రాఫ్ట్ మేళా కార్యక్రమానికి హాజరైన అతిథులకు తాము తయారుచేసిన ఉత్పత్తులను అందించి విద్యార్థులు అభినందనలు అందుకున్నారు.

4 రోజుల్లో వాజ్‌లైన్ తయారీ



– ఎం.చందన, 8వ తరగతి

వాజ్‌లైన్ తయారీని నేర్చుకోవడానికి నాలుగు రోజులు పట్టింది. ఇప్పుడు స్వతహాగా తయారు చేయగలను. అలా తయారుచేసి మా ఇంటి వద్ద చాలా మందికి అందించాను. అంతా బాగుందని అభినందించారు. భవిష్యత్తులో ఇది నాకు ఆసరాగా ఉంటుందని అనుకుంటున్నాను.

శీతాకాలంలో ఉపయోగపడుతోంది



– జి.రజని, 8వ తరగతి

నేను తయారుచేసిన వాజ్‌లైన్ ప్రస్తుత శీతాకాలంలో ముఖం, కాళ్లు చేతులకు రాసుకోవడడానికి బాగా ఉపయోగపడుతోంది. కాలి పగుళ్లకు చాలా కూడా ఎంతో ఉపయోగపడుతోంది. మా అమ్మానాన్న నన్ను అభినందించారు. మంచి పని నేర్చుకున్నావన్నారు. భవిష్యత్తులో మరిన్ని వస్తువుల తయారీని నేర్చుకోవాలని ఉంది.

క్రాక్ క్రీమ్ తయారీ నేర్చుకున్నా..



– అశ్విని, 8వ తరగతి

మా టీచర్ కొత్త ఉత్పత్తుల తయారీపై ఇచ్చిన శిక్షణలో క్రాక్ క్రీమ్ తయారీపై శిక్షణ పొందాను. అది ఈ కాలంలో కాళ్లు పగుళ్లకు బాగా పనిచేస్తోంది. మార్కెట్‌లో దొరికే క్రాక్ క్రీమ్ కంటే బాగుంది. భవిష్యత్తులో పలు వస్తువుల తయారీకి పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఉంది.

ప్రతి నెలా ఒక ఉత్పత్తి



– కలవల కరుణ, క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు

పనిరాని వస్తువులు, కాగితాలతో వస్తువుల తయారీపై శిక్షణ ఇచ్చినప్పుడు విద్యార్థులలో సృజనాత్మకత వెలుగులోకి వచ్చింది అప్పుడే వారికి ఇళ్లలో తయారు ఉపయోగించే వస్తువుల తయారీపై శిక్షణ ఇవ్వాలని అనుకున్నాను. వారు కూడా బాగా నేర్చుకుంటున్నారు. భవిష్యత్తులో ప్రతినెల ఒక ఉత్పత్తిని తయారు చేయాలని అనుకుంటున్నాను. ప్రభుత్వం మాకు కొద్దిగా ప్రోత్సాహంకల్పిస్తే మరింత ఎక్కువ మంది పిల్లలకు ఈ విద్యను అందించడానికి కృషిచేస్తాను.



సూర్యుడే చంద్రుడయ్యాడు.. పొద్దెక్కినా రానన్నాడు..!

ఉదయభానుడు చంద్రునిలా మారాడు. బారెడు పొద్దెక్కినా బయటికి రానన్నాడు. బద్ధకంగా.. ఒళ్లు విరుచుకుంటూ రానని.. రాలేనని మెల్ల మెల్లంగ వచ్చిండు.. ఓరుగల్లు నగరాన్ని బుధవారం ఉదయం మంచు కమ్మేసింది. నగరంలోని ఏ ప్రాంతం నుంచి చూసినా సూర్యుడి కనిపించని పరిస్థితి నెలకొంది. మంచు దట్టంగా పరుచుకుని ఉదయం 10 గంటల వరకు నగరవాసుల్ని బంధించింది. ఆరోగ్యం కోసం రోజూ నడక సాగించే వాకర్స్ చల్లని ప్రకృతి రమణీయతను ఆస్వాదించారు. ఉదయం 8 గంటల సమయంలో వాహనాలకు హెడ్‌లైట్లు వేసుకొని వెళ్లాల్సి వచ్చింది. నగరంలోని వివిధ ప్రాంతాలల్లో మంచుదుప్పటి కప్పుకున్న నగరంలో తీసిన చిత్రాలివి....

చిత్రాలు: ఆవుల సంపత్



ఎన్‌ఐటీ సమీపంలో ఇలా..



కాజీపేట వంతెనపై 10 గంటల సమయంలో...

రాటుదేలుతున్నారు

స్టేషన్‌ఘన్‌పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో క్రీడా శిక్షణ

న్యూస్‌టుడే, స్టేషన్‌ఘన్‌పూర్

వారంతా జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇప్పటికే తమను నిరూపించుకున్నారు. త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించే అంతర గురుకుల కళాశాలల స్థాయి పోటీల్లో రాణించేందుకు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో కఠోర సాధన చేస్తున్నారు. పూర్వ వరంగల్, కరీంనగర్, అదిలాబాద్ తదితర జిల్లాల నుంచి ఎంపికైన మెరికల్లాంటి 66 మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. 21, డిసెంబర్, 2017న ప్రారంభమైన ఈ శిబిరం జనవరి 8 వరకు కొనసాగనుంది. క్రిస్మస్ సెలవులు, నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటూ పోటీలకు సన్నద్ధమవుతున్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో కబడ్డీలో శిక్షణ

ఐదు కేంద్రాల్లో..: ఇరవై రోజుల ఈ శిబిరంలో కబడ్డీ, హ్యాండ్‌బాల్, టెన్నికాయిట్ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. నిత్యం ఉదయం 6 నుంచి 9 వరకు, 10.30 నుంచి 11.30 వరకు, సాయంత్రం 3.30 నుంచి 6.30 వరకు సాధన కొనసాగుతుంది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆదేశానుసారంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో శిక్షణ నడుస్తుంది. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహిస్తున్న శిబిరానికి రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన విద్యార్థులు వచ్చారు. హైదరాబాద్‌లో జనవరి 10, 11, 12 తేదీల్లో అంతర సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలు వీరు పాల్గొంటారు.

పోలీస్ అధికారి కావాలన్నదే ధ్యేయం: మధు, 8వ తరగతి, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, స్టేషన్‌ఘన్‌పూర్



మాది వరంగల్‌లోని రంగశాయిపేట. తల్లిదండ్రులు రవి, పూర్ణ. నాన్న వరంగల్ మార్కెట్‌లో హమాలీగా పనిచేస్తున్నారు. ఇక్కడి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఐదో తరగతిలో చేరా. రెండేళ్లుగా టెన్నికాయిట్ ఆడుతున్నా. కళాశాల పీడీ ప్రోత్సాహంతో నైపుణ్యం సాధించా. ఇక్కడి శిక్షణ శిబిరంలో రోజూ శిక్షణ తీసుకుంటున్నా. 2016, 2017లో నిజామాబాద్, హైదరాబాద్‌ల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రజత, కాంస్య పతకాలు సాధించా. 2017 ఆగస్టులో కేరళలో నిర్వహించిన జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో రజతం సాధించా. భవిష్యత్తులో ఐపీఎస్ అధికారి అవుతా.

జాతీయ జట్టుకు ఆడాలన్నదే ధ్యేయం: లక్ష్మణ్, ఇంటర్ ద్వితీయ సంవత్సరం, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, అసిఫాబాద్



తల్లిదండ్రులు లక్ష్మి, గంగన్న. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం దేవునూరు స్వగ్రామం. వ్యవసాయమే జీవనాధారం. ఏడో తరగతి నుంచే హ్యాండ్‌బాల్ ఆడుతున్నా. గోల్ కీపర్‌గా నైపుణ్యం సాధించా. ఏడుసార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. 2014, 2015, 2016ల్లో వరుసగా నిజామాబాద్, వరంగల్, హైదరాబాద్‌ల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడాను. 2016లో హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించా. జాతీయ జట్టుకు ఆడాలన్నదే ధ్యేయం.

ప్రొకబడ్డీ జట్టుకు ఆడుతా: సాయికుమార్, ఇంటర్ ద్వితీయ సంవత్సరం, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, మరిపెడ



మాది కేసముద్రం మండలం ఇనుగుర్తి. తల్లిదండ్రులు పున్నమ్మ, రాములు. వ్యవసాయమే జీవనాధారం. మరిపెడ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఐదో తరగతిలో చేరినప్పటి నుంచే కబడ్డీపై ఆసక్తి కల్గింది. పాఠశాలలో శిక్షణ ఇవ్వడంతో నైపుణ్యం సాధించా. ఇప్పటి వరకు మూడుసార్లు జాతీయస్థాయి కబడ్డీ పోటీలు పాల్గొన్నాను. 2015లో హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ పోటీల్లో ఆడాను. 2016లో పంజాబ్, 2017లో హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించాం. ప్రొకబడ్డీ జట్టుకు ఎంపికై ఆడాలన్నది ధ్యేయం.

హ్యాండ్‌బాల్ ఆటంటే ప్రాణం: అరవింద్, ఎనిమిదో తరగతి, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, జాకారం



స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపూర్. అమ్మానాన్నలు మొగిలి, సుజాత. వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆరో తరగతి నుంచే హ్యాండ్‌బాల్‌పై మక్కువ ఏర్పడింది. రెండు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. 2017 అక్టోబర్‌లో కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి కాంస్యం సాధించా. అదే సంవత్సరం నవంబర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించా. 2017 నవంబర్‌లో రాజస్థాన్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ఆడాను. భవిష్యత్తులో ఐపీఎస్ అధికారి అవుతా.



కళాశాలలో హ్యాండ్ బాల్‌లో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

ఓవరాల్ ఛాంపియన్ సాధించేలా తర్ఫీదు: శ్రీనివాస్, జోనల్ క్రీడల సమన్వయకర్త,వరంగల్

2015-16, 2016-17 సంవత్సరాల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర సంక్షేమ గురుకుల విద్యా సంస్థల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల జట్లు రెండుసార్లు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. త్వరలో నిర్వహించే పోటీల్లోనూ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించాలనే ధృడ సంకల్పంతో తర్ఫీదు ఇస్తున్నాం. ముగ్గురు పీడీలు, నలుగురు పీఈటీలు ఇందుకోసం శ్రమిస్తున్నారు.

ఉదయమే ప్రారంభం: కిషన్, పీడీ, స్టేషన్‌ఘన్‌పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల

డిసెంబర్ 21 నుంచి సొంత పనులు మానుకుని, సెలవులు కూడా తీసుకోకుండా క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాం. రోజూ ఉదయం 6 గంటలకే శిక్షణను ప్రారంభిస్తున్నాం. పతకాలు సాధించేలా తీర్చిదిద్దుతున్నాం.

ప్రియుడితో కలిసి భర్తను హత్యచేసిన భార్య

కురవిలో కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి



నిందితులను చూపుతున్న పోలీసులు

బలపాల(కురవి), న్యూస్‌టుడే: భర్తను హత్య చేసి అనుమానం రాకుండా చిత్రీకరించిన కేసును పోలీసులు ఛేదించారు. తాళి కట్టిన భర్తను మద్యం తాగించి, రాత్రి ప్రియుడితో కలిసి పథకం ప్రకారం హత్య చేసినట్లు ఎస్పీ కోటిరెడ్డి వెల్లడించారు. మహబూబాబాద్ ఎస్పీ కోటిరెడ్డి బుధవారం కురవి పోలీసు స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు... కురవి మండలం బలపాల శివారు లింగ్యాతండాకు చెందిన బానోతు రవి(34)కి సునీత, ప్రమీల ఇద్దరు భార్యలు ఉన్నారు. ముగ్గురు కలిసి గత కొన్నేళ్లుగా బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటూ హోటళ్లలో పని చేస్తూ జీవిస్తున్నారు. పెద్ద భార్య సునీత పనిచేస్తున్న హోటల్‌లో వంట మాస్టార్‌గా పని చేస్తున్న ఒడిశాకు చెందిన సిరాజ్ అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. క్రమంగా వారిద్దరి మధ్య వివాహేతర సంబంధానికి దారితీసింది. సునీత తన ప్రియుడు సిరాజ్‌తో తరచుగా చరవాణిలో మాట్లాడుతుండగా రవి గమనించి ఇద్దరితో ఘర్షణ పడ్డాడు. అయినప్పటికీ సునీత పద్ధతి మార్చుకోకపోవడతో దంపతుల మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నాయి. అక్కడుంటే నన్ను చంపుతారనే భయంతో రవి తన కుమారుడిని తీసుకొని రెండు నెలల క్రితం హైదరాబాద్ నుంచి లింగ్యాతండాకు వచ్చాడు. భార్య సునీత తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. పెద్దల సమక్షంలో రాజీ చేయడంతో భర్త రవి, సునీతను తీసుకొచ్చి తండాలో నివసిస్తున్నాడు. సునీత తన వ్యవహారంలో మార్పు రాకపోవడంతో ఎలాగైనా భర్తను అంతమొందించాలని భావించింది. హైదరాబాద్‌లో ఉన్న సిరాజ్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చింది. 2017 డిసెంబరు 25న అద్దె కారులో సిరాజ్ తండాకు చేరుకున్నాడు. రవి మద్యం తాగి నిద్రించాడు. రవి కదలకుండా సునీత కాళ్లు పట్టుకోగా, సిరాజ్ ఊపిరాడకుండా నోరు, ముక్కు మూయడంతో కేకలు వేశాడు. స్థానికంగా ఒక వ్యక్తి గమనించి రవి ఇంటి వద్దకు రాగా ఏమీ లేదని గమంచిన భార్య సునీత బయటకొచ్చి నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించింది. ఉదయం రవి మృతిచెందిన విషయం గ్రామస్థులకు తెలిసింది. మృతుడి తల్లిదండ్రులు అక్కడికి చేరుకొని బోరున విలపించారు. రవి ముఖంపై స్వల్ప గాయాలు కనిపించడంతో తండా వాసులు అనుమానించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్పీ కోటిరెడ్డి అదే రోజు అనుమానాస్పదస్థితిలో రవి మృతి చెందినట్లుగా కేసు నమోదు చేశారు. భార్య సునీతను అదుపులోకి తీసుకొని విచారించగా ప్రియుడితో కలిసి హత్య చేసినట్లు అంగీకరించింది. భర్తను హత్య చేసిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మహబూబాబాద్ డీఎస్పీ నరేష్‌కుమార్, పాల్గొన్నారు.

ఇష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిత

డోర్నకల్, న్యూస్‌టుడే: ఇష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిత సొంతమవుతుందని కేజీబీవీ రాష్ట్ర కన్సల్టెంట్ లక్ష్మారెడ్డి అన్నారు. డోర్నకల్‌లోని కస్తూర్బా విద్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. నిల్వలను చూశారు. బాలికలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఆర్టీలతో సమావేశమయ్యారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త మెనూ సమర్థవంతంగా అమలుచేయాలని ఆదేశించారు. వేకువజామున 7:30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల దాకా ఆమన కస్తూర్బా విద్యాలయంలోనే గడిపారు. బోధన తీరును సైతం స్వయంగా పర్యవేక్షించారు. పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా పిల్లలకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఇదే సందర్భంలో పిల్లలు తమకేమైనా సందేహాలుంటే ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవడం ద్వారా సబ్జెక్టుపై పట్టు సాధించాలని కోరారు.

గెజిటెడ్ అధికారుల సంఘ కాలమానిని ఆవిష్కరణ

మహబూబాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 కాలమానిని బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ కె.దామోదర్‌రెడ్డి ఆవిష్కరించారు. దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరికోట్ల రవి, కార్యదర్శి మహ్మద్ రఫీ, బి.రాజేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడి' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం
- 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం
- 12:00 జబర్దస్త్ రిమిక్స్
- 01:00 డీజే రిపీట్
- 01:15 స్టే..పూలిష్ రిపీట్
- 01:30 పటాస్ రిపీట్
- 02:00 అల్లరే అల్లరి రిపీట్
- 02:30 సరదాగా కాసేపు రిపీట్
- 03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
- 03:30 నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం
- 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
- 05:00 జిల్ జిల్ జిగా
- 06:00 అమృతం రిపీట్
- 06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
- 07:30 తారక్ మామా అయ్యోరామ
- 08:00 పోవే..పోరా
- 09:00 పటాస్
- 09:30 టాప్స్
- 10:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
- 11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస - బ్రహ్మకుమారి (ఉ. 6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ. 9:30)
★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ. 2:00, రా. 7:00)
★ సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ. 10:30)
★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ. 3:00, రా. 9:00)
★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ. 11:00)
★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ. 11:15)
★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ. 3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాటినీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడెవీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఝూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బగానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.



ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు



ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. రబీ పంటల్లో నీటి యాజమాన్యం- పంటల పెరుగుదల, దిగుబడి, నాణ్యతలపై ప్రభావం చూపుతుందని వ్యవసాయాధికారి రవీందర్ తెలిపారు.

వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీని వల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జళ్ళు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొక సారి నీటితడి ఇవ్వాలి.

★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

★ పొద్దుతిరుగుడు పువ్వులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.

★ నువ్వు పంటకు పూత, కాయ పెరుగుదల, గింజకట్టు దశల్లో తడులు తప్పక ఇవ్వాలి.

★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

★ కుసుమ పంటకు తేమ ఉన్న బలమైన నేలల్లో సకాలంలో వేసిన పంటకు నీరు ఇవ్వాల్సిన అవసరం లేదు. తేలిక నేలలకు, ఆలస్యంగా విత్తిన పంటకు ఒకటి, రెండుసార్లు తడులు ఇవ్వాలి. పూత మొదలైన తరువాత నీరు పెట్టవద్దు.

– న్యూస్‌టుడే, జైనథ్ (ఆదిలాబాద్ వ్యవసాయం)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాడి పశువులను విధిగా పాకల్లో ఉంచి పోషించడాన్ని ప్రతి రైతు కర్తవ్యంగా భావించాలి. వాతావరణ ప్రభావాల నుండి పశువులను కాపాడే పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం-ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్', పశువుల నుండి వెలువడే మూత్రం, పేడ వెళ్లడానికి కాలువలు నిర్మించాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి ప్రస్తుతం మార్కెట్లో లభించే రబ్బర్ మ్యాట్లను పరచడం మంచిది.

తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. నిర్ణీత కాల వ్యవధిలో సున్నం వేయించాలి. పశువుల మల మూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. ఒకే వరుస కానీ, రెండు వరుసలు కానీ పశువులను కట్టి మేపడం, పాలు పిండటం వల్ల పశువులు వాతావరణ తీవ్రతకు గురికావు. వ్యాధుల నివారణ కూడా సులభం అవుతుంది.

షెడ్‌లు కట్టే రైతులను ప్రోత్సహించేలా షెడ్‌లకు బీమా సౌకర్యం కల్పించేందుకు రైతులను ప్రోత్సహించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. దీనిద్వారా పశుగ్రాసాలకు సహజంగా ఎరువు లభిస్తుంది. ఒకటి, రెండు పశువులున్నా పాక నిర్మాణం చేపట్టాలి. అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు కల్పించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

– మధుసూదనరావు, విజయ డెయిరీ, ఆదిలాబాద్

భక్తుల రాకతో పులకించిన మేడారం



దర్శనానికి తరలివస్తూ...

మేడారం, న్యూస్‌టుడే: వనదేవతలు సమ్మక్క, సారలమ్మలు కొలువుదీరిన మేడారం బుధవారం భక్తుల రాకతో పులకరించిపోయింది. మేడారం జాతర ప్రారంభరోజు, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులస్వామి గద్దెకు వచ్చే రోజయిన బుధవారంను పురస్కరించుకొని బుధవారం రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రధానంగా హైద్రాబాద్, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, వరంగల్, ఖమ్మం, మణుగూరు, ఏటూరునాగారం, భూపాలపల్లి, కరీంనగర్, గోదావరిఖని తదితర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు అమ్మవార్ల దర్శనానికి తరలివచ్చారు. భక్తులు ఎత్తుబెల్లం, ఒడిబియ్యం, పసుపు కుంకుమ, పూలు పండ్లు, నూతనవస్త్రాలు సమర్పించి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు మొక్కులు తీర్చుకున్నారు. మేడారంలోని ప్రభుత్వ, ప్రైవేటు అతిథిగృహాలు, హరిత హోటల్, చిలకలగుట్ట, జంపన్నవాగు, ఊరట్టం తూములవాగు, శివరాంసాగర్ చెరువు తదితర ప్రాంతాల్లో విడిదిచేసి రోజంతా ఆటపాటలతో గడిపారు.

భక్తజనంతో నిండిపోయిన మేడారం

అమ్మవార్ల దర్శనానికి ముందస్తుగా వచ్చిన భక్తులతో మేడారం పరిసరాలన్నీ నిండిపోయాయి. బుధవారం వేకువ జామునే దర్శనం చేసుకోవాలనే ఆలోచనతో భక్తులు చాలా మంది మంగళవారం రాత్రి మేడారానికి చేరుకొని ప్రభుత్వ, ప్రైవేటు గదుల్లో నిండిపోయారు. అవి పూర్తిగా నిండిపోవడంతో గ్రామస్థుల ఇళ్లను అద్దెకు తీసుకున్నారు. ఉదయం 8గంటల వరకు స్నానఘట్టాల వద్దకు భక్తులు చేరిపోయారు. దేవతల గద్దెలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. దీంతో స్థానిక పోలీసులు రంగప్రవేశం చేసి ఆలయ ప్రధాన ద్వారాలు మూసివేసి భక్తులను క్యూలైన్లలోనే గద్దెల వద్దకు అనమతించారు. జంపన్నవాగు-ఆలయం, ఆర్టీసీబస్టాండ్-ఆలయం, రెడ్డిగూడెం-ఆలయం మార్గాలన్నీ భక్తులు, వాహనాలతో నిండిపోయాయి. గ్రామంలోని హోటళ్లు, దుకాణాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక సీఐ బాలాజీ, ఎస్సై కర్ణాకర్‌రావులు స్థానికంగా ఉండి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

అమ్మల సన్నిధిలో ఇద్దరొక్కటయ్యారు

ములుగు, న్యూస్‌టుడే: మేడారం సమ్మక్క-సారలమ్మలంటే ఆ కుటుంబానికి ఎంతో నమ్మకం. అమ్మల సన్నిధిలో వివాహం జరిపిస్తే కుటుంబం కలకాలం సుఖశాంతులతో విలసిల్లుతారనే నమ్మకం. ఈ నమ్మకంతోనే ఆ కుటుంబంలో ముగ్గురి వివాహాలను మేడారంలో సమ్మక్క-సారలమ్మ సన్నిధిలోనే చేశారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన తప్పెట్ల రామచంద్రు-మల్లికాంబ దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. అమ్మల మీద అపార నమ్మకం భక్తి భావంతో గతంలోనే ఇద్దరు కొడుకుల పెళ్లిళ్లు మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద చేయగా బుధవారం ఆ దంపతుల కనిష్ఠ పుత్రిక తప్పెట్ల విశాల వివాహాన్ని కూడా మేడారంలోనే నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన ఇర్రి నవీన్ అనే యువకుడికిచ్చి అంగరంగ వైభవంగా వివాహం చేశారు. అనంతరం నూతన వధూవరులు అమ్మల దీవెనలు పొందారు. గద్దెల వద్ద వివాహం జరపడం అరుదైన తంతు కావడంతో పలువురు ఈ వేడుకను ఆసక్తిగా తిలకించారు.



సమ్మక్క దేవతకు పూజలు చేస్తున్న భక్తులు



ఆలయ ప్రాంగణంలో సేదతీరుతున్న భక్తులు



అమ్మవార్లకు పూజలు చేస్తూ...

జాతరకు 4200 బస్సులు

ఏటూరునాగారం(మేడారం), న్యూస్‌టుడే: మేడారం జాతరకు 4200 ఆర్టీసీ బస్సులతో, 12 వేల మంది సిబ్బందితో భక్తులకు సేవలందించేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందని ఆ శాఖ వరంగల్ రీజనల్ మేనేజర్ సూర్యకిరణ్ స్పష్టం చేశారు. ఈ సారి జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సౌకర్యవంతమైన ప్రయాణం కొనసాగేలా ఆర్టీసీ సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇందుకు గాను ఆర్టీసీ సిబ్బంది అంకిత భావంతో కృషిచేయాలని సూచించారు. బుధవారం మేడారంలో ఆయన డివిజనల్ మేనేజర్లు రాములు, అపర్ణ కల్యాణిలతో కలిసి ఆర్టీసీ రీజియన్‌లోని తొమ్మిది మంది డిపో మేనేజర్లు, ఈఈ, డీఈలు, అన్ని యూనియన్ల లీడర్లు, సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం గద్దెల ప్రాంతంలో మేడారం జాతర విజయవంతానికి అంకిత భావంతో పనిచేస్తామని ప్రమాణం చేశారు. "మేడారం కే శాన్ - ఆర్టీసీ కీ మాన్" అనే నినాదంతో సిబ్బంది, అధికారులు పనిచేసి సంస్థ ప్రతిష్ఠను వంద రెట్లు పెంచాల్సిందిగా ఆదేశించారు. జాతర భక్తులకు సేవలందించేందుకు మేడారం ప్రాంగణంలో బస్టాండ్ల ఏర్పాటుకు 53 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. హైదరాబాద్, వరంగల్ నుంచి మేడారానికి గతంలో ఏసీ బస్సులు చాలా తక్కువగా ఉండేవని ఈసారి ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నెల 6న మరోసారి ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిపారు. హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోని 51 పాయింట్ల నుంచి బస్సులు నడిపించనున్నటు పేర్కొన్నారు. కొత్తగా మహారాష్ట్ర సిరోంచ నుంచి 50 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి అక్కడి అధికారులు సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏవో రవీందర్, పీవో చంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవార్ల గద్దెల వద్ద ప్రమాణం చేస్తున్న ఆర్టీసీ అధికారులు

సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతా ఏర్పాట్లు


ములుగు, న్యూస్‌టుడే: లక్షలాది మంది భక్తులు హాజరుకానున్న మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ భాస్కరన్ తెలిపారు. బుధవారం మేడారంలో పర్యటించి భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. మేడారంలోని పోలీసు క్యాంపు కార్యాలయం, గద్దెలు, జంపన్నవాగు తదితర ప్రాంతాలను పరిశీలించారు. అధిక రద్దీ ఉండే ప్రదేశాన్నింటిని ప్రత్యక్షంగా కాలినడకన తిరిగి చూశారు. జాతరలో విధులు నిర్వర్తించే సిబ్బందికి వసతి, భోజనం తదితర అంశాల గురించి చర్చించి ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు అంశాలపై భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక పరంగా 150 సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్రమ పద్ధతిలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు క్యూ లైన్ల ఏర్పాటుపై దృష్టి కేంద్రీకరిస్తున్నామని వివరించారు. ఈ సారి ప్రత్యేకంగా క్రౌడ్ కంట్రోల్(రద్దీ నియంత్రణ) కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు సమాచార వ్యవస్థను కూడా అప్రమత్తం చేస్తామని వీహెచ్‌ఎఫ్ వైర్‌లెస్ సెట్ల ద్వారా సలహాలు, సూచనలు చేస్తామన్నారు. సమాచారం పరంగా ఎలాంటి అడ్డంకులు, ఆటంకాలు లేకుండా చేసి భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎస్పీ వెంట ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి పస్రా సీఐ బాలాజీ వివిధ పోలీసుస్టేషన్‌ల ఎస్సైలు ఉన్నారు.



గద్దెలను పరిశీలిస్తూ సూచనలు చేస్తున్న ఎస్పీ భాస్కరన్

మెరుగైన వైద్య సేవలందించాలి: స్పీకర్

చిట్యాల, న్యూస్‌టుడే: చిట్యాల మండలంలో స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి బుధవారం సాయంత్రం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా మండలంలోని నైన్‌పాకలో గల నాపాక సర్వతోభద్ర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రానికి చేరుకొని పెద్దమ్మ, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాలలో పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి కోలాటం, డప్పుచప్పుళ్లతో సామాజిక ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రవీణ్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా ఆధునీకరించానన్నారు. మానేరు వాగుపై వంతెన, రేగొండ నుంచి చిట్యాల, గర్మిళ్లపల్లి వరకు రెండు వరసల బీటీ రోడ్డును నిర్మాణం, మొగుళ్లపల్లి నుంచి చిట్యాల మండల జడల్‌పేట వరకు రూ. 25 కోట్లతో రోడ్డును మంజూరు చేశానని ఆయన పేర్కొన్నారు. అక్కడి నుంచి మండలంలోని తిర్మలాపురంలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. అనంతరం చల్లగరిగెకు చేరుకొని యాదవ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి అందులోనే ప్రగతి నిద్ర చేశారు. తెరాస రాష్ట్ర నాయకుడు నవనీతరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ గోపాల్, పరకాల మార్కెట్ కమిటీ ఛైర్మెన్, తెరాస మండలాధ్యక్షుడు కుంభం రవీందర్‌రెడ్డి, యాదవ సంఘం నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



చల్లగరిగెలో నిద్రిస్తున్న స్పీకర్

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నర్సంపేట రూరల్, న్యూస్‌టుడే: స్థానిక శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి, తెరాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. నర్సంపేట పట్టణంలోని తెదేపా కార్యాలయంలో బుధవారం నల్లబెల్లి, ఖానాపురం మండలాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ..తెదేపా హయాంలోనే నర్సంపేట ప్రాంతం అభివృద్ధి జరిగిన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామగ్రామాన పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెదేపా తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి పనులకు ప్రస్తుతం మరమ్మతుల పనులు చేయలేని, చేతకాని ప్రభుత్వ పాలన గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచే సంస్కృతి ఉన్న తెరాస, కాంగ్రెస్ నాయకుల మోసపూరిత వాగ్దానాలను నమ్మి మోసపోవద్దన్నారు. తెరాస సర్కారు శ్రద్ధ ప్రజల సమస్యలపై లేదని, కేవలం ఇతర పార్టీల నాయకులను తెరాసలో చేర్చుకోవడంపైనే ఉందని విమర్శించారు. ప్రతి నెల మండల, గ్రామపార్టీల సమావేశాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వస్తుందని, అప్పుడే అభివృద్ధి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్‌నాయక్, తెదేపా సమన్వయ కమిటీ సభ్యులు నర్సింగరావు, పర్వతాలు, జైపాల్‌రెడ్డి, సత్యనారాయణ, చంద్రమౌళి, వేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశ్‌రెడ్డి

హాయ్! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.

పుట్టింది ఎప్పుడంటే?


● 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
● జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
● ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

● ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.




దారి కనుక్కోండి!



సబ్జెక్ట్ ల్యాబ్ సైన్స్


ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?



1. We ______ with our (ముక్కు)
2. We ______ with our (కళ్లు)
3. We ______ with our (చెవి)
4. We ______ with our (నాలుక)
5. We ______ with our (చేతులు)

జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగీస్ 3.రాయ్‌పూర్
కవలలు: 2,4 సబ్జెక్ట్‌ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See
3.Listen 4.Taste 5.Touch

బింబా & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 1



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్‌పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు
- మదర్ థెరిసా


నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి?

ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



విధుల్లో లేకున్నా ఉన్నట్లుగా నమ్మించే యత్నం

డీఎంహెచ్‌వో తనిఖీలో అడ్డంగా దొరికిపోయిన వైద్యాధికారి



స్టాఫ్‌నర్సు హెప్సీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అన్నప్రసన్న కుమారి

లింగాల ఘనపురం, న్యూస్‌టుడే: ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి. విధులకు హాజరు కాకపోయినా వచ్చినట్లుగా జిల్లా వైద్యాధికారిణిని నమ్మించేందుకు యత్నించాడు. డీఎంహెచ్‌వో ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీ చేయడంతో అడ్డంగా దొరికిపోయాడు. ఈ సంఘటన బుధవారం జనగామ జిల్లా లింగాల ఘనపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలివీ.. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కరుణాకర్‌రాజు బుధవారం విధులకు రాలేదు. కానీ.. తాను మరో ఇద్దరు స్టాఫ్‌నర్సులతో కలిసి ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నట్లుగా నమ్మించేందుకు తన వద్ద ఉన్న పాత ఫొటోను జిల్లా వైద్యాధికారిణి అన్నప్రసన్నకుమారికి బుధవారం ఉదయం 9.24 గంటలకు వాట్సప్ ద్వారా ఫొటో పంపించారు. డీఎంహెచ్‌వో ఉదయం 9.29 గంటలకు ఆకస్మికంగా ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆ సమయంలో ఆసుపత్రిలో వైద్యాధికారి లేరు. ఒక స్టాఫ్‌నర్సు గంగాశివకుమారి సెలవులో ఉండగా.. మరో ఏఎన్ఎం వేరే రంగు చీరతో హాజరయ్యారు. దీంతో సదరు వైద్యాధికారి తనను మోసగించేందుకు ప్రయత్నించినట్లు డీఎంహెచ్‌వో గుర్తించారు. అన్నప్రసన్న కుమారి న్యూస్‌టుడేతో మాట్లాడుతూ స్టాఫ్‌నర్సు గంగా శివకుమారి రెండు రోజులుగా సెలవులో ఉన్నా.. ఆమె విధుల్లో ఉన్నట్లుగా వైద్యాధికారి ఫొటోలు పంపించి ఉన్నతాధికారులను మోసగిస్తున్నాడన్నారు. అంతేకాక ఇక్కడ ఆయూష్ వైద్యురాలిగా పని చేస్తున్న సేతులక్ష్మి విధులకు రాకపోయినా రోగులకు చికిత్స చేస్తున్నట్లుగా రిజిష్టర్‌లో రోగుల పేర్లు నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీడీ, ఏఎంసీ రిజిష్టర్ల నమోదులో నిర్లక్ష్యం, సిబ్బంది విధులకు సంబంధించిన షిఫ్టుల వివరాలను బోర్డుపై రాయకపోవడంపై స్టాఫ్‌నర్సు హెప్సీపై మండిపడ్డారు. విధులకు గైర్హాజరయ్యే వారికి, తప్పుడు పనులు చేసే వారికి సహకరించేవారిపై చర్యలు తప్పవని హెప్సీని హెచ్చరించారు. హాజరు పట్టికలో సీఎల్‌గా రాస్తూ మరునాడు విధులకు వచ్చినట్లుగా సంతకం చేస్తున్నట్లు గుర్తించారు. వైద్యాధికారి కరుణాకర్‌రాజు, ఆయూష్ వైద్యురాలు సేతులక్ష్మి విధులకు హాజరుకాని విషయంలో రీజినల్ కోఆర్డినేటర్‌కు నివేదికలు పంపిస్తామన్నారు. ఇకపై తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

దొంగనోట్ల కూపీ లాగుతున్న పోలీసులు!

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామలో దొంగనోట్లు కలకలంపై పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి విచారణ చేస్తున్నట్లు తెలుస్తుంది. డిసెంబర్ 28న పట్టణంలోని ఓ గాజుల దుకాణంలో రూ.2వేలు ఇచ్చిన మహిళను సీసీ టీవీ పుటేజీలో పరిశీలించిన పోలీసులు రెండు రోజుల క్రితమే వీరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. హన్మకొండకు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తుంది. వీరిలో ఒక మహిళ కూడా ఉన్నట్లు స్థానికంగా చర్చ జరుగుతుంది. ఈ ముఠా సభ్యులు ఇటీవల కాలంలో హుజూరాబాద్, హుస్నాబాద్, నర్సంపేట తదితర ప్రాంతాల్లో దొంగనోట్లతో పలు దుకాణాల్లో కొనుగోలు చేస్తూ మార్పిడి చేస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. వీరి వెనుక ఇంకెంత మంది ఉన్నారు? ఏయే ప్రాంతాలో దొంగ నోట్లు చెలామణి చేశారు? అనే విషయాలను ఆరా తీస్తున్నారు. నేడో, రేపో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చూపే అవకాశం స్థానికంగా చర్చ జరుగుతోంది.

ధరించు... ధైర్యంగా పయనించు

హెల్మెట్ నిబంధనలు అమలుకు కసరత్తు

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలు

డిసెంబరు 31 తేదీ రాత్రి 8.30 గంటలకు హంటర్‌రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నర్సంపేట ఎక్సైజ్ పోలీసుస్టేషన్లలో కానిస్టేబుల్ నారాయణను లారీ ఢీకొనడంతో తలకు తీవ్రగాయామై అక్కడికక్కడే మృతి చెందారు. హెల్మెట్ ఉంటే బతికేవాడు.

● జనవరి 2న వరంగల్ నగర పాలక సంస్థ కార్యాలయం ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో రమ అనే గృహిణి రోడ్డు ప్రమాదంలో తలకు గాయమవ్వడంతో మృతి చెందింది. భర్త గాయపడ్డాడు.

మూడు నెలల కిందట వరంగల్ శివారు ప్రాంతంలో యువకుడు మద్యం మత్తులో వాహనం నడుపుతూ ప్రమాదానికి గురయ్యాడు. ఎదురుగా వస్తున్న వాహనం తప్పించబోయి చెట్టుకు ఢీకొని తలకు తీవ్రగాయామై అక్కడికక్కడే మృతి చెందాడు.

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే

భారతదేశంలో జరుగుతున్న ద్విచక్ర ప్రమాదాల మరణాల్లో 28 శాతం మేర కేవలం శిరస్త్రాణం లేకపోవడంతో జరుగుతున్నాయని ఓ సర్వేలో తేలింది. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సుమారు 45 శాతం ప్రమాద మృతులకు ఇదే కారణం... ఈ రెండూ భయపెట్టే గణాంకాలే... అయినా మనలో బాధ్యత రాదు... భయం వేయదు. ఇంకా మంచి చెప్పే వారిని సోది అంటూ లెక్కచేయం. కానీ గణాంకాలు నిజం.. ప్రమాదాలు నిజం.. మన జీవితం కూడా నిజం.. దీన్ని గుర్తుంచుకోవాలి. చావు ఎలాగైనా వస్తుందనే వేధాంతం మాని.. దానిని కూడా కొద్దిసేపు ఆపే ఉపాయం ఆలోచించాలి. రాలేకపోయానని బాధను చావుకు చూపించాలి. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో త్వరలో శిరస్త్రాణం అమలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ముందుగా దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి దశల వారీగా అమలు చేయనున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలు, అవి జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తూ 'న్యూస్‌టుడే' కథనం.



యువత తీరు ఇది...

రయ్ మని 350 సీసీ ఇంజన్ వేగంతో దూసుకుపోతున్న కుర్రాడికి తెలియదు అమ్మానాన్న గుండెకోత... మన దగ్గర యువత శిరస్త్రాణం ఒక బరువు అనుకుంటుంది. చాలామందికి దీనిపై అపోహలున్నాయి. జుట్టు ఉండడం, ముఖం పాలిపోవడం లాంటి అనుమానాలతో ధరించడంలేదు. దీంతో పాటు ఇంట్లో వారు కూడా హెల్మెట్ గురించి అవగాహన, చైతన్యం కల్పించడంలేదు. దీంతో యువత సుమారు 95 శాతం మంది శిరస్త్రాణం పెట్టుకోకుండా బయటకు వస్తున్నారు.

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో గత కొద్ది రోజులు పోలీసులు తనిఖీ చేస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినా, హెల్మెట్, ధరించకపోయిన పట్టుకొని జరిమానా విధిస్తున్నారు. తనిఖీ చేసి వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉంటే వదిలివేస్తున్నారు. లేని వారికి కౌన్సెలింగ్ చేసి జరిమానా విధిస్తున్నారు. దీంతో చాలా మంది జరిమానా చెల్లించి వెళ్లిపోతున్నారు. అయినా వారి పద్ధతిలో మార్పులు రావడంలేదు. హెల్మెట్ ధరించడం లేదు.. మద్యం తాగి వాహనం నడుపుతున్నారు. ఇటీవల వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీసుల తనిఖీలో ఓఓ విద్యార్థి పట్టుబడ్డాడు. అతని వద్ద డబ్బులు లేవు. పోలీసులు వాహనాన్ని తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. తరువాత తండ్రితోపాటు విద్యార్థి పోలీసుస్టేషన్‌కు వెళ్లి జరిమానా చెల్లించి వాహనం తీసుకెళ్లాడు. కొన్ని రోజుల తరువాత జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ విద్యార్థి మృతి చెందాడు. అప్పుడే తన కుమారుడిని మందలించి హెల్మెట్ తీసుకొని ఉంటే ప్రమాదం జరిగిన సమయంలో రక్షణగా ఉండేది. ఇలా అనేక సంఘటనలు జరుగుతున్నాయి. వాహనదారుల తల్లిదండ్రులు మాత్రం ఆదిశగా ఆలోచించడం లేదు.

జరిమానాలు విధించడమే ఉద్దేశం కాదు – మురళీధర్, ట్రాఫిక్ అదనపు డీసీపీ

పోలీసులు వాహనాల తనిఖీల సమయంలో జరిమానాలు విధించడం వారి ఉద్దేశం కాదు. ప్రమాదాలు జరుగకుండా చూస్తున్నాం. మార్పు రావలనే జరిమానాలు విధిస్తాం. ఇటీవల వాహనాలను తనిఖీలు చేస్తున్న సమయంలో ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చాడు. సదరు యువకున్ని పోలీసులు ఆపారు. వెంటనే ఆ యువకుడు అంకుల్ ఎంత జరిమానా చెల్లించాలని పోలీసు అధికారిని అడిగాడు. పోలీసు అధికారి కంగు తిన్నాడు. సదరు యువకుడు వెంటనే తల్లిదండ్రులకు ఫోన్ చేసి పోలీసులు వాహనం పట్టుకున్నారు. డబ్బులు కావాలని చెప్పడంతో వారు తీసుకొచ్చి జరిమానా చెల్లించి వెళ్లారు. తల్లిదండ్రులు ఇక్కడ విషయం ఆలోచించాలి. డబ్బులు పెట్టి హెల్మెట్‌ను కొనిస్తే ప్రమాదం జరిగిన సమయంలో రక్షణ ఉంటుంది. కానీ పోలీసులు జరిమానా విధించారు. కట్టామని భావించకుండా ఉండాలి.



సంవత్సరం 2017	జులై	ఆగస్టు	సెప్టెంబరు	అక్టోబరు	నవంబరు	డిసెంబరు
ప్రమాదాలు	40	38	46	32	37	33
మరణించిన వారు	6	4	9	3	5	6

నట్టేట ముంచిన నమ్మకం

కాజీపేట టౌన్, న్యూస్‌టుడే: తాత అంటే మనవడికి.. మనవడంటే తాతకు ఇష్టం.. ఒకరిపై ఒకరికి అపారమైన నమ్మకం ఉండేది. అదే ఆ దంపతుల పాలిట శాపమైంది. వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట మండలంలోని సోమిడిలో మంగళవారం వెలుగు చూసిన సుంచు ఎల్లయ్య, పూలమ్మ దంపతుల హత్యోదంతం నుంచి ఆ ప్రాంతవాసులు బయటకు రాలేకపోతున్నారు. ఆ దంపతులు మద్యం, పండ్లు.. ఇలా ఏవి ఇష్టమైనా ఆ మనవడితోనే తెప్పించుకునే వారు. అడిగినప్పుడల్లా ఖర్చులకు డబ్బులు కూడా ఇచ్చేవారు. తనతో చనువుగా ఉండే రక్తబంధువే తనను రక్తపు మడుగులో విచక్షణ రహితంగా కడతేర్చుతాడని కనిపెట్టలేకపోయారు. డబ్బు కోసం తాతను, మంత్రాల నెపంతో నానమ్మను కత్తితో కిరాతకంగా హత్య చేసిన యువకుడు విచక్షణ కోల్పోయినట్లు తెలుస్తుంది. పోలీసుల విచారణలో నిందితుడు ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడిస్తున్నట్లు తెలుస్తుంది.

విచారణలో బయటకు వస్తున్న నిజాలు..

మొదట తనకేం తెలియదని బుకాయించినా పోలీసులు తమదైన శైలిలో చేపట్టిన విచారణకు నిజాలు చెబుతున్నట్లు సమాచారం. ఎల్లయ్య భూమి లీజు ఇవ్వగా డబ్బులు రాగా కొడుకులతోపాటు తనకు సమానంగా వాటా కావాలని చెప్పినట్లు తెలిసింది. దీంతో రెండో కుమారుడు శ్రీనివాస్, మనవడు ఆశీష్ ఆ వృద్ధుడితో గొడవపడ్డారని తెలిసింది. తన తండ్రి మరో మహిళకు డబ్బులు ఇవ్వడంతో ఇంట్లో ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారడంతో ఆశీష్ డబ్బులున్న తాతను మట్టుబెడితే సమస్యలన్నీ గట్టెక్కుతాయని భావించాడని సమాచారం. అంతకు ముందు రోజే డిసెంబరు 31న కత్తి కొన్నట్లు తెలిసింది. జనవరి ఒకటో తేదీ సాయంత్రం మద్యం సీసా తీసుకొని మనవడు తాత ఇంటికి వెళ్లినట్లు తెలిసింది. స్నానాల గది వద్ద ఉన్న నాన్నమ్మ పూలమ్మ వద్దకు వెళ్లి అప్పీ జ్యూస్ ఇచ్చాడు. తాగుతున్న క్రమంలోనే వెంట తెచ్చుకున్న కత్తితో మెడ కోసినట్లు విచారణలో వెల్లడించినట్లు సమాచారం. కత్తితో పొడిచి ఇటుకతో కొట్టిన తర్వాత చనిపోయిందని నిర్ధారించుకున్నట్లు తెలుస్తుంది. ఇంట్లోకి వెళ్లి మద్యం తాగిన ఎల్లయ్యను కిందపడవేసి కత్తితో విచక్షణ రహితంగా పొడిచి, ప్రాణం పోయిందని నిర్ధారించుకొని అక్కడి నుంచి తనింటికి వెళ్లి కుటుంబ సభ్యులకు చెప్పినట్లు సమాచారం. వారు రక్తపు మరకల దుస్తులను పెట్రోల్ పోసి తగులబెట్టి కుమారున్ని ఊరికి పంపించారు. మరుసటి రోజు ఉదయమే ఇంటికి రప్పించి తండ్రితో కలిసి కాజీపేటలోని ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి పూజలు చేసి వచ్చినట్లు పోలీసులకు వెల్లడించినట్లు తెలిసింది. హత్య జరిగిన స్థలం వద్ద అందరిలా ఏం తెలియనట్లుగా బాధతో చూస్తున్నట్లు నటించినట్లు నిందితుడు చెప్పినట్లు సమాచారం. ఈక్రమంలో పోలీసులు వేలి ముద్రలు, డాగ్‌స్క్వాడ్ బృందాలు నిందితులను పసిగట్టడంతో తొంభై శాతం విచారణ సంఘటన స్థలంలోనే పూర్తయింది. ప్రధాన నిందితుడితోపాటు ఇంకా ఎవరైనా హత్యకు సహకరించారా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తుంది. ఒకటి, రెండు రోజుల్లో హత్యకు సంబంధించిన వివరాలు పోలీసులు వెల్లడించే అవకాశముంది.

వృద్ధ దంపతుల హత్యకు కారణం అదేనా?

ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఒకరి మృతి

మదనపల్లి(ములుగు రూరల్), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు చెరువులో మునిగి అల్లునూరి సంపత్(55) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మదనపల్లి గ్రామంలో బుధవారం ఉదయం వెలుగుచూసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మదనపల్లికి చెందిన సంపత్ అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి మంగళవారం కూలికి వెళ్ళాడు. కూలి పని ముగించుకొని సాయంత్రం ఇంటికి తిరిగి వస్తున్న సంపత్‌కు మార్గం మధ్యలో ఉన్న లోకం చెరువులో రెండు బాతులు కనపడ్డాయి. బాతులను పట్టుకునేందుకు చెరువులోకి దిగిన సంపత్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు చేపలు పట్టే వలతో చెరువంతా గాలించినా అతడి ఆనవాళ్ళు కనబడలేదు. రాత్రి సమయంలో కుటుంబ సభ్యులు మళ్లీ చెరువులో దిగి గాలించడంతో మృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



JUNIOR INTER
Chemistry

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

What is critical temperature?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\,nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2}\,nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2 = 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of $CO_2 = 30.98$°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A.\frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1. \qquad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{V^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume, T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\,H_2O_2 \rightarrow 2\,H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

$2x + 7(-2) = -2$

$\therefore x = 6$

b) $Ca\underline{O_2}$

$+2 + 2x = 0$

$\therefore x = -1$

(c) $\underline{O}F_2$

$x + 2(-1) = 0$

$x = +2$

d) $K_2\underline{Mn}O_4$

$2(+1) + x + 4(-2) = 0$

$\therefore x = +6$

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2N_2$

$N_1 = \frac{V_2N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

$= 0.5$ N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of $\Delta G°$?

A: $\Delta G° = -2.303\,RT\log K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atom pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\,CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\,H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\,(g) + 3\,H_2\,(g) \rightleftharpoons 2\,NH_3\,(g)$



Writer:

ANS Sankara Rao

Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\,(s) \rightleftharpoons CaO\,(s) + CO_2\,(g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{37.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

pH = $-\log[5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}(10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

pOH $= -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

$\therefore$ pH = 14 – pOH = 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

pOH $= -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration pH = –log [H+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

$\therefore$ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...

pratibhadesk@eenadu.net



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.
- 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.
- నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> *అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.*

- సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.
- వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్ లాపిన్ అభిప్రాయపడ్డారు.

> *ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.*

- డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చునేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

అసామాన్యులు.. అసాధ్యులు

అంధులని వారు ఏనాడూ ఆందోళన చెందలేదు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ గమ్యాన్ని, లక్ష్యాన్ని చేరేదాక విశ్రమించలేదు. అంధత్వం శాపం కాదని.. శారీరక లోపమేనని చాటిచెబుతూ దాన్ని సవాలుగా తీసుకొని వివిధ సంస్థల్లో సత్తా చాటుతున్నారు. అంధుల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చి వారి కోసం ప్రత్యేకంగా లిపిని కనుగొన్న లూయిస్ బ్రెయిలీ జయంతి నేడు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో తీసిన చిత్రమాలిక ఇది.

ఈనాడు, హన్మకొండ

ఉద్యోగంలో..:



ఈ యువతి పేరు కడారి జ్యోతి. నాలుగు సంవత్సరాలుగా జాతీయ రహదారుల అధీకృత సంస్థలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కుటుంబానికి ఆసరాగా ఉంటున్నారు

తోడునీడగా..:



తోడునీడగా..: ఒకరికొకరు తోడుగా వెళ్తున్న అంధులు

హంపీని మరిపిస్తాం..:



ఖాళీ సమయంలో చదరంగంలో నిమగ్నమైన అశ్విని, మౌనిక

నాకు నువ్వు.. నీకు నేను..:



ఒకరికొకరు తోడుగా వెళ్తున్న ఈ దంపతుల పేర్లు అర్జున్, స్వరూపారాణి. పుట్టుకతో అంధులైన స్వరూపారాణి రోడ్లు భవనాల శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అర్జున్ బ్యాంకు ఉద్యోగం కోసం, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు

భవితవ్యం కోసం అడుగులు:



ఇతని పేరు వీరన్న. డీఈడీ చదవడం కోసం హన్మకొండ నుంచి పరకాలకు ఒక్కడే ఆర్టీసీ బస్సులో వెళ్తున్నాడు. ఎలాగైనా టీచర్ ఉద్యోగం సంపాదించాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలిపాడు

నా ముద్దుల కన్నా:



హన్మకొండలోని రాంనగర్‌లో ఇంటి పనులు చక్కపెడుతూ చంటిబిడ్డను లాలిస్తూ, ఉత్సాహంగా ఉన్న ఈ యువతి పేరు గణపారపు నవనీత... భూగర్భ జల శాఖలో ఉద్యోగం చేస్తున్నారు

ఖాతాదారులకు సేవలు:



ఈ యువకుని పేరు పంతంగి శ్రీనివాస్. కష్టపడి చదివి బ్యాంకులో ఉద్యోగం సాధించాడు. బాలసముద్రంలోని బ్యాంకులో పనిచేస్తూ అందరి ఆదరాభిమానాలు చూరగొంటున్నాడు

ఆత్మవిశ్వాసమే తోడు:



ఇతని పేరు కుంట రాజు. 2003వ సంవత్సరం నుంచి ఆడిట్ కార్యాలయంలో జూనియర్ ఆడిటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు



వరంగల్‌కు ఆలస్యంగా వచ్చిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ వద్ద ప్రయాణికులు

రైలుబండి.. గంటల ఆలస్యమండి

రైల్వేస్టేషన్ (శివనగర్), న్యూస్‌టుడే: దిల్లీ-చెన్నై మార్గంలో నడిచే వివిధ ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లతో పాటు ఆదిలాబాద్-తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ కూడా బుధవారం మూడు, నాలుగు గంటల పాటు ఆలస్యంగా నడిచాయి. ఉదయం 8.30 గంటలకు వరంగల్ రావాల్సిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ 11.30 గంటలకు స్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపైకి వచ్చింది. ఈ రైలునే ఆధారంగా చేసుకుని ఖమ్మం, డోర్నకల్, మహబూబాబాద్, నెక్కొండ, కేసముద్రం, మధిర తదితర ప్రాంతాలకు నిత్యం విద్య, ఉద్యోగ, వృత్తి, వ్యాపారాలపై రాకపోకలు చేసే వివిధ వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొందరు ఉద్యోగులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించగా మరి కొందరు ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొందరు ఆలస్యంగా వచ్చిన కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లోనే వెళ్లడం కనిపించింది. తిరువనంతపురం-న్యూదిల్లీ కేరళ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం ఒంటిగంటకు రావాల్సి ఉండగా సాయంత్రం ఐదు గంటలకు వరంగల్ చేరింది. మంగళవారం రాత్రి 7.30 గంటలకు రావాల్సిన దిల్లీ-చెన్నై జీటీ ఎక్స్‌ప్రెస్ బుధవారం ఉదయం 8.30 గంటకు వచ్చింది. తమిళనాడు ఎక్స్‌ప్రెస్ 12 గంటలు ఆలస్యంగా నడుస్తోంది. న్యూదిల్లీ-విశాఖ ఏపీ ఏసీ ఎక్స్‌ప్రెస్ ఆరుగంటలు ఆలస్యంగా నడుస్తోంది. దిల్లీ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాల్లో దట్టంగా మంచు కురుస్తోన్న కారణంగా రైళ్ల రాకపోకల్లో తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఫలితంగా పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి, 2, 2018 విజేతలు

1. డి. అనిత, హైదరాబాద్; 2. జ్యోతి, ఖమ్మం; 3. కె. మాధవీలత, హన్మకొండ; 4. వి.విజయలక్ష్మి, హైదరాబాద్; 5. వి.ఉష, చెన్నై; 6. టి. సరళ, మంచిర్యాల్; 7. ఏ.రాధిక, గోదావరిఖని; 8. జె. నవ్యశ్రీ, ఖమ్మం; 9. ఏ. శ్రీలక్ష్మి, అడశర్లపాడు, ఖమ్మం; 10. వై. జయ, బెల్లంపల్లి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

రూ.500లకు 5000

➠ ఖాతాదారులకు బంపర్ ఆఫర్

➠ ఏటీఎంలో సాంకేతిక లోపంతో అధిక మొత్తంలో వచ్చిన నగదు

శివనగర్, న్యూస్‌టుడే: ఎస్‌బీఐ ఏటీఎంలో తలెత్తిన సాంకేతిక లోపం ఖాతాదారులకు బంపర్ ఆఫర్‌గా మారింది. విత్‌డ్రా చేసిన నిర్ణీత మొత్తానికి మించి నగదు రావడంతో ఖాతాదారులు ఉబ్బితబ్బిబ్బయ్యారు. వరంగల్ శివనగర్‌లోని పల్లవి ఆసుపత్రి ఆవరణలోని ఎటీఎంలో ఈ సంఘటన ఎదురైంది. బుధవారం సాయంత్రం ఏటీఎంకు వెళ్లిన ఖాతాదారులు రూ.500 విత్‌డ్రా చేయగా వారికి రూ.500లకు బదులుగా రూ.5 వేల మొత్తంలో నోట్లు రావడంతో వారంతా అవాక్కయ్యారు. రూ.3500 నగదు డ్రాచేసిన వారికి రూ.35 వేల నగదు వచ్చి పడింది. ఈ విషయం ఆ నోట.. ఈ నోటా ప్రచారం జరగడంతో ఖాతాదారులు ఏటీఎం ముందు క్యూకట్టారు. స్థానికుల ఫిర్యాదుతో తరలివచ్చిన ఏటీఎం ఛానల్ మేనేజర్, సాంకేతిక సిబ్బంది ఏటీఎంను తాత్కాలికంగా మూసివేశారు. విత్ డ్రా సమయంలో నగదు ఎక్కువ వచ్చినవారి నుంచి వెంటనే రికవరీ చేశారు. అప్పటికే ఇళ్లకు వెళ్లిపోయినవారిని గుర్తించి వారి ఖాతాలను బ్లాక్ చేశారు. వారి నుంచీ డబ్బును రికవరీ చేస్తామని అధికారులు తెలిపారు. ఇలా మొత్తం రూ.75 వేల వరకు అధికంగా డ్రా అయినట్లు అధికారులు గుర్తించారు. ఏటీఎంలో నగదు నోట్లను పెట్టే సమయంలోనే రూ.100 నోట్లకు బదులుగా బాక్సులో పెద్ద నోట్లను కూర్చడం వల్లే ఇలా జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇలా తప్పుడు బాక్సులో నగదును పెట్టినవారిని గుర్తించి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.

నర్సంపేట

విశ్రాంత ఉద్యోగుల దైనందిని ఆవిష్కరణ

మహబూబాబాద్, న్యూస్‌టుడే: రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల దైనందినిని బుధవారం ఎస్టీవో జిల్లా అధికారి ఎంఏ ఖాలిద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కీర్తి స్వామి, నాగయ్య, డి.వెంకటేశ్వర రావు, డి.సమ్మయ్య, వి.ఉప్పలయ్య, బి.ఉపేందర్, టి.ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రాజు

మల్లంపల్లి(దుగ్గొండి), న్యూస్‌టుడే: దుగ్గొండి, నల్లబెల్లి అడ్డా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మల్లంపల్లి గ్రామానికి చెందిన దొనికెల రాజు ఎన్నికైనట్లు తాడూ ఆటోయూనియన్ మండలాధ్యక్షుడు నర్సింహులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఎం.మొగిలి, కోశాధికారిగా మర్ధ కిరణ్ ఎన్నికైనట్లు మండలాధ్యక్షుడు నర్సింహులు పేర్కొన్నారు.

రహదారులపై రక్తపు మరకలు..!

మద్యం, మితిమీరిన వేగంతోనే అధిక ప్రమాదాలు

నర్సంపేట రూరల్, న్యూస్‌టుడే: కనీస జాగ్రత్తలు పాటించకపోవడంతో రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడుతున్నారు. కనీస జాగ్రత్తలు పాటించకుండా మద్యం తాగి, అతివేగంతో వాహనాలు నడపడంతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసు అధికారులు చెబుతున్నారు. పలువురు అధికారులు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. 2017లో నర్సంపేట నియోజకవర్గంలో 41 మంది మరణించగా, 82 మంది తీవ్ర గాయాలపాలయ్యారు.



కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి పలువురు రోడ్డున పడ్డారు. ఎంతో భవిష్యత్తు ఉన్న మద్యం తాగి పలు ప్రమాదాల్లో మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. 2018 నూతన సంవత్సరంలో అలాంటి గుండెకోతలు లేకుండా కనీస జాగ్రత్తలు పాటిస్తూ.. వాహనాలు నడుపుతూ రోడ్డు భద్రతా పాటించాలని పోలీసులు కోరుతున్నారు.

2017లో నర్సంపేట నియోజకవర్గంలో జరిగిన ప్రమాదాల వివరాలు

మండలం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
నర్సంపేట	44	17	36
దుగ్గొండి	13	6	13
ఖానాపురం	13	5	19
నల్లబెల్లి	5	6	2
నెక్కొండ	6	2	6
చెన్నారావుపేట	9	5	6

కనీస జాగ్రత్తలు పాటించాలి

- సునీతా మోహన్, ఏసీపీ, నర్సంపేట

రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించాలి. చాలామంది కేవలం తలకు మాత్రమే గాయాలై మృతిచెందారు. హెల్మెట్ ధరించి ఉంటే వారు మృతిచెందేవారు కాదు. నర్సంపేట డివిజన్ పరిధిలో జరిగిన ఎక్కువ ప్రమాదాలు మద్యం తాగి వాహనాలు నడపటం, అతివేగమే కారణం. వాహనాలు నడిపే ముందు మద్యం తాగొద్దు. వాహనాల తనిఖీ, రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా పలుమార్లు అవగాహన కల్పించాం. స్వీయ నియంత్రణతోనే ప్రమాదాల నివారణ సాధ్యం.

చెన్నారావుపేట

- చెన్నారావుపేట మండల కేంద్రంలో జనవరి 1 తేదీన రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన మల్లయ్య మృతిచెందారు.
- మార్చి 28న అమీన్‌పేట గ్రామానికి చెందిన యాకలక్ష్మి రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొంది. ప్రమాదంలో యాకలక్ష్మి మృతిచెందింది.

నెక్కొండ

- నెక్కొండ మండలం గుండ్రపల్లి వద్ద మార్చి 16న ఆటో-ట్రాక్టర్ ఢీకొన్నాయి. ప్రమాదంలో పెద్దకొర్పోలు గ్రామానికి చెందిన రంజాన్‌బీ మృతిచెందారు.
- నవంబర్ 13న పనికర వద్ద ద్విచక్రవాహన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నెక్కొండకు చెందిన యాకుబ్ మరణించారు.

ఖానాపురం

- ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామశివారులో మార్చి 31న లారీ-ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. మంగళవారిపేటకు చెందిన వీరన్న మృతిచెందాడు.

నర్సంపేట

- నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామశివారులో జనవరి 1న ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ప్రమాదానికి గురైంది. ఇద్దరు మృతిచెందగా..మరొక విద్యార్థికి తీవ్రగాయాలయ్యాయి.
- ఆగస్టు 11న నర్సంపేట మినీ స్టేడియం ఎదుట లారీ, ద్విచక్రవాహనం ఢీకొని నారక్కపేట గ్రామానికి చెందిన వ్యక్తి మృతిచెందారు.

నల్లబెల్లి

- నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామం వద్ద డిసెంబర్ 18న లారీని జీప్ ఢీకొంది. నర్సంపేటకు చెందిన రాజు, రమేశ్ మృతిచెందారు. రాజు అనే వ్యక్తికి ఇద్దరు చిన్నపిల్లలున్నారు. రాజు మృతితో అతని కుటుంబం కోలుకోలేని స్థితిలో ఉంది.
- మే 18న రుద్రగూడెం మలుపు వద్ద జరిగిన ప్రమాదంలో గురిజాలకు చెందిన ఇద్దరు మృతిచెందగా..మరొకరికి గాయాలయ్యాయి.

దుగ్గొండి

- దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలో ట్రాక్టర్ బోల్తాపడిన ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన సుమన్ మృతిచెందాడు. సుమన్‌కు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. సుమన్ మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది.
- మార్చి 16న నాచినపల్లి క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ఆలేరుకు చెందిన సందీప్ మృతిచెందాడు.
- ఏప్రిల్ 11న తొగర్రాయి వద్ద జరగిన ప్రమాదంలో గిర్నిబావికి చెందిన సుధాకర్ మృతిచెందాడు. ఇతనికి కేవలం తలకు గాయమైంది.

వెలుగు సాహిత్య సంపుటి ఆవిష్కరణ

కొత్తూరు(ఖానాపురం), న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసి పరిశోధక ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చింతనూరి కృష్ణమూర్తి రాసిన వెలుగు సాహిత్య సంపుటిని బుధవారం కేయూలో వైస్‌ఛాన్సలర్ సాయన్న ఆవిష్కరించినట్లు కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆచార్య బన్న అయిలయ్య, తెలుగు విభాగం అధిపతి శ్రీదేవి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, శంకర్, తదితరులు హాజరైనట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గాంధీ విగ్రహం ఇనుప మెట్లు ప్రారంభం

బుధరావుపేట(ఖానాపురం), న్యూస్‌టుడే: బుధరావుపేటలోని మహాత్ముడి విగ్రహం ముందు ఇనుప మెట్లను స్థానిక పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో సొంత నిధులతో నిర్మించారు. బుధవారం పనులను పూర్తిచేసి మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి సంఘం బాధ్యులు మెట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు వెంకట్రాంనర్సయ్య, శ్రీనివాస్‌గౌడ్, సలీం, కృష్ణ,రజనీకాంత్, ప్రభాకర్, రమేశ్, యాకూబ్‌పాష, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మోటార్ల తొలగింపు

మనుబోతులగడ్డ(ఖానాపురం),న్యూస్‌టుడే: పాకాల సంగెం కాలువకు అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు మోటార్లను బుధవారం ఐబీ డీఈఈ సుదర్శన్‌రావు, ఏఈ శ్రుతిల సమక్షంలో సిబ్బంది తొలగించారు. యాసంగిలో నిర్ణయించిన తైబందీ మేరకు నీటిని వినియోగించాలని అక్రమంగా అదనంగా సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మళ్లీ మోటార్లు ఏర్పాటు చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, ఇమామ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత సామాజిక సేవలో పాల్గొనాలి



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

మగ్దుంపురం(చెన్నారావుపేట), న్యూస్‌టుడే: యువత సామాజిక సేవలో చురుగ్గా పాల్గొనాలని ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండలంలోని మగ్దుంపురంలో జాతీయ సేవా పథకం యూనిట్-2 ఆధ్వర్యంలో ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ, ఉప సర్పంచ్ రజిత, ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ, గ్రామ కార్యదర్శి నర్సయ్య, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదాశివ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి అశోక్ కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అర్హులకు పట్టాలు అందజేయాలి

నర్సంపేట రూరల్, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి రైతుకు నూతన పట్టాలు, 1బి పహాణీలు అందజేయాలని నర్సంపేట తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ సిబ్బందికి సూచించారు. నర్సంపేట మండలంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో వంద శాతం భూరికార్డుల ప్రక్షాళన పూర్తయిన సందర్భంగా నర్సంపేట పట్టణంలోని కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ..మార్పులు, చేర్పులు చేసిన రికార్డులను మూడు నకళ్లు తయారుచేసి తహసీల్దార్, ఆర్డీఓ, గ్రామ రెవెన్యూ కార్యాలయంలో భద్రపరచాలని సూచించారు. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను కొనుగోలు చేసిన రైతుల సామాజిక, ఆర్థిక స్థితిగతుల వివరాలు సేకరించి అర్హులైన వారికి నూతన అసైన్డ్ పత్రాలివ్వాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ వివేక్, వీఆర్వోలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

ఆసరా కోసం అగచాట్లు

ముత్తోజిపేట(నర్సంపేట రూరల్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు అందించే ఆసరా పింఛన్లు తీసుకోవడానికి లబ్ధిదారులు నానా అవస్థలు పడుతున్నారు. నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో ఉన్న తపాలా కార్యాలయం ద్వారా ముత్తోజిపేట, కమలాపురం, ఏనుగల్‌తండా, ఇప్పల్‌తండా, కొండసంద్రం తండా, రాజుపేట, గార్లగడ్డతండా, దూసంద్రంతండా, అడ్డబట్ట తండా, చింతగడ్డతండా, హనుమాన్‌తండాల్లో ఉన్న లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నారు. సుమారు 700 మందికి ఒక్క తపాలా కార్యాలయం నుంచే ఇవ్వాల్సి ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం వస్తే సాయంత్రం దాకా కూడా పింఛన్లు ఇవ్వడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఒక్కో నెల రెండు, మూడు రోజులు తిరగాల్సి వస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు. తపాలా కార్యాలయంలో కనీసం తాగడానికి నీరు, నీడ కూడా లేదని వృద్ధులు వాపోతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా తమను పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ముత్తోజిపేట బీపీఓ లక్ష్మయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. పింఛన్లు ఇవ్వడానికి ఉపయోగించే మిషన్లు సరిగా పనిచేయడం లేదని, సిగ్నల్ రావడం లేదన్నారు. దీంతో పింఛన్లు ఇవ్వడం ఆలస్యమవుతుందని తెలిపారు.

దర్పణం



పింఛన్ కోసం మహిళల అవస్థలు

నర్సంపేట

దళితమోర్చా మండలాధ్యక్షుడిగా సుభాష్

రేబల్లె(దుగ్గొండి), న్యూస్‌టుడే: భాజపా అనుబంధ దళిత మోర్చా మండలాధ్యక్షుడిగా రేబల్లె గ్రామానికి చెందిన తిక్క సుభాష్ ఎన్నికైనట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు బూరుగు సుభాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పదవిలో సంవత్సరం పాటు సుభాష్ కొనసాగుతారని ఆయన తెలిపారు.

సావిత్రిబాయి స్ఫూర్తితో రాణించాలి

అశోక్‌నగర్(ఖానాపురం), న్యూస్‌టుడే: భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎంఈఓ పూర్ణచందర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక కస్తూర్బా విద్యాలయంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాలికలకు నిర్వహించిన ప్రతిభా పోటీల్లో విజేతలు స్పందన, అనూష, బిందు, పల్లవి, రాజశ్రీ, రచనలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో సర్పంచి సాయిలు, స్వేరోస్ జిల్లా బాధ్యుడు రఘుపతి, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌ఓ జ్యోతి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట,న్యూస్‌టుడే :మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి రజని, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దుగ్గొండి, న్యూస్‌టుడే: దుగ్గొండి ఉన్నత పాఠశాలలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవ కారిణి సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు దేవేందర్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణ, సభ్యులు సుజాత, రేణుక, సాల్మన్‌రాజు, రాజ్‌కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

* సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా దుగ్గొండి గ్రామానికి చెందిన దయాకర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డును ప్రదానం చేసి శాలువాతో సన్మానం చేశారు. దయాకర్ చేసిన సామాజిక సేవలో భాగంగా అవార్డుకు ఎంపిక చేశారు. ప్రస్తుతం మోటివేషన్ ట్రైనర్‌గా వరంగల్‌లోని పలు కళాశాలల్లో వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

మల్లంపల్లి(దుగ్గొండి), న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మల్లంపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో స్వేరోల ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులకు సన్మానం చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు సుకినె రజిత, ఎంపీడీవో పల్లవి, సర్పంచులు బైరి లలిత, బొమ్మగాని సుమలత, బొమ్మ అరుణ, మల్లంపల్లి ఎంపీటీసీ సభ్యురాలు వెండి శ్రీలతలను స్వేరోస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు మందశ్యాం కుమార్ శాలువాలతో సన్మానించారు.

ఖానాపురం, న్యూస్‌టుడే: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 2018 అవార్డును ఖానాపురం శివారు రాగంపేటకు చెందిన పోలీసు కానిస్టేబుల్ కన్నె రాజుకు ప్రదానం చేసినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగం పంచుకోవడంతో పాటు రక్తదానం తదితర కార్యక్రమాల్లో అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డుకు ఎంపికచేశారు.

నెక్కొండ, న్యూస్‌టుడే: భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని మండలంలోని వివిధ విద్యాలయాల్లో ఘనంగా జరుపుకొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ భిక్షపతి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి రమణాకర్, అధ్యాపక బృందం కిరణ్మయి, సువర్ణ, ప్రభాకర్, భీమేందర్, కీర్తి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. శ్రీవికాస్ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.


ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లో...

నర్సంపేట రూరల్, న్యూస్‌టుడే: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని నర్సంపేట పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు రమేశ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా విముక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సురేశ్, రాగసుధ, పవన్, సునీల్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి, న్యూస్‌టుడే: అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నల్లబెల్లిలోని కారుణ్యజ్యోతి ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మేరీ ఉషారాణి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏబీఎస్‌ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు బొట్ల నరేశ్, పాఠశాల డైరెక్టర్ ఆర్‌ఎం దాసు, ఉపాధ్యాయులు కుమారస్వామి, రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.


మల్లంపల్లి ఉన్నత పాఠశాలలో...


నల్లబెల్లిలో...

తెరాస గ్రామ కమిటీ ఎన్నిక

గుండ్లపహాడ్(నల్లబెల్లి), న్యూస్‌టుడే: నల్లబెల్లి మండలంలోని గుండ్లపహాడ్ తెరాస గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చింత కొంరెల్లి, ఉపాధ్యక్షుడిగా అనుముల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి జాటోత్ లాలు, కోశాధికారిగా తేజావత్ దస్రు, సహాయక కార్యదర్శులుగా కక్కెర్ల రవీందర్, పొన్నాల రవి, ప్రచార కార్యదర్శిగా కొండోజు వెంకన్నలు ఎన్నికైనట్లు నాయకులు గందె శ్రీనివాస్‌గుప్తా, నూటెంకి సూరయ్యలు తెలిపారు.

స్వయం పరిపాలన దినోత్సవం

మూడుచెక్కల పల్లి(నల్లబెల్లి), న్యూస్‌టుడే: నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయిని రమాదేవి తెలిపారు. . స్వయం పాలనలో ప్రిన్సిపల్‌గా స్వప్న, వైస్ ప్రిన్సిపల్‌గా అనూష, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థినులు పాల్గొన్నారన్నారు. అనంతరం ఉత్తమ బోధన చేసిన వారికి బహుమతులు అందించామన్నారు.

పీజే పాటిల్‌ను కలిసిన ఎంపీపీ

నెక్కొండ, న్యూస్‌టుడే: వరంగల్ రూరల్ జిల్లాకు కలెక్టర్‌గా సేవలందించి బదిలీపై వెళుతున్న ప్రశాంత్ జీవన్‌పాటిల్‌ను బుధవారం హన్మకొండలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ అజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అభివృద్ధికి కృషి చేసిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌నబీ, తెరాస నాయకుడు రాజిరెడ్డి తదితరులన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కన్నరావుపేట(నల్లబెల్లి), న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి మృతి చెందిన పల్నాటి నారాయణ(38) మృతదేహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, యువజన సంఘం అధ్యక్షుడు అశోక్, హింగె మురళీధర్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నాగుర్లపల్లె(నర్సంపేట రూరల్), న్యూస్‌టుడే: వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్తు అందిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నర్సంపేట మండలం నాగుర్లపల్లె గ్రామపంచాయతీ పరిధి పర్శనాయక్‌తండాలో బుధవారం తెరాస జిల్లా నాయకులు గౌర్‌సింగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వీరన్న, రవీందర్, లచ్చిరాం, రుక్మా తదితరులు పాల్గొన్నారు.

'మరిన్ని చిత్రాలు రూపొందించాలి'

నర్సంపేట రూరల్, న్యూస్‌టుడే: సమాజానికి అవగాహన కల్పించే లఘుచిత్రాలను రూపొందించిన యువకులను నర్సంపేట సీఐ కొత్త దేవేందర్‌రెడ్డి అభినందించారు. నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన దేశిని మనోజ్, రాకేశ్, గణేశ్, అఖిల్, శివ అనే యువకులు నూతన సంవత్సరం సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై లఘుచిత్రం రూపొందించారు. ఈ చిత్రాన్ని చూసిన సీఐ దేవేందర్‌రెడ్డి ఆ యువకులను బుధవారం నర్సంపేట పోలీసు స్టేషన్‌లో అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని చిత్రాలను రూపొందించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు నాగ్‌నాథ్, రాజువర్మ, సిబ్బంది పాల్గొన్నారు.


యువకులను అభినందిస్తున్న సీఐ దేవేందర్‌రెడ్డి

గ్రామాల్లో స్వచ్ఛత పాటించాలి

నల్లబెల్లి, న్యూస్‌టుడే: గ్రామంలోని ప్రతిఇంట్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సర్పంచి కొత్తపల్లి కోటిలింగాచారి అన్నారు. నల్లబెల్లిలోని వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఇంటింటికీ తిరిగి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. స్పందించిన వారి ఇళ్లల్లో అప్పటికప్పుడే ముగ్గు పోసి నిర్మాణాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం సునీత, క్షేత్ర సహాయకుడు బత్తిని మధు, సీఏలు రవి, ప్రసాద్, రజిత తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న సర్పంచి కోటిలింగాచారి

తెరపై ఈనాడు

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే:
రామకృష్ణ కళామందిర్: **MCA మిడిల్ క్లాస్ అబ్బాయి** అశ్విని కళామందిర్: **ఒక్క క్షణం**
వెంకటేశ్వర కళామందిర్: **2 కంట్రీస్**
పాలకుర్తి: తిరుమల పిక్చర్ ప్యాలెస్: **MCA మిడిల్ క్లాస్ అబ్బాయి**

పాలకుర్తి

గ్యాస్ సమాచారం

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: తొర్రూరులోని తిరుమల భారత్‌గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 31వ తేది వరకు బుక్‌చేసుకున్న వారికి ఏజెన్సి పరిధిలోని తొర్రూరు, నెల్లికుదురు, మరిపెడ, కేసముద్రం, పాలకుర్తి మండలాల వినియోగదారులకు గురువారం సిలిండర్‌లను సరఫరా చేస్తామని గ్యాస్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ఏడుగురు ఉపాధిహామీ సిబ్బంది సస్పెన్షన్

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: ఇటీవల ఎంపీడీవో కార్యాలయం నిర్వహించిన సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఉపాధిహామీ పనులు, బిల్లుల చెల్లింపు, పనిదినాలు సక్రమంగా కల్పించకపోవటం తదితర విషయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండలంలోని ఏడుగురు ఉపాధిహామీ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ పీడీ వైవీ గణేష్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. వీరిలో టెక్నికల్ అసిస్టెంట్ జి.కోటేశ్వరరావు, ఫత్తేపురం క్షేత్రసహాయకురాలు పి.యాకమ్మ, చెర్లపాలెం, తొర్రూరు, చిట్యాల, నాంచారిమడూరు, హరిపిరాల క్షేత్రసహాయకులు డి.కృష్ణంరాజు, డి.నరేష్, ఇ.వెంకట్‌నారాయణ, ఎన్. పరశురాములు, పి.నరేష్‌లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. వీరిలో హరిపిరాలకు చెందిన క్షేత్రసహాయకుడు నరేష్‌ను విధుల నుంచి తొలగించేందుకు ప్రతిపాదించారు. పీడీ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ.. సస్పెన్షన్‌కు గురైన ఇద్దరు సిబ్బంది బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి గౌస్‌హైదర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. మండల ప్రత్యేకాధికారి వారిపై ఆగ్రహం వ్యక్తంచేయడంతో సమావేశం నుంచి వెళ్లిపోయారు. దీనిపై ఏపీవో భీమ్లానాయక్ స్పందించకపోవటం గమనార్హం.

భూ ఆక్రమణపై ఫిర్యాదు



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: కోలుకొండ శివారులోని రామ సముద్రం చెరువు భూములను కొందరు ఆక్రమించారని, విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామీణ పేదల సంఘం జనగామ ప్రతినిధి గోల జంగారావు, కోలుకొండ గ్రామస్థులు బుధవారం తహసీల్దారు వీరస్వామికి ఫిర్యాదు చేశారు. ఆక్రమణ దారుల నుంచి రక్షణ కల్పించాలని ఎస్సై గడ్డం నరేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

మొరిపిరాల(రాయపర్తి),న్యూస్‌టుడే: కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జంగా రాఘవరెడ్డి అన్నారు. మొరిపిరాలకు చెందిన పలువురు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ తెరాస పాలనలో అభివృద్ధి కరవైందన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు ఆమ్యానాయక్, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో పదోన్నతులు చేపట్టాలి

పాలకుర్తి, న్యూస్‌టుడే: రానున్న వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అశోక్, ఎస్.శేషగిరిరావు డిమాండ్ చేశారు. వారు బుధవారం పాలకుర్తిలో విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సీనియారిటీ ప్రకారం విధులు కేటాయించాలన్నారు. పీఆర్సీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పంచాయతీలకు కార్యదర్శుల కొరత

ఇంఛార్జిల పాలనలో కుంటుపడుతున్న అభివృద్ధి

పెద్దవంగర, న్యూస్‌టుడే: గ్రామాల పాలనలో సర్పంచి, పంచాయతీ కార్యదర్శి ముఖ్యులు. పెద్దవంగర మండలంలోని పలు పంచాయతీలకు కార్యదర్శులు లేకపోవడంతో ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారింది. పలు పంచాయతీలు ఇంఛార్జిల పాలనలో మగ్గుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం, కల్యాణలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయిలో వీటిని పర్యవేక్షించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉంది. కార్యదర్శుల కొరతతో ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు పంచాయతీల అదనపు బాధ్యతలను అప్పగించారు. దీంతో వారు ఏ గ్రామానికీ న్యాయం చేయలేని పరిస్థితి నెలకొంది.

కొడకండ్ల మండలం నుంచి 7 గ్రామాలు, తొర్రూరు మండలం నుంచి 3 గ్రామాలను వేరు చేసి పెద్దవంగర మండలంగా ఏర్పాటు చేశారు. మండలం ఏర్పడి ఏడాది దాటినా నేటికీ పూర్తి స్థాయిలో కార్యదర్శులను నియమించలేదు. దీంతో ఇంఛార్జిల పాలనలో కొనసాగుతున్నాయి. గ్రామాల్లో పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 10 గ్రామపంచాయతీలు, 2 అనుబంధ గ్రామాలు, 28 తండాలున్నాయి. మండల జనాభా 27,843 కాగా 6,855 కుటుంబాలు ఉన్నాయి. పెద్దవంగర మండలంలోని పంచాయతీలకు కొడకండ్ల, తొర్రూరు మండలాలకు చెందిన కార్యదర్శులు ఇంఛార్జిలుగా వ్యవహరిస్తున్నారు. కొత్త ఇళ్ల నిర్మాణం, నల్లాలకు అనుమతులు, వితంతువులకు ధ్రువీకరణ పత్రాలు, వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికుల, చేనేత కార్మికులకు పింఛన్ల పంపిణీ బాధ్యతలను ఇంఛార్జి కార్యదర్శులే నిర్వహించాల్సి వస్తోంది. ఇంఛార్జి కార్యదర్శులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు వివిధ పనుల నిమిత్తం పంచాయతీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బయోమెట్రిక్ యంత్రాల్లో వేలిముద్రలు పడనివారు పింఛన్ల కోసం ప్రతి రోజూ పడిగాపులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీకు కార్యదర్శులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పెద్దవంగర గ్రామపంచాయతీ భవనం

కుంటుపడుతున్న అభివృద్ధి

కరుణాకర్‌రెడ్డి, కొరిపల్లి.



పంచాయతీ కార్యదర్శుల కొరతతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. శాశ్వత కార్యదర్శి లేకపోవడంతో సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోంది. గ్రామ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించాల్సిన కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. కార్యదర్శులను నియమించాలి.

కార్యదర్శి అందుబాటులో ఉండాలి

ముద్దెరబోయిన విజయ్, పెద్దవంగర.



కల్యాణలక్ష్మి సాయం, నూతన భవన నిర్మాణానికి అనుమతులు.. తదితర పనుల కోసం ప్రతి రోజూ పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాం. కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదు. ఏ సమయంలో వస్తారో తెలియక ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు మానుకొని ఎదురు చూస్తున్నాం. ఇంఛార్జి కార్యదర్శులు ఇతర గ్రామాలపై దృష్టి సారించడం లేదు. శాశ్వత కార్యదర్శిని నియమిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

కార్యదర్శి వేలిముద్ర వేస్తేనే పింఛన్..

దరావత్ బాజు, టీక్యాతండా, పెద్దవంగర.



ప్రతినెలా ఉపతపాలా కార్యాలయంలో పింఛను కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. నా వేలిముద్రలు పడకపోవడంతో కార్యదర్శి వచ్చి వేలిముద్ర వేస్తేనే పింఛన్ అందుతుంది. దీంతో కార్యదర్శి కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన కోసం ఎదురు చూస్తున్నాం. ఆ రోజు కార్యదర్శి రాకపోతే రెండో రోజు రావాల్సి వస్తోంది. కార్యదర్శి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలి.

ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం: కవికుమార్, ఎంపీడీవో, పెద్దవంగర.

మండలంలో పంచాయతీ కార్యదర్శుల కొరత ఉంది. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి వంటి పథకాల అమలులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాను. ప్రస్తుతం ఉన్న కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం.

ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



మాట్లాడుతున్న గౌస్‌హైదర్

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని మండల ప్రత్యేకాధికారి గౌస్‌హైదర్ అన్నారు. నూరుశాతం లక్ష్యాన్ని చేరుకునేందుకు మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గౌస్‌హైదర్ మాట్లాడుతూ నిధుల సమస్య లేదని, మరుగుదొడ్డి నిర్మించుకున్న ప్రతి లబ్ధిదారుకు బిల్లులు అందజేస్తామన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత గ్రామాలుగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుకకు అనుమతి ఇస్తామన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ రంగాచారి, ఏపీవో భీమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

కొడకండ్ల,న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చేపట్టిన ధర్నాను పోలీసులతో భగ్నం చేయించడం అప్రజాస్వామికమంటూ బుధవారం కొడకండ్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. దొరల పాలనలో అణగదొక్కుతున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమారపు వెంకన్న అన్నారు. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి సోమశేఖర్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

డిగ్రీ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు అజ్మీరా దేవేందర్, సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కళాశాలలో బుధవారం జరిగిన సమావేశంలో రవి మాట్లాడారు. కళాశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కళాశాలలో సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. అనంతరం పీడీఎస్‌యూ కళాశాల కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బచ్చలిరాజు, ఉపాధ్యక్షుడిగా గుగులోతు మంజుల, కార్యదర్శిగా బొర్ర నవీన్, కోశాధికారిగా స్వప్న, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

'సమస్యలతో ప్రజల అవస్థలు'

మరిగడి(జనగామ రూరల్), న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీమాస్ స్టీరింగ్ కమిటీ నాయకుడు వెంకటేశ్ అన్నారు. మరిగడిలో వసతుల కొరత, స్థానిక సమస్యలపై టీమాస్ ఆధ్వర్యంలో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ గ్రామంలో మిషన్ భగీరథ పనులతో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయన్నారు. మురుగు కాల్వలు దెబ్బతినడంతో పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే మండల పరిషత్తు కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. రమావత్ మీట్యానాయక్, ఉపేందర్, సిద్దులు, కూరాకుల శ్రీనివాసు, సమ్మయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి

విద్యార్థికి అభినందన

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: గుజరాత్‌లో డిసెంబర్‌లో జరిగిన జాతీయ స్థాయి బాలల సైన్సు కాంగ్రెస్‌లో దేవరుప్పులలోని బాలయేసు పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ప్రతిభ కనబర్చి బి-గ్రేడ్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జేసురాజు తెలిపారు. బుధవారం సాయి ఆశ్రిత్‌ను తెలంగాణ సంయుక్త కార్యదర్శి జి. కృష్ణవేణి అభినందించారు.

సావిత్రిబాయిపూలే ఆశయ సాధనకు పాటుపడాలి

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: అసమానతలకు, అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాడిన, దళిత కాలనీల్లో పాఠశాలలను ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పెదగాని సోమయ్య అన్నారు. స్థానిక అతిథి గృహంలో బుధవారం భాజపా ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సోమయ్య మాట్లాడుతూ సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి తనభర్తతో కలిసి ఉద్యమించిన గొప్ప యోధురాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుమార్, ప్రదీప్‌రెడ్డి, రాములు, రామ్మోహన్‌రెడ్డి, రవిబాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక గౌతమి డిగ్రీ, ఏకశిల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాలల కరస్పాండెంట్ నాగవాణి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతకి కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. సంఘం జిల్లా నాయకుడు వై. వెంకటయ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ మహిళల హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించిన మహనీయురాలు సావిత్రిబాయి అన్నారు. సంఘం ప్రతినిధులు కుమార్, శ్రీను, జితేందర్‌రెడ్డి, మమత, మల్లేష్ పాల్గొన్నారు.


తొర్రూరులో మాట్లాడుతున్న నాగవాణి

రామరాజుపల్లి (దేవరుప్పుల), న్యూస్‌టుడే: జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రామరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయురాళ్లు ప్రవీణ, తిరునగరి పద్మలను సత్కరించారు. ప్రతి మహిళా విద్యావంతురాలు కావాలని ఉపాధ్యాయులు పసునూరి సోమరాజు, రాధాకృష్ణ అన్నారు. అంతకు ముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కొరిపల్లి(పెద్దవంగర), న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని కొరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ అన్నారు. కొరిపల్లి పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మహిళా ఉపాధ్యాయులు మాధవి, కల్పనలను విద్యార్థులు పూలమాలలతో సత్కరించారు. సురేందర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల వారికి సేవచేసిన మహనీయురాలు సావిత్రిబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, మోతీరాం, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి, న్యూస్‌టుడే: దేశంలో ప్రథమ ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం రాయపర్తిలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం జిల్లా సమన్వయకర్త ఐత మల్లేష్ మాట్లాడుతూ.. 'శ్రమించి పనిచేయండి, శ్రద్ధగా అధ్యయనం చేయండి, మంచి మార్గంలో నడవండి' అనేది ఆమె నినాదమన్నారు. సావిత్రిబాయి సేవలు మరువలేనివన్నారు. నాయకులు, విదార్థులు పాల్గొన్నారు.


కొరిపల్లిలో ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న విద్యార్థులు


రాయపర్తిలో సావిత్రిబాయి పూలేకు నివాళి అర్పిస్తున్న నాయకులు

సావిత్రిబాయిపూలే పురస్కారం ప్రదానం

రాయపర్తి, న్యూస్‌టుడే: రాయపర్తికి చెందిన ఆరుట్ల రామకృష్ణమాచార్యులు సావిత్రి బాయిపూలే పురస్కారం అందుకున్నారు. వరంగల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయిపూలే సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కార్యకర్తలే పార్టీకి వెన్నెముక

ఉప్పరగూడెం(పెద్దవంగర), న్యూస్‌టుడే: కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జంగా రాఘవరెడ్డి అన్నారు. ఉప్పరగూడెం గ్రామ అధ్యక్షుడు దుంపల ఉప్పలయ్య అధ్యక్షతన బుధవారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో జరిగిన సమావేశంలో జంగా మాట్లాడారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ముస్కు ఉపేంద్ర(40) కుటుంబ సభ్యులను జంగా పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, జిల్లా ప్రధానకార్యదర్శి కుమారస్వామి, సీతారాంనాయక్, రవినాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సదస్సులతో ప్రయోజనం

ధర్మగడ్డతండా (దేవరుప్పుల), న్యూస్‌టుడే: విద్యా సదస్సుల నిర్వహణతో విజ్ఞానం పంచుకునే అవకాశం లభిస్తుందని దేవరుప్పుల ఎంఈవో మేకల రవికుమార్ అన్నారు. ధర్మగడ్డతండా ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు నరేంద్రయాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఎంఈవో ఆవిష్కరించారు. సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని ఈ నెల 6న జరగనున్న విద్యా మహాసభలో 'సమాజంలో మహిళలు సగభాగం.. అందనంత దూరంలో అవకాశాలు'' అన్న అంశంపై ప్రముఖ రచయిత్రి జ్వలిత ప్రసంగిస్తారని, మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తామని కార్యదర్శి అంబటి నగేశ్ తెలిపారు.

జింక్‌సల్ఫేట్‌ను చల్లుకోవాలి

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: రైతులు వరినాట్లు వేసే ముందు దుక్కి చేసిన పొలంలో జింక్ సల్ఫేట్‌ను చల్లుకోవాలని ఏఈవోలు రవితేజ, భరత్ సూచించారు. తొర్రూరు శివారులోని చామకూరి ఐలయ్య వరి నారుమడిని బుధవారం వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ రెండు గ్రాముల జింక్‌సల్ఫేట్‌ను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. నాటువేసే ముందు ఒక ఎకరం పొలంలో 20 కిలోల జింక్‌సల్ఫేట్‌ను చల్లుకుంటే జింక్‌లోపం సమస్యను అధిగమించవచ్చన్నారు. డివిజన్ కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో రాయితీపై అందజేసేందుకు జింక్‌సల్ఫేట్ అందుబాటులో ఉందని ఏఈవోలు తెలిపారు. కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్‌పుస్తకాలతో రావాలన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

ధర్మాపురం(దేవరుప్పుల రూరల్), న్యూస్‌టుడే: ధర్మాపురంలో బుధవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన నూతన సవంత్సర క్యాలెండర్లను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి ఉప్పలయ్య ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గండిపెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

పాలకుర్తి, న్యూస్‌టుడే: పాలకుర్తిలో విద్యావనరుల కేంద్రంలో బుధవారం టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఎంఈవో బుస్సారి రఘూజీ, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అశోక్, ఎస్. శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.


పాలకుర్తిలో కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో రఘూజీ

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: తొర్రూరులోని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం వద్ద బుధవారం గౌడసహకార పరపతి సంఘానికి చెందిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. గోపా జిల్లా ప్రధానకార్యదర్శి కుర్ర శ్రీనివాసగౌడ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రమేష్‌గౌడ్, రవీంద్రనాథ్‌గౌడ్, వెంకన్నగౌడ్, యాకయ్యగౌడ్, నగేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 31ని రద్దు చేయాలని వినతి

రాయపర్తి, న్యూస్‌టుడే: జీవో నంబర్ 31ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ బుధవారం స్థానిక తహసీల్దార్ వాసం రామ్మూర్తికి విశ్వకర్మ పరిషత్ రాయపర్తి మండలశాఖ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతితో చెట్లను నరకాలని జీవో జారీ చేయడం విచారకరం అన్నారు. కలప ఆధారిత పరిశ్రమల వారికి ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కందుకూరి దినేష్‌బాబు, యాకయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రైతుల భూముల వివరాల వెల్లడి


రైతులకు 1బీ పత్రం అందజేస్తున్న అధికారులు

కొడకండ్ల,న్యూస్‌టుడే: భూ దస్త్రాల ప్రక్షాళనలో భాగంగా బుధవారం రామవరం, కొడకండ్ల, మొండ్రాయి, రామన్నగూడెం, ఏడునూతుల గ్రామాల్లో రెవెన్యూ అధికారులు రైతుల భూముల వివరాల జాబితాలను వెల్లడించారు. రైతులు తమ భూముల సర్వే నెంబర్లు, పట్టాదారు పేరు, విస్తీర్ణం తదితర వివరాలను పరిశీలించుకొని ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలన్నారు. అభ్యంతరాలు లేని రైతులకు నెలాఖరునాటికి పాస్‌పుస్తకాలను అందజేస్తామన్నారు.

నేడు స్పీకర్ రాక

ఎంపేడు (టేకుమట్ల), న్యూస్‌టుడే: మండలంలోని ఎంపేడులో ఇటీవల మంజూరైన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి గురువారం స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు సర్పంచి కొలిపాక రాజేశ్వరి, తెరాస సీనియర్ మండల నాయకులు కొలిపాక రాజయ్యలు తెలిపారు.

భూపాలపల్లి

తెరపై ఈనాడు

భూపాలపల్లి: ఊర్వశి- MCA మిడిల్ క్లాస్ అబ్బాయ్

ఆనంద్ - 2 కంట్రీస్

గణపురం: లక్ష్మి శ్రీనివాస - MCA మిడిల్ క్లాస్ అబ్బాయ్

నూతన పారిశుద్ధ్య విధానం అమలైతే...

ఇక చెత్తలేని పట్టణం



రాజీవ్‌నగర్‌కాలనీలో రోడ్డు పక్కన పేరుకపోయిన చెత్తాచెదారం

ఆరుబయట వేస్తే జరిమానా

చర్యలు ప్రారంభించిన అధికారులు

భూపాలపల్లి, న్యూస్‌టుడే: పట్టణాలు ఇక స్వచ్ఛ పట్టణాలుగా మారనున్నాయి. ఆరుబయట చెత్త కనిపించే పరిస్థితి ఉండదు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వం నూతన విధానం అమల్లోకి తీసుకువస్తుంది. అందుకు సంబంధించి భూపాలపల్లి మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారు. స్వచ్ఛత సేవలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2018 పేరిట పారిశుద్ధ్యంలో నూతన విధానాలకు శ్రీకారం చుట్టనున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆరుబయట చెత్తవేస్తే అధికారులు ఇకపై జరిమాన విధించనున్నారు. చెత్త వేస్తే రూ. 50 నుంచి రూ. 200 వరకు జరిమానా విధిస్తారు. ఇప్పటికే ఈ విధానం చట్టాల్లో ఉన్నా అమలుకు నోచుకోలేదు. ఇకపై అధికారులు కఠినంగా వ్యవహరించనున్నారు. ఇందుకు సంబంధించి నిర్దేశించి ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో చెత్త కుండీల ఏర్పాటు చేయనున్నారు. వీటిని ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు తీసుకెళ్తారు.

ప్రజలు ఇలా చేయాలి

ప్రజలు తమ ఇళ్లలో వచ్చే వ్యర్థాలను మూడు రకాలుగా విభజించుకోవాలి. వీటిని నేరుగా ఇంటికి వచ్చే పారిశుద్ధ్య కార్మికుడికి అందజేయాలి.

సేంద్రియ వ్యర్థాలు

కుళ్లిపోయే ఆహార పదార్థాలు, మిగిలిపోయిన అన్నం, కూరలు, కూరగాయలు, తుక్కు, మాంసం, ఎముకలు, గుడ్లు, పెంకులు, టీ, కాఫీ వ్యర్థాలు, పూజకు ఉపయోగించే పూలు, పూలదండలు తదితర వస్తువులు.

పొడిగా ఉండే వ్యర్థ పదార్థాలు

ప్లాస్టిక్ పేపర్లు, కవర్లు, విరిగిన ప్లాస్టిక్ వస్తువులు, వ్యర్థ కాగితాలు, వార్తా పత్రికలు, పుస్తకాలు, కాగితపు కప్పులు, కొబ్బరి బొండాలు, బ్యాటరీలు, పలిగిన బల్బులు, పింగాణి, మట్టి వస్తువులు. వీటిని విడివిడిగా ఉంచి ప్రజలు పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలి.

ఆర్‌టీఎంఎస్ విధానంలో చెత్త సేకరణ

ఇప్పటి వరకు ఇంటింటా చెత్త సేకరణ పూర్తిస్థాయిలో జరగడం లేదు. ప్రభుత్వం ఇకపై పట్టణాల్లో కచ్చితంగా ఇంటింటా చెత్త సేకరణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ప్రతి ఇంటికీ ఆర్ఎఫ్ఐడీని అమరుస్తారు. చెత్త సేకరించే కార్మికులు సైతం ప్రత్యేక స్కానర్ పరికరాలను అందిస్తారు. ఈ విధానం ద్వారా కార్మికుడు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరిస్తున్నది లేనిదీ ఉన్నతాధికారులకు తెలుస్తుంది. దీంతో పాటు చెత్తను సేకరించే వాహనానికి సైతం జియో ట్యాగింగ్ పరికరాలు అమరుస్తారు.

లక్ష్యాలు

- ★ ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం చేసుకోవాలి. ఆరుబయట మల విసర్జన నిషేధం- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం నేరం. ఇందుకు అధికారులు జరిమాన విధిస్తారు.
- ★ ప్రతి ఒక్కరూ తడి చెత్తను ఆకుపచ్చ, పొడిచెత్తను నీలం చెత్త బుట్టల్లో వేసుకోవాలి. వీటిని ఇంటింటికీ వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అందించాలి.
- ★ ప్లాస్టిక్, పాలిథిన్ సంచుల వినియోగం నిషేధం.

అమలైతే ప్రయోజనమే..

ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్‌లో అమలుచేస్తున్న నూతన పారిశుద్ధ్య విధానం అమలు జరిగితే ప్రజలకు మేలు జరుగుతుంది. పాటు కార్మికులు విధిగా అన్ని ప్రాంతాల్లో ఇంటింటా చెత్త సేకరణ చేపడతారు. ఈ నూతన విధానంపై అధికారులు ముందుగానే ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉంది. విస్తృత ప్రచారం చేపట్టి అమలు చేస్తే పట్టణ రూపురేఖలు మారుతాయి

నూతన విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు

రవీందర్, భూపాలపల్లి మున్సిపాలిటీ కమిషనర్



నూతన పారిశుద్ధ్య విధానం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. ఇందుకు సంబంధించి ఇటీవల హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ విధానం అమలు చేయాలని ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సహకారంతో ఈ విధానాన్ని కొనసాగిస్తామన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

శాయంపేట, న్యూస్‌టుడే: ఈ నెల 8, 9వ తేదీలలో నర్సంపేటలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ వరంగల్ రూరల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు మంద శ్రీకాంత్ అన్నారు. శాయంపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, తెలుగుతో పాటు ఆంగ్లంను బోధించాలని కోరారు. నాయకులు కల్యాణ్, శేఖర్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా అహ్మద్



షఫీ అహ్మద్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న నాయకులు

దామెర (శాయంపేట), న్యూస్‌టుడే: వరంగల్ రూరల్ జిల్లా టీఎన్‌జీవోస్ ప్రధాన కార్యదర్శిగా షఫీ అహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దామెర మండల తహసీల్దార్ కార్యాలయంలో గిర్దావర్‌గా పనిచేస్తున్న షఫీ అహ్మద్ యూనియన్ కార్యాకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న క్రమంలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించినట్లు అఖిల భారత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి తెలిపారు. తన నియామకానికి సహకరించిన కారం రవీందర్‌రెడ్డి, కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సుబ్బారావు, డాక్టర్ గూడ సురేందర్‌రెడ్డి, రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్‌జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక షఫీ అహ్మద్‌ను బుధవారం తెరాస మండల అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్ అలీ, దామెరుప్పుల శంకర్‌లు ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ సరిత, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

వికలాంగుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడిగా అయిలయ్య

భాగిర్థిపేట (రేగొండ), న్యూస్‌టుడే: రేగొండ మండలం భాగిర్థిపేటకి చెందిన బోయిని అయిలయ్యను వికలాంగుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.

ధర్నాకు సంఘీభావం

జూకల్లు (చిట్యాల), న్యూస్‌టుడే: మండలంలోని జూకల్లులో తమకు ఇది వరకే ఇంటి స్థలాల కోసం పట్టాలిచ్చారు. తిరిగి వాటిని రద్దు చేయాలని చూస్తున్నారన్నారు. లబ్ధిదారులు బస్టాండు వద్ద ధర్నా చేస్తుండగా వారికి మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి సంఘీభావం ప్రకటించారు. వారితో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పట్టాలిచ్చిన వారికే ఆ స్థలాలు చెందాలన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాగర్, భద్రయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

టేకుమట్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను బుధవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రెడ్డి మల్లారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సట్ల రవీందర్, కోటగిరి సతీశ్, అడెపు సంపత్, బీసీసెల్ మండలాధ్యక్షుడు గువ్వడి లక్ష్మణ్, ఎండీ అక్రం, మండల నాయకులు బందెల నరేశ్, తోడేటి రవీందర్, అన్వర్‌పాషా, మేకల తిరుపతి, అంబాల పైడి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రేగొండ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఆలూరి రమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈవో పి. రవీందర్‌రావు పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ జిల్లా, మండల నేతలు కృష్ణమూర్తి, భిక్షపతి, సాంబమూర్తి, శివరంజని, మల్లారెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

రేగొండ, న్యూస్‌టుడే: విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు తగిన విధంగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈవో పి. రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని వాణివిద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ఇన్‌ఛార్జి రజినీకుమార్ అధ్యక్షతన పాఠశాలల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా రోజుకు సుమారు 6 నుంచి 8 గంటలు చదవాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే విద్యార్థి దశ నుంచి జీవితంలో స్థిరపడే వరకు కష్టపడేతత్త్వం పెంచుకోవాలన్నారు. మండల యోగా గురువు సూర రాఘవులు, ఉపాధ్యాయులు మధు, మహేశ్, రాజు, సంధ్యారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండరును ఆవిష్కరిస్తున్న రవీందర్‌రావు

రోడ్డు ఏర్పాటుచేయాలి

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భూపాలపల్లిలోని జాతీయ రహదారిపై నిత్యం వేలాది ఇసుక, బొగ్గు రవాణా లారీల రాకపోకలతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పీసీసీ సభ్యుడు చల్లూరి సమ్మయ్య కోరారు. బుధవారం స్థానిక ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని జవహర్‌కాలనీ నుంచి హనుమాన్‌నగర్ వరకు గల జాతీయ రహదారిపై వందల సంఖ్యలో లారీలు వరుసగా వెళ్లడం వల్ల ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. లారీలకు బైపాస్ రోడ్డు లేక పోవడం వల్ల రాత్రి పూట అతి వేగంతో లారీలు నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇసుక, బొగ్గు రవాణా లారీల కారణంగా ఇతర వాహనదారులు భయం భయంతోనే ద్విచక్ర వాహనదారులు నడుపుతున్నారన్నారు. స్పీకర్ మధుసూదనాచారి చొరవ తీసుకుని పట్టణ ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది రాకుండా పట్టణ శివారు నుంచి బైపాస్ రోడ్డును నిర్మించాలని సమ్మయ్య డిమాండ్ చేశారు. నాయకులు జనార్దన్, కుమార్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, దేవన్, మల్లేశ్‌గౌడ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

భూపాలపల్లి, న్యూస్‌టుడే: సింగరేణి సూపర్‌బజారులో ఈ నెల 1వ తేదీలోపు నమోదు చేసుకున్న వారికి గురువారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవా గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2వ తేదీలోపు నమోదు చేసుకున్న వారికి కూడా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



పెద్దకోడెపాకలో పూలే చిత్రపటానికి పూలమాలవేస్తున్న దృశ్యం

శాయంపేట, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు బద్దం సుదర్శన్‌రెడ్డి పూలమాల వేశారు. అలాగే మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కోడెం శ్రీనివాస్ మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సమాజానికి సేవలను చేసినట్లు కొనియాడారు. నవోదయ ఉన్నత పాఠశాలలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సావిత్రిభాయి చిత్రపటానికి దామెరకొండ కొమురయ్య పూలమాల వేసి ఆమె ఆశయసాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రంగారెడ్డి, సదయ్య, సదానందం, రాజేష్, శరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్యాల, న్యూస్‌టుడే: మండలంలో బుధవారం స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వేరోస్ నాయకులు గుర్రం తిరుపతి, మదాసు విక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై యాసీర్ అర్ఫత్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. సర్పంచి పుల్లూరి రమాదేవి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివారంభట్ల రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

గర్మిళ్లపల్లి (టేకుమట్ల), న్యూస్‌టుడే: మండలంలోని గర్మిళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వేరోస్ మండలాధ్యక్షుడు సోమిడి లింగమూర్తి ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు శంకర్, సాంబయ్య, ప్రవీణ్, వెంకట్, ఎండీ రఫీ, నరేష్, శ్రీధర్, నాయకులు వంశీ, వెంకటేశ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్షలు

భూపాలపల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి పార్లమెంటులో అమోదం పొందే విధంగా సీఎం కేసీఆర్ అఖిలపక్ష కమిటీని దిల్లీకి పంపించాలనే డిమాండ్‌తో భూపాలపల్లిలోని అంబేడ్కర్ కూడలి ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన ఉపవాస దీక్షలు బుధవారం నాటికి రెండో రోజుకు చేరాయి. ఎన్నికలకు ముందు మాదిగలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ ఆరోపించారు. కే.రవీందర్, మొలుగూరి మొగిలయ్య, రేణుకుంట్ల కొంరయ్య తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిట్యాల, న్యూస్‌టుడే: మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను బుధవారం మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. నవాబుపేటకు చెందిన కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, చిదిరాల లక్ష్మి, ఏలేటి రామయ్యపల్లికి చెందిన కొత్తూరి మోహన్‌రెడ్డి, రాంనగర్‌కు చెందిన మైదం మల్లయ్య, చింతలపల్లికి చెందిన గుండా నరసింహారాములు, వెంకట్రావుపల్లికి చెందిన గుండా నర్సమ్మ, జూకల్లుకు చెందిన మొలుగూరి గురవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొర్రెసాగర్, పర్లపెల్లి భద్రయ్య, కొక్కుల సారంగం, పెరుమాండ్ల రవీందర్, పిట్ట సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట, న్యూస్‌టుడే: మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుంటి దయాసాగర్ కుటుంబాన్ని తెరాస రాష్ట్ర నాయకులు గండ్ర సత్యనారాయణరావు బుధవారం పరామర్శించారు. అలాగే భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బుచ్చిరెడ్డి, రవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను బుధవారం మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. మండలంలోని చింతలపల్లిలో మృతి చెందిన లడె లింగయ్య, చందర్‌రావు, మంద రాములు, ఇస్సిపేటలో పొన్నాల జయపాల్‌రెడ్డి, పర్లపల్లిలో సోమసాని నర్సయ్య, ఇప్పలపల్లిలో కేశెట్టి విశ్వనాథం కుటుంబాలను పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, రవి, తిరుపతి, శివాజీ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

జంగేడు (భూపాలపల్లి), న్యూస్‌టుటే: మండలంలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం పరకాలకు చెందిన సాధన ఐడియా సొసైటీ ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేసినట్లు హెచ్‌ఎం. మధురెడ్డి తెలిపారు. 15 ఏళ్లుగా తమ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐడియా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాధాకృష్ణ తెలిపారు. కార్యదర్శి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖం భూములకు హద్దులు కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

దామెర (శాయంపేట), న్యూస్‌టుడే: మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలోని ఈరాయి చెరువు శిఖం భూములను గుర్తించి హద్దులను ఏర్పాటు చేయాలని సర్పంచి కె.శారద జీవన్‌రావు అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెరువు చుట్టూ ఉన్న రైతులు భూములను ఆక్రమించుకున్నారని, చెరువును ఆనుకుని ఉన్న 37 ఎకరాల అక్రమ లే అవుట్ వెంచర్లు వేశారన్నారు. గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జీవన్‌రావు, నాయకులు చింతం మల్లయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వసంతాపూర్ (శాయంపేట), న్యూస్‌టుడే: మండలంలోని వసంతాపూర్‌లోని మొద్దుల చెరువు శిఖం భూములను పరిరక్షించాలని కోరుతూ రైతులు బుధవారం తహసీల్దార్ వెంకటభాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా చెరువు శిఖం భూములు అన్యాక్రాంతమయ్యాయని, కొంత మంది ఆక్రమించుకున్నట్లు తెలిపారు. చెరువు శిఖం భూములను గుర్తించి హద్దులను ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు పాపారావు, వీరస్వామి, వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు శుభ్రం



చిట్యాలలో రోడ్లు శుభ్రం చేస్తున్న సిబ్బంది

చిట్యాల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని బీటీ రోడ్లపై మట్టి పేరుకుపోయి వాహనాల రాకపోకలతో దుమ్ములేచి వాతావరణం కలుషితమవుతుందని వ్యాపారులు 'న్యూస్‌టుడే' దృష్టికి తీసుకువచ్చారు. కాలువల నిర్మాణం కోసం తవ్విన మట్టిరోడ్డుపై పేరుకుపోయి దుమ్ములేస్తున్నదనే విషయాన్ని సర్పంచి పుల్లూరి రమాదేవి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆమె పంచాయతీ సిబ్బందితో బుధవారం రోడ్లను శుభ్రం చేయించారు. దీంతో రోడ్లపై దుమ్ములేవడం తగ్గింది. తమ సమస్య పరిష్కారం కావడంతో వ్యాపారస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

నేటి నుంచి ఎల్‌ఈడీ దీపాల పంపిణీ

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: మండలంలో నేటి నుంచి ప్రభుత్వం ఇంధన వనరుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఎల్‌ఈడీ దీపాల పంపిణీ నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌ఛార్జి ఏజెంట్ అన్వేష్ తెలిపారు. మొదటి విడతగా 25 వేలు దీపాలను మండలాల వారీగా మంజూరు చేశారన్నారు. రాయితీపై ఒక్కో బల్బును రూ. 65 లకే అందజేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఓసీపీ-3 సీహెచ్‌పీని సందర్శించిన సంచాలకులు

యైటింక్లయిన్‌కాలనీ, న్యూస్‌టుడే: ఆర్జీ-2 డివిజన్‌లోని ఓసీపీ-3 సీహెచ్‌పీని బుధవారం సింగరేణి(ఇఅండ్‌ఎం) సంచాలకులు శంకర్ సందర్శించారు. తొలుత ప్రాజెక్టులోని భారీ యంత్రాలను పరిశీలించిన ఆయన అనంతరం సీహెచ్‌పీని సందర్శించి బొగ్గు రవాణా ఫీడర్ల పనితీరు రోజుకు ఎన్ని రేకుల బొగ్గును విద్యుత్తు, సిమెంట్ కంపెనీలకు రవాణా అవుతోంది. బొగ్గు రవాణా యంత్రాల పనితీరు పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అనే విషయాలను సీహెచ్‌పీ(డీజీఎం) సదానందంతో మాట్లాడారు. సంచాలకుల వెంట ఆర్జీ-2 జీఎం విజయబాబు, ఎస్‌ఎస్‌వో జానకీరామారావు ఉన్నారు.

నేటి నుంచి యోగా శిక్షణ తరగతులు

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భూపాలపల్లిలోని తేజస్విని జూనియర్ కళాశాలలో ఈ నెల 4వ తేదీ నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు స్థానిక యోగా సాధన సమితి నిర్వాహకుడు కట్కూరి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు కొనసాగుతాయని, యోగా వల్ల వివిధ రకాల రోగాలు, శారీరక, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వారికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. వివరాల కోసం 990819 91075 నంబర్‌లో సంప్రదించవచ్చు.

తాగునీటి సమస్య

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భూపాలపల్లిలోని రెడ్డి కాలనీలో ప్రజలకు తాగునీటి సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాలనీ సమీపంలోనే రెండు వాటర్ ట్యాంకులున్నా ప్రజలకు మాత్రం నీటి సౌకర్యం లేకుండా పోయిందని, రూ.70 వేలు ఖర్చు చేసుకుని వేసుకున్న బోర్ల ద్వారానే ప్రజలు అధికశాతం తాగునీటి సమస్యను తీర్చుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. భూగర్భజలాలు అడుగంటి పోవడంతో చాలా మంది బోర్లు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు కాలనీవాసులు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. అదే విధంగా భూపాలపల్లి ఆర్టీసీ డిపోకు అదనంగా 15 మెట్రో బస్సులు మంజూరు చేసి వివిధ దేవ స్థానాలకు నడిపిస్తే పట్టణ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని కోరుతూ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారికి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

గ్రామ కమిటీ ఎన్నిక

రామన్నగూడెం (రేగొండ), న్యూస్‌టుడే: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో కొండ యువసేనా కార్యకర్తలు బుధవారం మండల కన్వీనర్ గుర్రాల సుమన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు పి.రవి, ఉపాధ్యక్షుడు బి.సారంగం, ప్రధాన కార్యదర్శి పి.మొగిలి, కోశాధికారి కె.రఘు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పోచంపల్లి...

పోచంపల్లి (రేగొండ), న్యూస్‌టుడే: పోచంపల్లిలో కొండ యువసేన కార్యకర్తలు బుధవారం మండల అధ్యక్షుడు సుమన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఆర్.వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా కె.అమరేందర్, ప్రధాన కార్యదర్శి జి.రాజిరెడ్డి, కోశాధికారి డి.రాజుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మానవతా దృక్పథాన్ని చాటుకున్న జాగృతి నేత



రాజవ్వకు అన్నం తినిపిస్తున్న జాగృతి నేత అశోక్

శాయంపేట, న్యూస్‌టుడే: మండలంలో తిరుగుతున్న వృద్ధురాలు మహ్మద్ రాజవ్వకు తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ బుధవారం అన్నం తినిపించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. శాయంపేటకు వచ్చిన రాజకీయ నేతల వద్దకు వెళ్లి వారు ఇచ్చింది తీసుకుని పూట గడుపుకునే రాజవ్వ అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో ఆకలిని అర్థం చేసుకుని హోటల్ నుంచి భోజనం తీసుకుని వచ్చి తినిపించడం జరిగింది. వైద్య సేవల గురించి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు.

వర్ధన్నపేట

పశువైద్య శిబిరం

కల్లెడ, బూర్గుమళ్ల(పర్వతగిరి), న్యూస్‌టుడే: కల్లెడ, బూర్గుమళ్ల గ్రామాల్లో బుధవారం పర్వతగిరి వైద్యాధికారి డాక్టర్ నరేశ్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేశారు. సిబ్బంది వెంకటేశ్వర్లు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

చౌటపల్లి(పర్వతగిరి), న్యూస్‌టుడే: చౌటపల్లిలో బుధవారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన వారికి స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా రూ.6వేల చెక్కులను అందించారు. సర్పంచి వంగాల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, కార్యదర్శి రజిత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో సతమతం

❒ తాళ్లకుంట తండాలో తాగునీటికి తప్పని తిప్పలు
❒ పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

తాళ్లకుంట తండా(వర్ధన్నపేట రూరల్), న్యూస్‌టుడే: వర్ధన్నపేట మండలం డీసీ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని తాళ్లకుంట తండాలో కనీస వసతులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తాగునీటికి సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకునే వారే లేరన్నారు. తండాలోని చేతి పంప్ మరమ్మతులకు గురికావడంతో నీటికి ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. చేతి పంపులు, అంతర్గత రోడ్లు, మురుగు కాల్వలు, వీధి దీపాలు పూర్తి స్థాయిలో లేకపోవడంతో తండావాసులు ఇబ్బందులు పడుతున్నారు. తండాలోని చేతి పంపులు గత కొన్ని నెలల కిత్రం మరమత్తులకు గురి కావడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పాడాయి. తండాలో మురుగు కాల్వలు చెత్తాచెదారంతో పేరుకుపోవడంతో దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. వీధి దీపాలు కూడా లేకపోవడంతో రాత్రిళ్లు తండాలో చీకట్లు అలముకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలన పరిష్కరించాలని తండావాసులు కోరుతున్నారు.



తండాలో మరమ్మతులకు గురైన చేతి పంపు



చెత్తాచెదారంతో నిండిపోయిన మురుగు కాల్వ

నీటి సమస్య తీర్చాలి: అంభ



తండాలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న చేతి పంపు మరమ్మతులకు గురై నెలలు గుడుస్తుంది. అప్పటి నుంచి తాగునీటిని తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే చేతి పంపును బాగు చేసి, సమస్య తీర్చాలి.

కాల్వ శుభ్రం చేయాలి: మనుదీప్



మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారంతో నిండిపోయింది. ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోవడంతో దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక

కొండపర్తి(ఐనవోలు), న్యూస్‌టుడే: కొండపర్తిలో బుధవారం పర్వతపుత్ర ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గ్రామ అధ్యక్షుడిగా గువ్వల సంపత్, ఉపాధ్యక్షుడిగా ఎండీ జలీల్, ప్రధాన కార్యదర్శిగా నీరటి యాదగిరి, కోశాధికారిగా వెంకటస్వామి, కార్యవర్గ సభ్యులుగా ఎస్.శంకర్, మాదాసి వినయ్, గువ్వల భద్రపాల్, నీరటి రాజశేఖర్ ఎన్నికైనట్లు తెలిపారు.

మెట్టుగుట్టపై పునర్వసు నక్షత్ర పూజలు

మడికొండ, న్యూస్‌టుడే: శ్రీరాముని జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని కాజీపేట మండలం మడికొండ మెట్టుగుట్ట క్షేత్రంపై బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు హోమం చేపట్టారు. కార్యనిర్వహణ అధికారి వి.వి.నర్సింహం, ఛైర్మన్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రాల సేకరణ

ముచ్చర్ల(హసన్‌పర్తి), న్యూస్‌టుడే: వరంగల్ మహానగర పాలక సంస్థ 57వ డివిజన్ పరిధిలోని ముచ్చర్లకు చెందిన మండల రామస్వామి అనే వృద్ధుడు మంగళవారం మృతి చెందగా, వారి నేత్రాలను సేకరించినట్లు గాయత్రి అలయన్స్ క్లబ్ ప్రతినిధులు బుధవారం తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు నేత్రాలను సేకరించారని పేర్కొన్నారు. క్లబ్ కార్యదర్శి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
ఎమ్మెల్యే రమేశ్



నారాయణపురం గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రమేశ్

నారాయణపురం(పర్వతగిరి), న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి తెరాస ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. నారాయణపురంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.10లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఎంపీపీ రజిత, జడ్పీటీసీ సభ్యురాలు శైలజ, సర్పంచి వెంకటేశ్వర్ రావు, ఎంపీటీసీ సభ్యురాలు తిరుమల, తెరాస మండల అధ్యక్షుడు రథన్‌రావు తదితరులు ఉన్నారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయంలో ఎస్సీఎస్టీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఐనవోలు మండలం ముల్కలగూడెంలో శ్రీరామోజు సత్తమ్మ(105) అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే అరూరి రమేశ్ పరామర్శించారు.

నిర్మాణ పనులు ప్రారంభం

నల్లబెల్లి(వర్ధన్నపేట రూరల్), న్యూస్‌టుడే: వర్ధన్నపేట మండలం నల్లబెల్లిలో మిషన్ భగీరథ క్రింద నిర్మిస్తున్న రెండు నీటి ట్యాంకు పనులను బుధవారం సర్పంచి సంపత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంలో మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. త్వరలోనే ట్యాంకు నిర్మాణాలను పూర్తి చేసి, ప్రతి ఇంటికి నల్లాల ద్వారా తాగునీటిని అందజేస్తామని తెలిపారు. తెరాస మండల అధ్యక్షుడు మార్గం భిక్షపతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సావిత్రిబాయికి నివాళి



పర్వతగిరిలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

మడికొండ, పంథిని(ఐనవోలు), ముచ్చర, పెంబర్తి(హసన్‌పర్తి), న్యూస్‌టుడే: న్యూస్‌టుడే: సాంఘిక దురాచారాలకు అడ్డుకట్ట వేసి విద్యతోనే అభివృద్ధి సాధ్యమని చాటిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని పలువురు కొనియాడారు. ఆమె జయంతిని పురస్కరించుకుని కాజీపేట మండలం కడిపికొండలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోకచారి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాధినేని సుధాకర్, శివాజీ, రొయ్యల రమేశ్, పెసరు మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఐనవోలు మండలం పంథినిలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి మహేందర్, గ్రామ బీసీ సంఘం అధ్యక్షుడు సాంబమూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు పావని, బీసీ సంఘం మండల అధ్యక్షుడు అమరావది రవి తదితరలు పాల్గొన్నారు. హసన్‌పర్తిలో స్వేరోస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కార్పొరేటర్ నాగమల్ల ఝాన్సీలక్ష్మి, ఎంతపో రవీందర్, స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు చాతల్ల వేణుగోపాల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనూరాధ, కుమార్ పాల్గొన్నారు. సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారాం కర్త, ఉపాధ్యాయుడు కుమార్, తదితరులను శాలువా, జ్ఞాపికలతో కార్పొరేటర్ ఝాన్సీలక్ష్మి సన్మానించారు. ముచ్చర్ల, పెంబర్తి, నాగారం, తదితర గ్రామాల్లో జయంతి వేడుకలను నిర్వహించారు.



పంథినిలో..

తిమ్మాపురం(మామునూరు), పర్వతగిరి, వర్ధన్నపేట టౌన్, న్యూస్‌టుడే: ఖిలావరంగల్ మండలం తిమ్మాపురంలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. 98 ఏళ్ల వృద్ధురాలు చింత ఐలమ్మ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏకశిల యూత్ ముఖ్యసలహాదారులు మ్యాకల సూరయ్య, కాంత, ఎలిషా, వెంకటమ్మ పాల్గొన్నారు. పర్వతగిరి మండలం కల్లెడలో స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ డీసీవో జయమ్మ, స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు యాకయ్య, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, సర్పంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలకేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్ను నర్సయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఎల్లయ్య, ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాస్క్ శిక్షణపై అవగాహన పెంచాలి

భీమారం, న్యూస్‌టుడే: విద్యార్థులకు టాస్క్ శిక్షణపై అవగాహన కల్పించి వారి భవిష్యత్తును చక్కదిద్దేందుకు అధ్యాపకులు కృషి చేయాలని ఎస్వీఎస్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు అన్నారు. హసన్‌పర్తి మండలం భీమారం ఎస్వీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్, టాస్క్ ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో 'ఫెసిలిటేషన్ స్కిల్స్' అనే అంశంపై బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు ఇక్కడ నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు వివరించి వారిని గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఎంతో మంది విద్యార్థులు నేరుగా ఇన్ఫోసిస్ ఇంజినీరింగ్ గైడెన్స్‌లో ప్రాజెక్ట్ వర్క్ చేయనున్నట్లు తెలిపారు. టాస్క్ ప్రతినిధులు విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా చూడాలన్నారు. టాస్క్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి రామకృష్ణ మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఫెసిలిటేషన్ స్కిల్స్ అనే అంశంపై అధ్యాపకులకు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్వీఎస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రఘు, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాథోడ్, అజేంద్రకుమార్, గోపాల్‌రావు, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తిరుమల్‌రావు

'అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు'

నందనం(ఐనవోలు), న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మైనింగ్ ఆర్ఐ సురేఖ పేర్కొన్నారు. నందనంలో ఆకేరు వాగు పరివాహక ప్రాంతాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

కరాటేతో ఆత్మస్థైర్యం

సీతంపేట(హసన్‌పర్తి), న్యూస్‌టుడే: అమ్మాయిల్లో ఆత్మస్థైర్యం పెంపొందడానికి కరాటే ఎంతగానో దోహదపడుతుందని సీతంపేట సర్పంచి చిర్ర స్వప్న అన్నారు. సర్వశిక్ష అభియాన్‌లో భాగంగా సీతంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సర్పంచి మాట్లాడుతూ బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆత్మరక్షణ మెలకువలను పెంపొందించుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరి కరాటే మాస్టర్ దుర్గాప్రసాద్, కరాటే అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పాపయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట

గ్యాస్ సరఫరా

భీమారం, న్యూస్‌టుడే: భీమారం ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో బుధవారం బుక్ చేసుకున్న వారికి జనవరి 9లోగా సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 0870-2564090 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

కోతుల బెడద



వరంగల్ మండలం ఆరెపల్లిలో కోతులు నానా భీభత్సం సృష్టిస్తున్నాయి. వందల సంఖ్యలో కోతులు గ్రామంలో సంచరిస్తూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కరించాలని వరంగల్ కార్పొరేషన్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.

- రమేశ్, ఆరెపల్లి

సమాధానం: కోతుల సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపడుతాం.

- వీర భిక్షపతి, ఒకటో డివిజన్ కార్పొరేటర్

మీరూ స్పందించండి..!

భీమారం, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో వేర్వేరు ప్రాంతాల సమస్య చిత్రాలను పలువురు పాఠకులు వాట్సాప్ రూపంలో 'ఈనాడు'కు పంపించారు. వచ్చిన చిత్రాలను పరిశీలించి ఇక్కడ ప్రచురిస్తున్నాం. మీ ప్రాంతాల్లోనూ ఈ విధమైన సమస్యలతో బాధ పడుతున్నారా? సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదా? ఇంకెందుకు ఆలస్యం? వెంటనే స్పందించండి? సమస్యను తెలియజేసేలా తీసిన చిత్రాన్ని వాట్సాప్ ద్వారా ఈక్రింది నంబర్లకు పంపించండి. మీ పేరు, చిరునామా తప్పక రాయండి.

భీమారం : 99492 87150

మడికొండ: 98857 00583

హసన్‌పర్తి: 80083 48454

సమస్యతో సతమతం



హన్మకొండ మండలం పలివేల్పులలో వీధి కుక్కల సమస్య ప్రజలను వేధిస్తుంది. కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను ఉరుకులు.. పరుగులు పెట్టిస్తున్నాయి. పాఠశాల విద్యార్థులు ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే భయంతో వణికిపోతున్నారు. వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులకు పలుమార్లు విన్నవించిన చర్యలు లేవు.

- నరేశ్, భీమారం

సమాధానం: వీధి కుక్కల సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. త్వరలోనే సమస్య తీరుతుంది.

- జక్కుల వెంకటేశ్వర్లు, 57వ డివిజన్ కార్పొరేటర్

అధ్వాన రోడ్లు



వరంగల్ మండలం ఆరెపల్లి ఆరెవాడలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. రోడ్లపై గోతులు ఏర్పడటంతో రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. సమస్యను పలుమార్లు వరంగల్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు.

- శ్రీనివాస్, ఆరెపల్లి

సమాధానం: త్వరలోనే ఆరెవాడలో సీసీ రోడ్డు నిర్మాణం చేయిస్తాం.

- వీర భిక్షపతి, ఒకటో డివిజన్ కార్పొరేటర్

పందులతో పరేషాన్



హసన్‌పర్తి మండలం భీమారంలో పందుల సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పందులు ఇళ్ల ముందే గుంపులు గుంపులుగా తిరుగుతుండటంతో దుర్వాసన వస్తుంది. సమస్యను కార్పొరేషన్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదు.

- శ్రీలత, భీమారం

సమాధానం: పందుల సమస్యను వరంగల్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి చర్యలు చేపడుతాం.

- కాయిత సర్వోత్తంరెడ్డి, 55వ డివిజన్ కార్పొరేటర్

భక్తులకు అసౌకర్యాలు తలెత్తకుండా చర్యలు



ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎంపీపీ, తదితరులు

ఐనవోలు, న్యూస్‌టుడే: ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు స్థానిక ఎంపీపీ రవీందర్‌రావు పేర్కొన్నారు. మల్లికార్జునస్వామి ఆలయం ఉత్తర, దక్షిణ భాగాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటును బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన భక్తులు క్యూలైన్ల ద్వారా వెళ్లేటప్పుడు అసౌకర్యాలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ ఛైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఆలయ ఇన్‌ఛార్జి కార్యనిర్వాహణాధికారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీ

పర్వతగిరి, న్యూస్‌టుడే: స్థానిక లయోల పాఠశాలలో బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పుస్తకాల బరువును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిబంధనలను మించి పుస్తకాల బరువు ఉండొద్దన్నారు. అధికంగా పుస్తకాలు లేకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల విద్యశాఖ అధికారి అజామొద్దీన్ తదితరులు ఉన్నారు.

ఈ-పాస్ యంత్రం ప్రారంభం

నల్లబెల్లి(వర్ధన్నపేట రూరల్), న్యూస్‌టుడే: వర్ధన్నపేట మండలం నల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రంలో బుధవారం ఈ-పాస్ యంత్రాన్ని సర్పంచి సంపత్, ఆత్మ డైరెక్టర్, తెరాస మండల అధ్యక్షుడు మార్గం భిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల మేలు కోరి ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీవో వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులకు సన్మానం

వంగపహాడ్(భీమారం), న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని హసన్‌పర్తి మండలం వంగపహాడ్ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులను సన్మానించారు. గ్రామ విద్యాభివృద్ధి కమిటీ ఛైర్మన్ కోర్నేలుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం వారిని సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జరిమానా

పెన్షన్‌పూర్(మామునూరు), న్యూస్‌టుడే: త్రిబుల్ రైడింగ్ చేసిన పది మంది విద్యార్థులకు జరిమానా విధించినట్లు మామునూరు ఎస్సై రవికుమార్ తెలిపారు. వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై బుధవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణిస్తుండగా, వారికి జరిమానా విధించారు. అనంతరం రోడ్డు భద్రతపై వారికి అవగాహన కల్పించారు.

కాలమానిని ఆవిష్కరణ

జయగిరి(హసన్‌పర్తి), న్యూస్‌టుడే: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) కాలమానిని హసన్‌పర్తిలో బుధవారం ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఆవిష్కరణలో ఎంపీడీవో శ్రీవాణి, ఉపాధ్యాయ సంఘం వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు, టీపీయూఎస్ వరంగల్ అర్బన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు బోయినపల్లి రాధ, మండల అధ్యక్షుడు కొల్లూరి రాజేశ్‌ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో నూతన సంవత్సర వేడుకలు



కేక్ కోస్తున్న కమాండెంట్ సన్నీ

మామునూరు,న్యూస్‌టుడే: మామునూరు టీఎస్‌ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది సమక్షంలో కమాండెంట్ సన్నీ కేక్ కోశారు. అడిషనల్ కమాండెంట్ ఛటర్జీ, అసిస్టెంట్ కమాండెంట్ వెంకట్రాములు, శ్రీకాంత్, స్వరూప, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీ సమావేశం

గిర్మాజీపేట, న్యూస్‌టుడే: వరంగల్ కృష్ణాకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఖిలావరంగల్ మండల ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల యాజమాన్య అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. మండల విద్యాధికారి వీరభద్రనాయక్, స్టేట్ రిసోర్సుపర్సన్ డాక్టర్ వెంకట్రాంరెడ్డి, రిసోర్సుపర్సన్‌లు వి.శ్రీనివాసరావు, శ్రీధర్, రామోజీ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. 2017లో ఎంఎస్‌ఏ నిధుల నుంచి పాఠశాలలో చేపట్టిన ఎలక్ట్రికల్, తాగునీరు, సైన్స్ ల్యాబ్ మెటీరియల్ తదితర కొనుగోళ్లకు చేసిన వ్యయాలపై చర్చించారు. ఈ ఏడాది పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. అదనపు తరగతి గదుల నిర్మాణంపై చర్చించి పలు తీర్మాణాలు చేశారు. కొత్తగా పాఠశాల భవన నిర్మాణ కమిటీ, అకడమిక్ కమిటీ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కమిటీలను ఏర్పాటుచేయాలని తీర్మానించారు. కృష్ణాకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంపా అశోక్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ శ్రేణుల రాస్తారోకో



వర్ధన్నపేటలో రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఐనవోలు, వర్ధన్నపేట టౌన్, న్యూస్‌టుడే: ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ బుధవారం ఐనవోలులో రెవెన్యూ కార్యాలయం ముందు రహదారిపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి బచ్చులికూరి వెంకటేశ్వర్లు, బరిగెల వెంకటస్వామి, బాబు, లాజర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు. వర్ధన్నపేట ఆకేరు వాగు డ్యాంపై నిర్వహించిన రాస్తారోకోలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి బిర్రు మహేందర్, గోపాల్, యాకయ్య, సుధాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆరెపల్లి పవన్‌మాదిగ డిమాండ్ చేశారు. హసన్‌పర్తి తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్షలను బుధవారం ప్రారంభించారు. వివిధ పార్టీల నాయకులు వెంకట్‌రెడ్డి, రవీందర్, మాదిగ ఉపకులాల ఫ్రంట్ నాయకుడు రాజేందర్, తదితరులు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి చిలుక కరుణాకర్, జిల్లా కార్యదర్శి మేకల రమేశ్‌మాదిగ, మండల అధ్యక్షుడు రేనుకుంట్ల దుర్గాప్రసాద్, మాదిగ ఆటోడ్రైవర్స్ యూనియన్ జిల్లా ఇన్‌ఛార్జి రాజారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

తీగలను తొలగించరూ?



కొత్తపల్లి(వర్ధన్నపేట రూరల్), న్యూస్‌టుడే: వర్ధన్నపేట మండలం కొత్తపల్లిలో ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్తు స్తంభానికి, నియంత్రికకు తీగలు అల్లుకుని పోయాయి. దీంతో ఆ మార్గంలో ప్రయాణించేవారు, స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తీగలను తొలగించాలని కోరుతున్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

దేవన్నపేట(హసన్‌పర్తి), న్యూస్‌టుడే: వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగిలి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు దేవన్నపేట, కోమటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరం బుధవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమాన్ని దేవన్నపేట ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రశాంత, అధికారులు గీత, రమేశ్ పాల్గొన్నారు.

మేయర్‌కు వినతి

ఖిలావరంగల్: ఖిలావరంగల్‌కోటలో పర్యటకులకు మౌలిక వసతులు కల్పించాలని స్థానికుడు గూడూరు దయాకర్ ఆధ్వర్యంలో నగర మేయర్ నన్నపునేని నరేందర్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. వినతి చేసిన వారిలో కుమారస్వామి, బస్వయ్య, తిరుమల్, కృష్ణ, కోటి, నజీర్ ఉన్నారు.